ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

గురువారం, ఆగష్టు 14, 2025 | సంపుటి - 21 | పేజీలు -12 + 8 | సంచిక 327 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## అరచాకం నుంచి బయటపడుతున్న పులివెందుల



### ప్రజలు ఇప్పుడిప్పుడే స్వేచ్ఛగా ఓటేసే పరిస్థితి

### మీడియా చిట్‌చాట్‌లో సిఎం చంద్రబాబు

**అమరావతి (నినాదం):** పులివెందుల ప్రజలు ఇప్పుడిప్పుడే అరాచకం నుంచి బయట పడుతున్నారని ఏపీ సీఎం చంద్ర బాబు అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటేసే స్థితి వచ్చిందన్నారు. 11 మంది పోటీ చేయడం, రెండు పోలింగ్ కేంద్రా ల్లో రీపోలింగ్జరగడం ఇందుకు నిదర్శనమని అన్నారు.




**విజయవాడ, (నినాదం):** తెలుగు రాష్ట్రాల్లో గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. రాబోయే మూడు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. విజయవాడలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కార ణంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఓ ఘటనలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మ్యాన్ హోల్‌లో పడి చనిపోయాడు. మృతుడ్ని 53వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మధుసూదన్‌గా గుర్తించారు. రెండవ ఘటనలో కూలి న చెట్టును ఢీకొని ఓ వ్యక్తి చనిపోయాడు. భారీ వర్షాల కారణంగా చెట్టు కూలిపోయింది. అటు వైపు వచ్చిన ఆ వ్యక్తిని చెట్టును ఢీకొన్నాడు. అక్కడికక్కడే చనిపోయాడు.

ఉచిత బస్సులతో మా బతుకులు

## రోడ్డున పడతాయి

### ఆటో డ్రైవర్లు ఆందోళన



**కర్నూలు, (నినాదం):** ప్రభుత్వ ఉచిత బస్సు నిర్ణయంతో ఆటోలపై ఆధారపడి జీవిస్తున్న తమ బతుకులు రోడ్డున పడతాయని ఆటో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రాణాన్ని ఆటో సంఘాల తరపున స్వాగతిస్తున్నాం. ఆటో నడిస్తే తప్ప కుటుంబ పోషణ లేదు ప్రభుత్వ విధానం వల్ల ఉపాధి కోల్పోయి తమ కుటుంబాలు వీధిన పడతాయి ప్రభుత్వం తమను గుర్తించి అన్ని విధాల ఆదుకోవాలన్నారు.

▸▸వివరాలు 2లో

సింధు జలాల ఒప్పందం

## ఆపితే తీవ్రచర్యలు

### మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం

### మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు



**ఇస్లామాబాద్, (నినాదం):** సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే

▸▸వివరాలు 2లో



## అప్రమత్తమైన ప్రభుత్వం

### అధికారులతో సమీక్షించిన హోంమంత్రి అనిత

### జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశం

ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు. మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

కంచగచ్చిబౌలి భూముల్లో

## పర్యావరణం పునరుద్ధరణ

### తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన

**హైదరాబాద్, (నినాదం):** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్య మని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్య లు మంచి



ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

### అల్లకల్లోలంగా సముద్ర తీరం - అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులకు హెచ్చరిక

కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కోడూరు మండలం, పాలకాయ తిప్ప వద్ద సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఏడు నుంచి ఎనిమిది మీటర్ల ఉవ్వెత్తున అలలు ఎగసిపడుతున్నాయి. సముద్రం వద్దకు వెళ్లిన పర్యాటకులను స్థానిక పోలీసులు వెనక్కి పంపుతున్నారు.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.



పులివెందుల, ఒంటిమిట్టలో

## వైకాపా అరాచకాలు

### జగన్, వైకాపా నేతలపై చర్యలు తీసుకోండి

### ఎన్నికల సంఘానికి టిడిపి నేతల ఫిర్యాదు




**విజయవాడ, (నినాదం):** పులివెందుల, ఒంటిమిట్టలో అరాచకాలకు పాల్పడిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు ఇసికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలుగుదేశం నేతలు బుధవారం కలిశారు. ఏపీ ఎన్నికల కమిషనర్‌ను మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం



- శాంతిభద్రతలు లేవనడానికి జడ్పీటిసి ఎన్నికలే నిదర్శనం
- పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్‌కు సహకరిస్తే ఎలా
- వైకాపా ఏజెంట్లు లేకుండానే ఎన్నికల నిర్వహణ
- ఇంత దిగజారుడు వ్యవహారం ఎక్కడా చూడలేదు
- చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు కావచ్చు
- రామకృష్ణా అనుకుంటూ గడపాల్సిన వయసులో ఇదేనా
- మీడియా సమావేశంలో వైకాపా అధినేత జగన్ విమర్శలు

**అమరావతి (నినాదం):** ఏపీలో శాంతిభద్రతలు లేవనడానికి.. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా దాడులే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సాక్షాత్తూ కలెక్టర్ సమక్షంలో దొంగ ఓట్లు వేయడం, పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్ జరిపించడాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన

▸▸వివరాలు 2లో

### రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా చేపల ఉత్పత్తి

#### ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి భేటీలో అచ్చన్నాయుడు

**అమరావతి (నినాదం):** రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా రూ. 5 లక్షల టన్నుల చేపల ఉత్పత్తి పెంపు లక్ష్యంగా ప్రణాళికలు




2

## ఎపి హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

**అమరావతి (నినాదం):** ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా బుధవారం నలుగురు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ నూనేపల్లి హరినాథ్, జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్‌లు ప్రమాణస్వీకారం చేశారు. వీరందరితో హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సీజే నలుగురు న్యాయమూర్తులకు అభినందనలు తెలిపారు. జస్టిస్ కిరణ్మయి, హరినాథ్, సుమతి, విజయ్‌లు 2023 అక్టోబర్ 21న హైకోర్టు అదనపు





## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

### 26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు

**నాగార్జునసాగర్, (నినాదం):** నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థ్యం 312.04 టీఎంసీలు.. కాగా ప్రస్తుతం

▸▸వివరాలు 2లో

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

### అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి

### కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం




**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని,

▸▸వివరాలు 2లో

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

### గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

### కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు

### గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్

### తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా



**న్యూఢిల్లీ, (నినాదం):** సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీ ఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు

▸▸వివరాలు 2లో



### బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

#### ఎక్కువ ధృవీకరణ పత్రాలకు అనుమతి మంచిదే - విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య

బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.

ప్రజలకు భయం పోయి..

## జగన్‌కు పట్టుకుంది

### పులివెందులలో ప్రజాస్వామ్యం నిలిచింది

### దొంగ ఓట్ల జమానా జగన్ హయాంలోనే ప్రారంభం

### అందుకు అనంత జిల్లాలయే నిదర్శనం

### మీడియా సమావేశంలో పయ్యావుల కేశవ్




2

## సింధు జలాల ఒప్పందం
# ఆపితే తీవ్రచర్యలు

చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ..

ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమ లు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భార త్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

## ఉచిత బస్సులతో మా బతుకులు రోడ్డున పడతాయి

ప్రస్తుతం ఆటోలు ఎక్కేవారు తక్కువ అయ్యారు ప్రభుత్వ నిర్ణయంతో ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతారు. అప్పు చేసి మరి ఫైనాన్స్ తో ఆటోలను కొనుగోలు చేశామన్నారు. ఉచితం ప్రకటించడం వల్ల మా కుటుంబాలు వీధిన పడే అవకాశం ఉంది జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం వెంటనే మమ్మల్ని ఆదుకోవాలని కోరుతున్నాము లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్ కు వాహన మిత్ర కింద 15 వేల రూపాయలు భఅతి చెల్లించాలి. ఆటో డ్రైవర్ల పిల్లల చదువులకు ఉచిత విద్యా విధానం అమలు చేయాలి. రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

## ఎపి హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

న్యాయ మూర్తులుగా నియమితులయ్యారు. అయితే వారి పదవీ కాలం అక్టోబర్ 20 న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే వారిని హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలంటూ ఇటీ-వల సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ పరిణామంతో హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తుల సంఖ్య మొత్తం 24కి చేరింది.

## పులివెందుల, ఒంటిమిట్టలో వైకాపా అరాచకాలు

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, విద్య మౌలిక వసతుల కమిటీ ఛైర్మన్ రాజశేఖర్ కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో టీడీపీ నేతలు మాట్లాడారు. అరాచకానికి, రా జ్యాంగ వ్యతిరేక పరిపాలనకు జగన్ మోహన్ రెడ్డి మారుపేరని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపణలు చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ అధోగతిపాలు చేశారని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రాంతాల్లో జెడ్పిటీ-సీ ఉప ఎన్నికలు జరగడాన్ని ప్రజలు సంతోషిస్తున్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలనపై ఎలక్షన్ కమిషన్ సంతోషాన్నివ్యక్తం చేసిందని తెలిపారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎలక్షన్ పూర్తి అయ్యాక వైసీపీ అభ్యర్థులు, నేతలు మాట్లాడిన మాటలపై జగన్ ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఒక పోలీసు అధికారిని బాడీ షేమింగ్ చేస్తారా అని నిలదీశారు. వైసీపీ నేతల రిగ్గింగ్, దుర్మార్గం, బూత్ క్యాప్చరింగ్ లేకుండా పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలు జరిగాయని వర్ల రామయ్య పేర్కొన్నారు. తల్లికి వందనం ద్వారా లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం లబ్ధి చేకూరిస్తే దానిని రాక్షస పాలన అని జగన్ ఎలా అంటారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి నిర్మించడం, సంపద సృష్టించడం జరుగుతుంటే దానిని రాక్షస పాలన అంటారా అని ఫైర్ అయ్యారు. 71శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్ ధ్వంసం చేస్తే, ఆ పనులను కూటమి ప్రభుత్వం గాడిన పెట్టడాన్ని ఏమంటారని నిలదీశారు. క్రిమినల్స్‌కి సీట్లు- ఇచ్చిన జగన్‌కు చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. టీ-డీపీ నేతల ఫొటోలు మార్ఫింగ్ చేసి కామెంట్లు- చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. త్వరలో మార్ఫింగ్‌ల నిగ్గు తేలుస్తామని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో గత ఐదేళ్ల జగన్ పాలనలో రెండు వేలకు పైగా ఎంపిటీసీలను ఏకగ్రీవం చేసుకున్నారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపణలు చేశారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో వందకుపైగా జెడ్పీటీ-సీలు ఏకగ్రీవం చేసుకున్నారని విమర్శించారు. అధికారులను నిందిస్తారా.. డీఐజీ కోయ ప్రవీణ్ ఎలక్షన్లు జరిపిస్తే ఆయన గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతారా అని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్టలలో ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పుకొచ్చారు. శాసన సభకు జగన్ వచ్చి ప్రశ్నిస్తే.. 164 మంది కూటమి ఎమ్మెల్యేలు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తమకు న్యాయ వ్యవస్థల మీద గౌరవం ఉండటంతోనే కోర్టులకు వెళ్తున్నామని ఉద్ఘాటించారు. పోలీసు అధికారులను అపహాస్యం చేసిన దానిపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్‌ని కోరామని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు-గా జగన్ మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విమర్శించారు. వైసీపీ గుర్తింపుని ఎన్నికల సంఘం శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు. ఎన్నికల్లో పోటీ- చేయకుండా జగన్, ఆయన పార్టీని బహిష్కరించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సూచించారు.

## భారీ వర్షాలతో కలెక్టర్ అప్రమత్తం

### విజయవాడలో పలు ప్రాంతాల్లో పర్యటన

విజయవాడ:ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తుండటంతో పాటు- పై నుంచి కృష్ణానదికి భారీగా వరద నీరు చేరుతున్న నేపథ్యంలో బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర తో కలసి నగరంలో సుడిగాలి పర్యటన చేశారు. ఉదయం 6 గంటల నుండి పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్, నిర్మలా కాన్వెంట్ రోడ్, గుణదల సెయింట్ జోన్స్ స్కూల్ ఈఎస్‌ఐ రోడ్, దేవీనగర్, మధ్యకట్ట తదితర ప్రాంతాలలో పర్యటిస్తూ అధికారులకు సూచనలు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీరాజ్, మునిసిపల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్థాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పులిచింతల, మున్నేరు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల ద్వారా కృష్ణాకు వరదనీరు పోటెత్తే అవకాశం ఉందని... రానున్న రోజుల్లో క్రమంగా 5 లక్షల క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉందన్నారు. గ్రామ, వార్డు సచివాలయం యూనిట్‌గా 24 గంటలు ప్రత్యేక వరద పర్యవేక్షణ బృందాల ఏర్పాటు- చేస్తున్నామన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద హెచ్చరికల బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు- చేయాలన్నారు. వరద సంబంధించి ఎప్పటికప్పుడు పరిస్థితిని పరీవాహక గ్రామాల ప్రజలకు మైక్, టామ్ టామ్ ద్వారా తెలియజేయాలన్నారు. 91549 70454 నంబరుతో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేయడం జరిగిందని బుడమేరుకు వరదలంటూ వచ్చే వదంతులను నమ్మవద్దని ప్రచార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. స్థానికంగా కురిసిన వర్షాల వల్ల అక్కడక్కడా నీళ్లు ఉన్నాయే తప్ప ప్రస్తుతం వరద ముప్పు లేదన్నారు బుడమేరు రెగ్యులేటర్ వద్ద నిరంతర పర్యవేక్షణకు బృందాల ఏర్పాటు- చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఇబ్రహీంపట్నం మండలం చినలంక, పెదలంక ప్రాంతాల్లోనూ అప్రమత్తంగా ఉండాలన్నారు మున్నేరుతో పాటు- పులివాగు వంటి వివిధ వాగుల్లో ప్రవాహాలపై అధికారులు నిరంతర పర్యవేక్షణతో పాటు- ముందు జాగ్రత్తగా లోతట్టు- ప్రాంతాలను పునరావాస శిబిరాలతో మ్యాపింగ్ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

ఈ సంఘటన లయోలా కాలేజీ దగ్గర జరిగింది. విజయవాడలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. కృష్ణా నది, బుడమేరు పొంగి పొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కృష్ణానది, బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు. ఫ్లడ్ అలర్ట్ జారీ చేసి, లోతట్టు- ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. వారికి సంబంధించిన వేట బోట్లు, వలలు సురక్షిత ప్రాంతాల్లో భద్రపర్చుకోవాలని మత్స్యశాఖ అధికారులు సూచించారు. సముగ్రద అల్లకల్లోలంగా ఉండటంతో మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని కోడూరు మండల ఇన్‌ఛార్జి తాహసీల్దార్ సౌజన్య కిరణ్మయి హెచ్చరికలు జారీ చేశారు. ?మరోవైపు బంగాళాఖాతంలో మంగళవారం ఉపరితల ఆవర్తనం ఏర్పడిరది. దీని ప్రభావంతో పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో బుధవారం అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ విభాగం అంచనా వేసింది. దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. బుధవారం నంద్యాల, ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వానలు, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, పార్వతీపురం మన్యం జిల్లాల్లో భారీ వర్షాలు పడొచ్చని వివరించింది. అల్పపీడన ప్రభావంతో గురువారం కోస్తా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒక వేళ.. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి ఆమె కీలక సూచనలు చేశారు. ఇక సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. అయితే ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్, నెలకూలిన వృక్షాలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు. విజయవాడలో ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3,19,133 క్యూసెక్కులుగా ఉందని వివరించారు.

వరద ప్రవాహం కారణంగా.. మొదటి ప్రమాద హెచ్చరిక వరకు నీరు చేరే అవకాశం ఉందన్నారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక ప్రమాద ప్రాంతాల్లో తప్పని సరిగా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేయాలని సూచించారు. హోర్డింగ్స్, శిధిలావస్థలో ఉన్న భవనాలు, గోడలు, చెట్ల వద్ద ఉండరాదని ఈ సందర్భంగా ప్రజలకు మంత్రి అనిత సూచించారు. మరోవైపు భారీ వర్షాలు, అల్ప పీడనం ఏర్పడిన వేళ.. సోషల్ మీడియాలోని వదంతులను నమ్మవద్దంటూ ప్రజలకు ఆమె కీలక సూచన చేశారు. చాలా అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక కార్యదర్శి జి. జయలక్ష్మీ, డైరెక్టర్ ప్రఖర్ జైన్, కోస్తా జిల్లాల కలెక్టర్లతోపాటు- వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమిర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణ స్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణ స్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమిర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

### బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్న ప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం

తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు ఇక ఇవే చివరి ఎన్నికలని,రామాకృష్ణా అనుకుంటూ కాలం గడపాల్సిన వయసులో ఇంత అరాచకమెందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనబడటం లేదు. ప్రజాస్వామ్యం లేదన్నది ఎన్నికల్లో రుజువైంది. రాష్ట్రంలో ఎలాంటి పరిస్తితులున్నాయో చెప్పడానికి పులివెందుల,ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ. పోలింగ్ బూత్ లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- లేరు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- బూత్ లలో లేకుండా చేసి రిగ్గింగ్ చేసుకున్నారు. పోలీసుల ప్రోద్బలంతో రిగ్గింగ్ చేసుకున్నారు. దేశంలో పోలింగ్ బూత్ ఏజెంట్లు- లేకుండా ఎన్నికలు జరిగింది ఇక్కడే .పోలింగ్ బూత్ ఏజెంట్లకు కొన్ని హక్కులు.. బాధ్యతలుంటాయ్. నకిలీ ఓటర్లను గుర్తించడం, అభ్యంతరాలను తెలియజేయడం , పోలింగే వివరాలను తెలుసుకోవడం వంటి బాధ్యతలుం టాయి. పోలింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు ఫామ్ -12 ఇస్తారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల నుంచి ఫామ్ -12 ను పోలీసులు,టిడిపి వాళ్లు లాక్కున్నారు. పోలింగ్ ఏజెంట్లు- లేకుండా ఎన్నిక జరగడం చరిత్రలో ఎక్కడా చూడలేదు. ప్రజాస్వామ్యం ఇంతలా దిగజారిపోయిన పరిస్థితులు ఏపీలోనే చూస్తున్నాం. ఎన్నిక ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీల్ పై కూడా ఏజెంట్ సంతకం తీసుకుంటారు. ఇవన్నీ ఎన్నికలో జరిగాయా?. ఏజెంట్లే లేకుండా జరిగితే వాటిని ఎన్నికలు అంటారా?.. అని ప్రశ్నించారు. ఇదే తరహాలో ఎన్నికలు జరిపితే హాస్యాస్పదమే అవుతుంది. ఇంతటి దానికి ఎన్నికలు జరపడం దేనికి. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇది వాళ్ల విధానం అంటూ దుయ్యబట్టారు. ఒకప్పుడు బందిపోట్ల పేరు చెబితే వినిపించే చంబల్ లోయను మరిపించేలా చంద్రబాబు పులివెందుల ఎన్నిక జరిపారరి విమర్శలు గుప్పించారు. సాక్షాత్తూ పోలీసులు దగ్గరుండి ప్రోత్సహించారు. చంద్రబాబుకు ఇదే నా ఛాలెంజ్.. ప్రజలు మీకు ఓటు- వేస్తారనే నమ్మకం ఉంటే ఎన్నికలను రద్దు చేయండి. కేంద్ర బలగాల సమక్షంలో ఎన్నిక జరపండి..

ప్రజాస్వామ్యంలో మీకు ఓట్లు వేసే అవకాశం లేదు. ప్రతీ బూత్ లో వెబ్ కాస్టింగ్, సీసీ ఫుటేజ్ ఇచ్చే ధైర్యం మీకుందా?. ఎవరెవరు బయటి నుంచి వచ్చారు.. ఎవరెవరు బూత్ లను ఆక్రమించుకున్నారో ఆధారాలిస్తా. అడ్డగోలు రాజకీయాలు చేసే వాళ్లను మోసగాడు అంటారు. ఏ ఎన్నిక జరిగినా ఆ ఊర్లో ప్రజలే అక్కడ ఓటేస్తారు ... గతంలోనూ అదే జరిగింది. ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో చంద్రబాబు పోలింగ్ బూత్ లను మార్చేశారు. పోలింగ్ బూత్‌లు మార్చడం వల్ల నాలుగు వేల ఓట్ల పై ప్రభావం పడిరది. పోలింగ్ బూత్‌లకు వెళ్లకుండా దారిలోనే అడ్డుకున్నారు. పులివెందుల ఎన్నికలు ఆరు పంచాయతీల పరిధిలో జరిగాయి. ఈ ఆరు పంచాయతీల్లో 700 మంది పోలీసులను పెట్టారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ నేతలు,కార్యకర్తలు ఈ గ్రామాల్లో పాగా వేశారు. పోలీసులే వారిని ప్రోత్సహించారని జగన్ ఆరోపించారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

### మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు - అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు - సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి

హైదరాబాద్: రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగించుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు.

రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

## అరచాకం నుంచి బయటపడుతున్న పులివెందుల

పార్టీ కేంద్ర పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం సీఎం చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పలువురికి ఆర్థిక సాయం చేశారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలపై అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానమిచ్చారు. వైయస్ హయాం నుంచి పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి అరాచకాలు జరగలేదనే అసహనంతో జగన్ ఉన్నారు. ఆయన వైఖరి ఏలాంటిదో ప్రజలకు తెలిసిందే. నామినేషన్ వేసేందుకే భయపడే పరిస్థితి నుంచి 11 మంది పోటీ చేశారు. రెండు పోలింగ్ బూత్‌ల్లో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా?శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. భారీ వర్షాల కారణంగా పలువురు మరణించడం బాధాకరమన్నారు. నష్ట నివారణకు ఎక్కడికక్కడ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు సమన్వయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.

## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు-బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

## ప్రజలకు భయం పోయి.. జగన్‌కు పట్టుకుంది

అమరావతి: పులివెందుల ప్రజలకు భయం పోయింది.. జగన్‌కు భయం పట్టుకుందని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్రిక్తతలు సహజమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. గతంలో వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డిని సీబీఐ కూడా టచ్ చేయలేకపోయింది. అరెస్టు చేయడం సాధ్యం కాదని గతంలో నివేదికలు పంపారు. కానీ మా ప్రభుత్వంలో కానిస్టేబుల్ వెళ్లి అవినాష్‌రెడ్డిని అడ్డుకున్నారు. వైకాపా నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారు. రేపు వచ్చే ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలి. అసెంబ్లీ ఫలితాలనే జగన్ ఇంకా స్వీకరించడం లేదు. ఓటమికి కారణాలు వెతుక్కోవడం వైకాపా నేతలకే చెల్లింది. పోలీసులు సరిగా పనిచేయడాన్ని ఆ పార్టీ భరించలేకపోతోంది. ఓట్ల చోరీకి మూలం వైకాపానే కదా. ఉరవకొండ, తిరుపతి, విశాఖ, పర్చూరును మర్చిపోయారా?మేం ప్రజలను నమ్ముకున్నాం.. మీరు దొంగ ఓట్లను నమ్ముకున్నారని మంత్రి పయ్యావుల వ్యాఖ్యానించారు. దొంగఓట్ల గురించి రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ , మాణిక్యం ఠాగూర్ ఎందుకు మాట్లాడటం లేదని మంత్రి పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. వైసీపీ దొంగఓట్ల వ్యవహారాన్ని ఉరవకొండ నుంచి మొదలుపెట్టిందని గుర్తు చేశారు. తాము ప్రజల్ని నమ్ముకున్నామని, దొంగఓట్లను నమ్ముకోలేదని స్పష్టం చేశారు.ఈ దొంగఓట్ల విషయంలో వైసీపీ వారే.. హాట్ లైన్ ద్వారా రాహుల్ గాంధీకి చెప్పి నేర్పించినట్టు ఉందని పయ్యావుల కేశవ్ ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీఏలో బలమైన, నమ్మకమైన భాగస్వామ్యంతో ఉన్నామని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఒకప్పుడు తమ పార్టీ మెంబరే అని తెలిపారు. మీకు కేసీఆర్ మధ్య సంబంధ బాంధవ్యాలు ఏమైపోయాయని, గిఫ్టులు రిటర్న్ గిఫ్టులు ఏమైపోయాయని విమర్శించారు. వైసీపీ నేతలు ప్రజాస్వామ్యంపై మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలు, క్యాడర్‌ను రెచ్చగొట్టేందుకు జగన్ అనేక ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. పులివెందుల ప్రజలు ధైర్యంగా వచ్చి ఓటేశారని పేర్కొన్నారు. రేపు వచ్చే పులివెందుల ఫలితాలను స్వీకరించేందుకు జగన్ సిద్ధంగా ఉండాలని సూచించారు. సీఎం చంద్రబాబు ఇప్పుడు జాతీయ స్థాయిలో గొప్పలీడర్ అని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. మరో పదేళ్లపాటు- చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని చెప్పారు. జగన్ హయాంలో పోలీసులపై అనేక ఒత్తిళ్లు పెట్టారని, తమ ప్రభుత్వంలో ఆ శాఖ స్వచ్ఛందంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శచడం పక్కన పెట్టి వైసీపీ నేతలు వచ్చే ఎన్నికల బరిలో నిలిచేందుకు అర్హులుగా ఉంటారో లేదో చూసుకోవాలని పయ్యావుల హితవుపలికారు.

## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జల కళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## రిజర్వాయర్లలో కేజ్ కల్చర్ ద్వారా చేపల ఉత్పత్తి

రూపొందించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు చెప్పారు. ఇది రాష్ట్ర మత్స్యరంగ అభివృద్ధి, సుస్థిరమైన అక్వాకల్చర్, రైతుల ఆదాయ పెంపు, దేశీయ మార్కెట్ బలోపేతం వంటి లక్ష్యాలకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. అలాగే.. రోయ్యల రైతులకు కూటమి ప్రభుత్వం నుండి సంపూర్ణ మద్దతు, ధరల స్థిరీకరణ ఉటు-ందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధ్యక్షతన బుధవారం సచివాలయంలో ఆక్వాకల్చర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ తొలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని ఆక్వాకల్చర్ యూనిట్లు- తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని అచ్చెన్నాయుడు ఆదేశించారు. లైసెన్స్ జారీ పక్రియను సులభతరం చేయాలని అధికారులకు సూచించారు.ఆక్వా రైతులకు మేలు జరిగేలా సుంకాల భారంపై సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారని అచ్చెన్నాయుడు తెలిపారు. సుంకం తక్కువ ఉన్న దేశాలకు రొయ్యలను ఎగుమతి చేస్తే రైతులకు నష్టం వాటిల్లదని పేర్కొన్నారు. అలాగే.. చేపల ఎదుగుదలకు చికెన్ వ్యర్థాలను చేపల చెరువలకు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. చెరువుల యజమానులపై కేసులు కూడా నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం మత్స్యరంగ అభివృద్ధికి పాటు-పడుతుందని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు.

## దివ్యాంగుడి చోరీ యాత్రలు

### కదులుతున్న రైళ్లల్లో బ్యాగుల్లో చోరీ

### అరెస్ట్ చేసిన నెల్లూరు రైల్వే పోలీసులు

నెల్లూరు: దివ్యాంగుడే..కానీ చేసేది మాత్రం దొంగతనం..రైళ్లలో నిద్రిస్తున్న ప్రయాణికులే అతడి టార్గెట్..రాత్రివేళ్లలో ఏసీ బోగీల్లోకి ప్రవేశించి తన చోరీకళ ప్రదర్శిస్తాడు. చాకచక్యంగా బ్యాగుల్లోంచి విలువైన వస్తువులు మాయం చేస్తాడు. తెలుగు రాష్ట్రాల్లో కదులుతున్న రైళ్లలో లక్షల సొత్తు కాజేసిన కేటుగాడు. దివ్యాంగుడిగా టికెట్టు- తీసుకొని దర్జాగా చోరీలు చేస్తున్న అంతర్ రాష్ట్ర గజదొంగను బుధవారం పోలీసులు అరెస్ట్ చేశారు. కదులుతున్న రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర గజదొంగను నెల్లూరు రైల్వే పోలీసులు పట్టుకున్నారు. రైల్వే డీఎస్పీ వివరాల ప్రకారం..నెల్లూరు, గూడూరు, కావలి సహా పలు రైల్వే స్టేషన్ల పరిధిలో జరిగిన రైలు దొంగతనాల కేసుల దర్యాప్తులో భాగంగా పోలీసులు జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతడిని ప్రశ్నించగా అతను పాత నేరస్తుడని, గతంలో హైదరాబాద్, విజయవాడ, కర్నూలు, నంద్యాల, తిరుపతి రైల్వే స్టేషన్లలో జరిగిన 10కి పైగా కేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు- బయటపడిరది. అతని దగ్గర నుంచి రెండు మొబైల్ ఫోన్లు, రెండు ల్యాప్‌టాప్‌లు, 143 గ్రాముల బంగారం మొత్తం సుమారు రూ. 12 లక్షల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. దివ్యాంగుడిగా రైల్వే టికెట్ తీసుకుని రాత్రి వేళల్లో ఏసీ బోగీల్లోకి ప్రవేశించి నిద్రలో ఉన్న ప్రయాణికుల బ్యాగులు, విలువైన వస్తువులను అపహరించడం ఈ దొంగస్టయిల్.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.No. 648 of 2025

Between:
Padakanti Ranjani and 3 Other's ...Plaintiffs
AND
The Tahsildar-Abdullapurmet Mandal, And another. ...Defendants
To,
To Whom So Ever It May Concern ...Defendant No.2

Take notice that the Plaintiffs filed the above suit for declaration declaring them as the Legal heirs and successors of deceased Padakanti Ramesh, who died on 01-06-2025 and the said case is stands posted to 03-09-2025. If any person or persons having any objections or claims they may appear on 03-09-2025 at 10:30 a.m. either in person or through Advocate, failing which the matter will be decided basing on the documents available on record.

SCHEDULE OF PROPERTY:
All that piece and Parcel of the House bearing Municipal Door No.1-98/1 (Assessment No.1176013971), constructed on Plot Nos.57 and 58 admeasuring 487 Sq. yards or its equivalent to 407.13 Sq.Metres, Having plinth area of 100 Sft., with A.C.C Roofing, situated at Old Village of Kuntloor Village, Abdullapurmet Revenue Mandal, sRanga Reddy Distric, under Pedda Amberpet Municipality. Under registration sub District Hayathnagar and bounded by: NORTH : Plot No. 54 & 55; SOUTH : 20 ft. wide Road; EAST : Neighbours Land; WEST : 25' ft. wide Road;

( BY ORDER OF COURT)

N. VAMSHEE KRISHNA
(Advocate)
Plot.No.283/A, Prashanthnagar, Vanasthalipuram,R.R. Dist
Phone No. 9848843745.

పాస్ పోర్ట్ పోయినది
No E 8381235
11/08/2025 ఉదయం ఇంటి నుంచి పోస్టుఫీస్‌కు ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో పోయినది ఎవరికైనా దొరికినచో ఈ యొక్క అడ్రస్‌కు తెలియపరిచగలరు
అడ్రస్
పరిటాల, వైకుంఠ నారాయణ
s/o నరసింహారావు
HO-15-11-207, వీడీఓఎస్ కాలనీ,
ఖమ్మం - 507002
సెల్ 9908818193

# నిబంధనలు అతిక్రమిస్తున్న వైన్స్ నిర్వాహకులు




## ముందు బాబుల కోసం 9 గంటలకే వైన్స్ ఓపెన్

**కోదాడ,ఆగస్టు 13(నినాదం న్యూస్):** మందుబాబులకు సేవలు మరింత త్వరగా అందించాలనుకున్నారో ఏమో కానీ.. అక్కడ మాత్రం 9 గంటలకే మద్యం దుకాణాలు తెరుచుకున్నాయి. నిత్యం ఉదయం 10 గంటల తర్వాత ఓపెన్ కావాల్సిన వైన్ షాపులు 9 గంటలకే బార్లా తెరుచుకోవడం విస్మయం కల్గిస్తోంది. కోదాడ పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో గల ప్రైవేట్ బ్యాంక్ పక్కనగల వైన్ షాప్ లో చోటు చేసుకున్న ఈ చోద్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మందుబాబులకు సత్వర సేవలు అందించాలని ముందుగానే షాపులు తెరిచారా అంటూ సెటైర్లు వేస్తున్నారు స్థానికులు. ఇలా ఒక్కరోజు కాదు రెండు రోజుల కాదు గత వారం నుండి వైన్స్ 9 గంటలకే ఓపెన్ చేస్తున్నట్లుగా స్థానికులు చెబుతున్నారు. గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి వైన్స్ క్లీన్ చేసేందుకు ఓపెన్ చేశామని సదరు వైన్స్ నిర్వాహకులు చెబుతున్నారు. ఇదే విషయమై సంబంధిత ఎక్సైజ్ ఎస్సైను వివరణ అడగగా... వైన్స్ ముందస్తు ఓపెన్ చేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని వచ్చిన వెంటనే విచారణ చేయగా, షాప్ క్లీన్ చేసేందుకే ముందస్తుగా ఓపెన్ చేశారంటూ ఎస్ఐ సైతం వివరణ ఇచ్చారు. ఇదిలా ఉండగా కోదాడ పట్టణంలో ఇటీవల సూర్యాపేట రోడ్డులో నూతనంగా ఓ బారు ఓపెన్ అయింది. ఆ బార్ నిర్వాహకులు కస్టమర్లను ఆకట్టుకునేందుకు మందు తీసుకున్న వారికి తినేందుకు స్టఫ్, వాటర్ గ్లాసులు మినరల్ వాటర్ ను ఉచితంగా ఇస్తున్నారు. దీంతో మిగతా వైన్స్ నిర్వాహకులపై ఎఫెక్ట్ పడింది. దీంతో వారు కూడా గ్లాసులను, వాటర్ ను ఉచితంగా ఇవ్వడం ప్రారంభించారు... వారి పోటీనే తట్టుకునేందుకే నిబంధనలు తుంగలో తొక్కి ఉదయం 9 గంటలకే వైన్స్ లు ఓపెన్ చేస్తున్నారని సమాచారం. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిబంధనలు పాటించని వైన్స్ లపై చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి

## నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్




**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 13( నినాదం) :** మారకద్రవ్యాల రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. బుధవారం స్థానిక ఎంజీ కాలేజ్ విద్యార్థులకు అవగాహన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడుతూ నషా ముక్త్ భారత్ అభియాన్ లో బాగంగా మా దక ద్రవ్యాల దుర్వినియోగం వ్యతిరేకంగా మిషన్ పరివర్తన్ కార్యక్ర మంలో విద్యార్థి దశలో మాదక ద్రవ్యాల మాయలో పడి జీవితం వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడితే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు.డ్రగ్స్ వాడకం వలన యువత యొ క్క శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛి న్నం కావడంతో పాటు, ఆర్థిక సమ స్యలు, సమాజంలో గౌర వం లేకుండా పోతుందని అన్నారు.సంతోషం కొరకు సేవించడం అలవాటుగా ప డి డ్రగ్స్ బానిసై జీవితా లను నాశనం చేసుకోవద్ద న్నారు. మత్తుపదా ర్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవు తోందని అన్నారు.కష్టపడి చదివి ఉ న్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచు కో వాలని,డ్రగ్స్ వినియోగానికి దూరం గా ఉండడంతో పాటు,తమ దృష్టికి నిషేధిత డ్రగ్స్ సరఫరా వినియోగానికి సంబంధిం చిన సమాచారాన్ని తక్షణమే తెలియ జేయాలని సూచించారు. గంజాయి డ్రగ్స్ సేవిస్తే చట్టం-1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమో దు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను క్రయవిక్రయాలు,సరఫరా చేస్తున్నట్లు సమాచా రం తెలిస్తే, టోల్ ఫ్రీ నెంబర్ 87126 70266 కు సమాచారం తెలపాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగు తున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎ స్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రా ఘవరావు, 2 టౌన్ ఎస్సై సైదులు, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, అ ధ్యాపకులు మరియు విద్యార్థిని, విద్యార్థు లు పాల్గొన్నారు.

# గొల్లబుద్దారం పాఠశాల అభివృద్ధికి కృషి

**అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి**
**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గొల్ల బుద్ధారం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. ఇందుకోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బుధవారం చికెన్ పల్లిలో నీటి మునిగిన ఇళ్లను, గొల్లబుద్ధారం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం కురిసిన వర్షాలకు చికెన్ పల్లి గ్రామంలో ఇళ్ళలోకి నీరు చేరిన కుటుంబాల సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక కేటగిరి క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని తెలిపారు. రహదారిపై వరద నీరు చేరకుండా కల్వర్ట్ లు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజినీరింగ్ అధికారు లను ఆదేశించారు. పంట కాలువలు పిచ్చి మొక్కలతో ఇరుకుగుగా మారడం వల్ల నీరు వెళ్ళడానికి ఆటంకం కలుగుతుందని కాలువలు పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాల పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాఠశాలలో నీళ్లు నిలిచిన ప్రాంతాన్ని, ప్రహరిని, పరిసరాలను పరిశీలించారు. పాఠశాలలో వర్షపు నీరు చేరకుండా తీసుకోవాల్సిన చర్యలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పీఆర్ ఇంజనీరింగ్ అధికారు లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న వంట శాల నిర్మాణం పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సౌకర్యాలు కల్పనపై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మంటమనిషి మా పట్ల దురుసుగా వ్యవహరిస్తుందని, మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించట్లేదని తెలుపగా తక్షణమే వంట మనుషులను తొలగించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడటం పట్ల అభినందించారు. 400 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్య నభ్యసించడం, గత సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డిని, ఇతర ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, డీఈఓ రాజేందర్, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణపై విద్యార్థులకు పోటీలు

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్**



**జమ్మికుంట, ఆగస్టు 13 (నినాదం):** రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ నుండి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నా మని అందులో భాగంగానే బుధవారం పట్టణంలోని గర్ల్ హై స్కూల్ లో విద్యార్థులకు వాతావరణంలో వచ్చే మార్పులు, చెత్త సేకరణపై విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వ హించగా, ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిష నర్ మహమ్మద్ అయాజ్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ విద్యార్థులు మీ తల్లిదండ్రులకు చెత్త సేకరణలో తడి, పొడి చెత్తను వేరుగా చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని ఆయన తెలిపారు. ప్రతి ఇంటికి చెత్త డబ్బులు అందించామని, చెత్తను వేరు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో డి. ఆర్. సి. సి. ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. తడి చెత్తతో ఎరువులను తయారు చేస్తున్నామని, పొడి చెత్త అంటే ప్లాస్టిక్ బాటిళ్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను వేరు చేయడానికి సంఘ సభ్యులు 10 మంది ఉన్నారని, వారికి కూడా అక్కడ జీవనోపాధి లభిస్తుందని ఆయన తెలిపారు. చెత్త సేకరణలో ప్రతి ఒక్కరు విధిగా చెత్తను వేరు చేయాలని అయన విద్యార్థులకు వివరించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బ్యాగ్ లు అందించగా, డ్రాయింగ్ పోటీలలో పాల్గొన్న వారందరికీ పెన్నులు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది ఈఈ శ్రీ కాంత్ పలువురు పాల్గొన్నారు.

# కల్వర్టును ఢీ కొని బోల్తా పడ్డ లిక్కర్ లారీ



**భీమదేవరపల్లి ఆగస్టు13 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని సిద్దిపేట-హనుమకొండ ప్రధాన రహదారిపై సమ్మక్క గుట్ట వద్ద గల కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల సమీపంలో బుధవారం ఉదయం కల్వర్టును ఢీకొన్న ఘటనలో లిక్కర్ లోడుతో వెళు తున్న లారీ బోల్తా పడింది. కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల సమీపంలో బుధవా రం తెల్లవారుజామున కల్వర్టును ఢీకొన్న ఘటనలో లిక్కర్ లారీ బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ బాలు దాస్, క్లీనర్ నరేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. సంగారెడ్డి నుండి హనుమకొండ డిపో 1కు పెట్టెలతో కూడిన బీర్లను లారీలో తరలిస్తున్న క్రమంలో ఈ ప్రమాదం జరిగింది. లారీ డ్రైవర్ నిద్రమత్తులో వాహనం నడపటం వల్లనే ఈ ప్రమా దం జరిగిందని వాహనదారులు, ఎక్సైజ్ పోలీసులు భావిస్తున్నారు. లారీలో ఉన్న లిక్కర్ బాటిల్స్ విలువ రూ. 25 లక్షలు ఉంటుందని అంచనా. లిక్కర్ బాటిల్స్ చోరీ కి గురికాకుండా స్థానిక పోలీసులు చర్యలు తీసుకున్నారు.ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్, ఎస్సై తిరుపతి, సిబ్బంది ఖలీల్, లాల, రవీందర్, ముల్కనూరు పోలీసులు క్రేన్ ల సహాయంతో లారీని బయటికి తీశారు.

# యువత డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దు

**జమ్మికుంట ఎక్సైజ్ సీఐ మాధవి లత..**



**జమ్మికుంట, ఆగస్టు 13 (నినాదం):** యువత డ్రగ్స్ బారిన పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జమ్మికుంట ఎక్సైజ్ సీఐ మాధవి లత అన్నారు. గురువారం జమ్మికుంట పట్టణంలోని గాయత్రి డిగ్రీ , పీజీ కళాశాలలో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ మాధవి లత ఆధ్వర్యంలో డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. డ్రగ్స్ అనేటువంటి మహమ్మారి కి యువత బానిస అవుతే వారి జీవితం సర్వనాశనం అవుతుందని, అంతేకాకుండా కన్న తల్లిదండ్రుల యొక్క ఆశయాలను నిర్వీర్యం చేసిన వాళ్ళు అవుతారని ఆమె అన్నారు. డ్రగ్స్ అమ్మేటువంటి లేదా డ్రగ్స్ తీసుకునేటువంటి విద్యార్థిని, విద్యార్థులు కావచ్చు ఇంకా ఎవరైనా మీకు తెలిసిన వారు ఉంటే ఎక్సైజ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ వి పెద్దన్న , ఎండి ఫయాజుద్దీన్, శైలజ , ప్రిన్సిపల్ కుమారస్వామి , అధ్యాపకులు రాగశ్రీ, అంజిబాబు ,రమేష్ ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడిట్ ఆఫీసర్ జయశ్రీకి టీఎన్జీఓల ఘన స్వాగతం



**కరీంనగర్, ఆగస్టు13(నినాదం) :** సిద్దిపేట జిల్లా ఆడిట్ ఆఫీ సర్, సిద్దిపేట టిజీఓ జిల్లా కార్యదర్శి ఏ.జయశ్రీ కరీంనగర్ జిల్లా పర్యటనలో భాగంగా టిఎన్జీవోల భవన్ కు విచ్చేయగా, జిల్లా జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాసరెడ్డి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా శాలువా కప్పి, బోకే అందించి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉద్యోగుల సమస్యలు, ముఖ్యంగా కరీంనగర్ జిల్లా ఆడిటు విభాగ ఉద్యోగుల యోగక్షేమాలు చర్చకు వచ్చా యి. జయశ్రీ వారి సమస్యలను ఆప్యాయంగా అడిగి తెలుసు కుని, పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు ఏవి రాజేశ్వరరావు, పవన్ శంకర్, చిరంజీవి, సచితు వెంక ట్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి శంకర్, ఆడిటు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**సూర్యావన్షీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్** CIN. L14220TG1978PLC002390
నమోదిత కార్యాలయం : సూర్య టవర్స్, 105, 6వ అంతస్తు, సర్దార్‌పటేల్ రోడ్, సికింద్రాబాద్- 500003, తెలంగాణ. ఫోన్ నెం.91-40-04027843333, ఇ-మెయిల్ : info@suryavanshi.com, వెబ్‌సైట్ : www.suryavanshi.com

**30.06.2025 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల నమూనా** (రూ.లక్షలలో)

| | వివరములు | త్రైమాసికపు ముగింపు 30-06-2025 ఆడిట్ కానివి | 31-03-2025 ఆడిట్ అయినవి | 30-06-2024 ఆడిట్ కానివి | సం॥ ముగింపు 31-03-2025 ఆడిట్ అయినవి |
|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 135.6 | 196.42 | 17.48 | 282.97 |
| 2 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్‌లకు ముందు) | -20.75 | 119.19 | -117.86 | -69.61 |
| 3 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | -20.75 | 529.97 | -117.86 | 341.84 |
| 4 | నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుల తరువాత (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | -20.75 | 530.58 | -117.86 | 348.44 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు కలిగియున్నది. (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | 18.12 | 339.00 | -129.77 | -167.89 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 490.86 | 490.86 | 490.86 | 490.86 |
| 7 | రిజర్వులు (క్రితం సంవత్సరం బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రీవాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) | | | | |
| 8 | ఒకొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికం కానిది) | | | | |
| | బేసిక్ : (రూ.) | -0.42 | 10.81 | -2.40 | 7.10 |
| | డైల్యూటెడ్ : (రూ.) | -0.42 | 10.81 | -2.40 | 7.10 |

గమనికలు:
1. పైన తెలిపిన ఫలితాల యొక్క వివరణాత్మక త్రైమాసికపు ఆర్థిక ఫలితాల నమూనాను SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయడమైనది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు www.aanandalakshmi.com లో లభించును.

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు కొరకు
ప్రదేశము: సికింద్రాబాద్
తేది: 13.08.2025
రాజేంద్ర కుమార్ అగర్వాల్
DIN : 00041892
మేనేజింగ్ డైరెక్టర్

**ఆనంద లక్ష్మీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్**
AANANDALAKSHMI spinning mills ltd
ఇ-మెయిల్ ఐడి: info@aanandalakshmi.com; వెబ్‌సైట్: www.aanandalakshmi.com
CIN- L17121TG2013PLC086564, నమోదిత కార్యాలయం: 6వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003, ఫోన్: 91-40-27843333

**30.06.2025 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల నమూనా** (రూ.లక్షలలో ఇపిఎస్ మినహా)

| వివరములు | త్రైమాసికపు ముగింపు 30-06-2025 ఆడిట్ కానివి | 31-03-2025 ఆడిట్ అయినవి | 30-06-2024 ఆడిట్ కానివి | సం॥ ముగింపు 31-03-2025 ఆడిట్ అయినవి |
|---|---|---|---|---|
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 39.66 | 297.00 | 67.37 | 431.77 |
| నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్‌లకు ముందు) | 14.05 | 271.41 | 8.88 | 338.34 |
| నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | 14.05 | 271.41 | 8.88 | 338.34 |
| నికర లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు పన్నుల తరువాత (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | 14.05 | 271.41 | 8.88 | 338.34 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (లాభం/(నష్టం) ప్రస్తుత కాలమునకు కలిగియున్నది. (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | 14.05 | 271.41 | 8.88 | 338.34 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 349.93 | 349.93 | 349.93 | 349.93 |
| రిజర్వులు (క్రితం సంవత్సరం బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రీవాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) | | | | |
| ఒకొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికం కానిది) | | | | |
| బేసిక్ : (రూ.) | 0.40 | 7.76 | 0.25 | 9.67 |
| డైల్యూటెడ్ : (రూ.) | 0.40 | 7.76 | 0.25 | 9.67 |

గమనికలు:
పైన తెలిపిన ఫలితాల యొక్క వివరణాత్మక త్రైమాసికపు ఆర్థిక ఫలితాల నమూనాను సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయడమైనది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు www.aanandalakshmi.com లో లభించును.

డైరెక్టర్ల బోర్డు తరపున మరియు కొరకు
ఆనంద లక్ష్మీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
దేవేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
ప్రదేశము: సికింద్రాబాద్
తేది: 12.08.2025

**NCC బ్లూవాటర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్**
(CIN: L05005TG1992PLC014678)
రిజిస్టర్డ్ ఆఫీస్: ఎన్‌సిసి హౌస్, మాదాపూర్, హైదరాబాద్-500081, ఫోన్ నెం. 040-23268888, ఫ్యాక్స్ నెం. 040-23125555, ఇ-మెయిల్: investors@nccbpl.com / www.nccbpl.com

**30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశం** (రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 30.06.2025 ఆడిట్‌కానిది | త్రైమాసికపు ముగింపు 30.06.2024 ఆడిట్‌కానిది | సంవత్సరపు ముగింపు 31.03.2025 ఆడిట్‌కానిది |
|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 14.88 | 14.27 | 51.89 |
| 2 | ప్రస్తుత కాలానికి నికర లాభము/(నష్టం) (పన్నుకు, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 8.19 | 6.04 | 25.47 |
| 3 | ప్రస్తుత కాలానికి నికర లాభము/(నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 8.19 | 6.04 | 460.21 |
| 4 | ప్రస్తుత కాలానికి నికర లాభము/(నష్టము) పన్ను తర్వాత (మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | 6.13 | 4.47 | 349.65 |
| 5 | మొత్తం సమగ్ర ఆదాయం | 6.13 | 4.47 | 349.65 |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 775.00 | 775.00 | 775.00 |
| 7 | రిజర్వులు రివాల్యేషన్ రిజర్వు మినహాయించి | | | 400.45 |
| 8 | ఒక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) బేసిక్ & డైల్యూటెడ్ | 0.08 | 0.06 | 4.51 |

గమనిక:
1. పైన తెలిపిన ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13 ఆగస్టు, 2025న జరిగిన కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశంలో ఆమోదించబడినవి.
2. పైన తెలిపిన సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయబడిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం పైన తెలుపబడినది. ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.nccbpl.com) మరియు BSE వెబ్‌సైట్: (www.bseindia.com) వద్ద లభ్యమగును.

బోర్డువారి ఆదేశానుసారం
ఎన్‌సిసి బ్లూ వాటర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ తరపున
యు. జయచంద్ర
అడిషనల్ డైరెక్టర్ & C.E.O
DIN: 02428646
చైర్మన్ ఆఫ్ ది మీటింగ్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 13.08.2025

**స్టాండర్డ్ షూ సోల్ అండ్ మోల్డ్ (ఇండియా) లిమిటెడ్**
CIN:- L24119TS1973PLC199873
201 బి, 2వ అంతస్తు, షాంగ్రిల్లా ప్లాజా, రోడ్ నెం. 2, పార్క్ వ్యూ ఎన్‌క్లేవ్, బంజారా హిల్స్, ఖైరతాబాద్, హైదరాబాద్, తెలంగాణ, 500034 ఫోన్: +91 63047 19944, ఇమెయిల్: sssmil.1907@gmail.com (రూ. లక్షలలో)

**30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికపు స్వతంత్ర ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల సారాంశం**

| | వివరములు | త్రైమాసికపు ముగింపు 30.06.2025 ఆడిట్‌కానిది | 31.03.2025 ఆడిట్‌అయినది | 30.06.2024 ఆడిట్‌కానిది | సంవత్సరపు ముగింపు 31.03.2025 ఆడిట్‌అయినది |
|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | - | - | - | - |
| 2 | ప్రస్తుత కాలానికి నికర లాభము/(నష్టం) (పన్నుకు, మినహాయింపు మరియు/లేదా అసాధారణ అసాధారణ ఐటమ్స్ పూర్వము) | (4.85) | (6.21) | (7.46) | (18.56) |
| 3 | ప్రస్తుత కాలానికి నికర లాభము/(నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (4.85) | (6.21) | (7.46) | (18.56) |
| 4 | ప్రస్తుత కాలానికి నికర లాభము/(నష్టము) పన్ను తర్వాత (మినహాయింపు మరియు /లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (4.85) | (6.21) | (7.46) | (18.56) |
| 5 | పస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) కలిగియుండి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | (4.85) | (6.21) | (7.46) | (18.56) |
| 6 | పెయిడ్ అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 518.15 | 518.15 | 518.15 | 518.15 |
| 7 | ఇతర ఈక్విటీ | - | - | - | (597.17) |
| 8 | షేర్‌కు ఆదాయములు బేసిక్ & డైల్యూటెడ్ | *(0.09) | *(0.12) | *(0.14) | (0.36) |

గమనిక: పైన తెలిపిన ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశమును సెబి (లిస్టింగ్ ఆబ్లిగేంట్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లో రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. పైన తెలిపిన ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు జాబితాచేయబడిన సంస్థ www.sssmil.com వద్ద కూడా లభించును మరియు ఇక్కడ అందించిన క్విక్ రెస్పాన్స్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా కూడా యాక్సెస్ పొందవచ్చును.

ఫలితాలను వీక్షించడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

స్టాండర్డ్ షూ సోల్ అండ్ మోల్డ్ (ఇండియా) లిమిటెడ్
సం/-
శ్రీ రాకేష్ కొల్ల
పూర్తికాలపు డైరెక్టర్
DIN : 09785871
ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 13.08.2025

DANLAW® TECHNOLOGIES INDIA LIMITED
**DANLAW TECHNOLOGIES INDIA LIMITED**
యూనిట్ నెం.లు : 201, 202 & 203, గౌర ఫౌంటైన్‌హెడ్, హుడా టెక్నో ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్- 500081
CIN : L72200TG1992PLC015099 ఇ-మెయిల్ : info@danlawtech.com ఫోన్ +91-40-23542499, ఫ్యాక్స్ +91-40-23541671

**30 జూన్, 2025 నాటి త్రైమాసికపు ముగింపు కొరకు ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాల నమూనా**
అకౌంటింగ్ స్టాండర్డ్ (Ind AS) కు అనుగుణంగా రూ. లక్షలలో

| వివరములు | త్రైమాసికపు ముగింపు 30-06-2025 | 31-03-2025 | 30-06-2024 | సంవత్సర ముగింపు 31-03-2025 |
|---|---|---|---|---|
| (దిగువ గమనికలను రిఫర్ చేయండి) | (ఆడిట్ కానివి) | (ఆడిట్ అయినవి) | (ఆడిట్ కానివి) | (ఆడిట్ అయినవి) |
| ఆపరేషన్స్ నుండి ఆదాయం | | | | |
| (ఎ) ఆపరేషన్స్ నుండి రెవెన్యూ | 5,477.02 | 6,231.25 | 4,730.25 | 21,837.92 |
| (బి) ఇతర ఆదాయం | 29.47 | 25.26 | 21.68 | 96.36 |
| మొత్తం రెవెన్యూ | 5,506.49 | 6,256.51 | 4,751.93 | 21,934.28 |
| పన్నుకు పూర్వము ప్రస్తుత కాలముకు లాభము / (నష్టము) | 468.60 | 880.87 | 466.24 | 2,539.86 |
| పన్ను తర్వాత ప్రస్తుత కాలముకు లాభము / (నష్టము) | 347.12 | 651.87 | 346.57 | 1,892.03 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం | 347.12 | 645.92 | 346.57 | 1,886.07 |
| ఈక్విటీ వాటా మూలధనం | 487.07 | 487.07 | 487.07 | 487.07 |
| గత అకౌంటింగ్ సంవత్సరపు బ్యాలెన్స్ షీట్ ప్రకారం రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా రిజర్వులు | | | | 7,185.81 |
| ఒక వాటాకు ఆదాయములు | | | | |
| (ఎ) బేసిక్ | 7.13 | 13.38 | 7.12 | 38.85 |
| (బి) డైల్యూటెడ్ | 7.13 | 13.38 | 7.12 | 38.85 |

గమనికలు:
1) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి మరియు ఆగస్టు 13, 2025న జరిగిన వారి సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
2) పైన తెలిపిన వివరమైన ఆర్థిక ఫలితాల నమూనా సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ అనగా www.danlawtechnologies.com మరియు స్టాక్‌ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com లో లభించును.

బోర్డు డైరెక్టర్ల తరపున మరియు కొరకు
రాజు ఎస్ దండు
చైర్మెన్
DIN : 00073484
ప్రదేశం: హైదరాబాద్
తేది: 13.08.2025
ఫలితాలు చూడడానికి క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

## చేపలు పట్టిన మంత్రి..

మత్స్యకారులతో కలిసి మంత్రి జూపల్లి చేపల వేట



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 13 (నినాదం): నాగర్ కర్నూల్ జిల్లాలో మంత్రి జూపల్లి కృష్ణారావు చేపలు పడుతూ కాసేపు సరదాగా గడిపారు. ఓ కార్యక్రమానికి హాజరైతిరిగి వెళు తుండగా నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని కేసరి సముద్రం చెరువు వద్ద కొందరు చేపలు పడుతూ కనిపించారు. వెంటనే తన కాన్వాయ్ ఆపి వాళ్ల దగ్గరకు వెళ్లారు. వారి నుంచి గాలం తీసుకుని కాసేపు సరదాగా చేపల వేట మొదలెట్టారు. వల విసిరి చేపలు పట్టారు. అనంతరం చేపలు పడుతున్న వారితో మాట కలిపారు. వల వేసి చేపలు పట్టే విధానం, పట్టిన చేపల పరిమాణం, చేపల లభ్యత వంటి విషయాల గురించి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరా తీశారు.తర్వాత అక్కడే చెరువు కట్టపై చేపలు అమ్ముకుంటున్న మత్స్యకారులను కలసి వారి జీవనోపాధి, చేపల ధరలు, మార్కెట్లో డిమాండ్ పై చర్చించారు.

## కార్పొరేట్ సంస్థలు భారతదేశాన్ని వీడాలి



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 13 (నినాదం): క్విట్ కార్పొరేట్ నినాదంతో సంయుక్త కిసాన్ మోర్చా, వామ పక్ష కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు దేవరం అధ్యక్షతన నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌరస్తాలో మోడీ-ట్రంపుల దిష్టిబొమ్మల దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వల్లపు వెంకటేష్, వేల్పూర్ భూమయ్యలు మాట్లాడుతూ 1942 సంవత్సరం ఆగస్టు 9వ తేదీన ఆనాటి బ్రిటిష్ వలస పాలకులను తరిమికొట్టడం కోసం క్విట్ ఇండియా ఉద్యమం చేపట్టారన్నారు. మోడీ ప్రభుత్వం భారతదేశాన్ని మొత్తాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తుందని అన్నారు. వ్యవసాయ రంగం, కార్మిక రంగాలను నిర్వీర్యం చేస్తున్నాయని, స్వదేశీ వ్యాపారాలు క్షీణించిపోతున్నాయని, [illegible] ... వెంకట్ రాములు, రమేష్ బాబు, వెంకటేష్, వేల్పూర్ భూమయ్య,కంజెర భూమయ్య, [illegible]హన్, సుధాకర్ లు అన్నారు. ఓమయ్య, సాయి రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి శివ, [illegible]పురం రాజన్న, సాయ గౌడ్, ఐద్వా అధ్యక్ష - కార్యదర్శులు అనిత - సుజాత, విద్యార్థి సంఘాల నాయకులు విగ్నేష్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక చౌదరి జన్మదిన వేడుకలు

పేదలకు అన్నదానం..
మహిళలకు చీరలు పంపిణీ చేసిన
జిల్లా కాంగ్రెస్ నేత గురజాల గోపి







మణుగూరు ఆగస్టు 13 (నినాదం న్యూస్): కేంద్ర మాజీ మంత్రి,రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి జన్మదిన వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఘనంగా నిర్వహించారు. [illegible] యంలో జిల్లా కాంగ్రెస్ నేత గురజాల గోపి పూజలు నిర్వహించారు. అనంతరం అక్షర మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. అమ్మ రేణుక చౌదరి ఆశీర్వాదంతో పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు మహిళలకు చీరలను పంపిణీ చేసే భాగ్యాన్ని రేణుక చౌదరి కల్పించినందుకు ఆమెకు [illegible] కట్టుబడి ఉండటం లాంటి గుణాలు కలిగిన మహిళా నేత రేణుక చౌదరి అని ఆయన స్పష్టం చేశారు. ఆపదలో ఎవరున్నా అమ్మ నేను ఆపదలో ఉన్నా ను అంటే ఫోన్ ద్వారానే స్పందించి ఆ సమస్యకు పరిష్కారం చూపించే ఉదార స్వభావం కలిగిన మహిళ రేణుక చౌదరిని ఆయన స్పష్టం చేశారు. [illegible] సోజన్య బొడ్డు సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే పనుల జాప్యానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం

### ఎంపీ ధర్మపురి అరవింద్



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 13(నినాదం) : తెలంగాణలో రైల్వే పనుల జాప్యానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఎంపీ ధర్మపురి అరవింద్ మండిపడ్డారు. కేంద్రం నిధులు ఇస్తున్నా ఇక్కడి సర్కారు మాత్రం తమ వాటా నిధులు మంజూరు చేయడం లేదని తెలిపారు. నిజామాబాద్ లో పర్యటించిన అరవింద్ జిల్లాలో కొనసాగుతున్న రైల్వే ఆర్వోబి లు, రోడ్ల విస్తరణ,కొత్త రోడ్ల నిర్మాణం నేషనల్ హై వే తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. నిధుల కోసం త్వరలో రాష్ట్ర ఆర్థిక మంత్రి ని కలుస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే లు చేయాల్సిన పని తాను చేయాల్సి వస్తోందని అరవింద్ పేర్కొన్నారు.

## దశదినకర్మకు హాజరైన కార్యదర్శి కిరణ్



ఖమ్మం, ఆగస్టు 13(నినాదం):రఘునాథపాలెం మండలం కోర్లబో దుతండా బిఆర్ఎస్ నాయకులు గుగులోతు హుస్సేన్ భార్య జ్యోతి ఇటీవల మరణించారు. బుధవారం జ్యోతి దశదిన ఖర్మకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్ హాజరై నివాళులు అర్పించారు. కుమారులు విగ్నేష్, వాసుదేవ్‌లను పరామర్శించారు. మాజీ సర్పంచ్ గుగులోతు సీతారాం,నాయకులు ఉప సర్పంచ్ సురేష్,బాలు, కృష్ణ, గోపి, గణేష్, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అత్యవసర సేవలో పాల్గొనే వివిధ శాఖల అధికారులకు సెలవులు రద్దు
అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలి
కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 13 (నినాదం): వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు మూడు రోజుల పాటు భారీ వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. నాగర్‌కర్నూలు జిల్లాలోని 20మండలాలు,4 మున్సిపాలిటీల్లో ప్రజలకు రెవిన్యూ, పోలీస్, మున్సిపల్, గ్రామ పంచాయతీ, నీటిపారుదలశాఖల అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని, అత్యవసర విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు సెలవులు రద్దు చేసి నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. భారీవర్షాలు కారణంగా ఆకస్మికంగా వరదలు సంభవించే ప్రదేశాలు గుర్తించి అటువంటి ప్రదేశాల వద్ద అప్రమత్తం చేయాలని నీటిపారుదల, రెవెన్యూ, గ్రామ పంచాయతీ, పోలీస్,మున్సిపల్ శాఖల ను కలెక్టర్ ఆదేశాలుజారీచేస్తూ శాఖలవారీగా నిర్వహించాల్సిన విధులు, విధానా లను విడుదల చేశారు. భారీవరద ప్రవాహం సమయంలో నదులు, కాలువలు, చెరువులు తదితర జలవనరులలో దిగుటకు, దాటుటకు ప్రయత్నిం చరాదని కలెక్టర్ ఆదేశించారు. భారీలనుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రజారక్షణ చర్యలలో అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలోనివరద ప్రభావిత ప్రాంతాలు, వాగులు, లోతట్టుప్రాంతాలలో అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న నివాసాలలోఉన్నవారిని పునరావాస కేంద్రాలకుతరలించాలని తెలిపారు. జిల్లాలోని ప్రాజెక్టులు, ఉదృతంగా ప్రవహించేనదులు, వాగుల వద్దకు ఎవరు వెళ్లకూడదని, పోలీసుశాఖ అధికారులు బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల సమీపానికి వెళ్ళకూడదని, రైతులు పొలాలలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలని, చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని, అత్యవసర సమయాలలో మాత్రమే ప్రజలు బయటకు రావాలని తెలిపారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్‌కు బిజెపి ఎంపీలు అనుకూలమా...? వ్యతిరేకమా...?

రామడుగు ప్రాజెక్టు నీటిని విడుదల చేసిన రూరల్ ఎమ్మెల్యే డా. రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 13 (నినాదం): నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలోని రామడుగు గ్రామ శివారులో ఉన్న రామడుగు ప్రాజెక్టుకు సంబంధించిన కుడి, ఎడమల కాలువల నుంచి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నీళ్లను విడుదల చేశారు. బుధవారం రామడుగు ప్రాజెక్టు కట్టమీద ఉన్న కట్ట మైసమ్మకి పూజచేసి, అనంతరం నీటిని విడుదల చేశారు. రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి మాట్లాడుతూ రామడుగు ప్రాజెక్టు నుండి వివిధ గ్రామాలకు ఆయకట్టు ద్వారా నీళు వెలుతాయన్నారు. ప్రాజెక్టు ఆయకట్టు క్రింద ఉన్న పంట పొలాలు ఎండి పోతున్నయని రైతులు రూరల్ ఎమ్మెల్యేకు విన్నవించు కోవడంతో ఇరి గేషన్ అధికారులతో మాట్లాడి, ఆయకట్టు పంట పొలాలకు నీళ్లను విడుదల చేయడం జరిగింద న్నారు. సుద్దులం, రామడుగు, మైలారం, కోర ట్పల్లి, కలిగొడ్ చింతలూరు మనోహరాబాద్, వంటి గ్రామాల పంట పొలాలకు నీరు చేరుతుందని అన్నారు. రైతులను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ వంటి పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం రైతులను విస్మరించిం ద ని అన్నారు, అలాగే 42 శాతం బీసీ రిజర్వేషన్ కు టిఆర్ఎస్ బిజెపి నాయకులు వ్యతిరేకంగా ఉన్నారని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపీ అరవింద్, మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌లు బీసీ రిజర్వేషన్ కు వ్యతిరే కామా...? అనుకూలమా..?చెప్పాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు.బీసీ రిజర్వేషన్ కొరకు రాజ్యాంగంలో 9వషెడ్యూల్లో చేర్చాలని కేంద్రంపై బీజేపీ ఎమ్మెల్యేలు ఒత్తిడి తేవాలని అన్నారు. లేకపోతే బిజెపి ఎంపీలను గ్రామాల్లో తిరగకుండా బీసీ ప్రజలు తరిమి కొడతారన్నారు.కార్యక్రమంలో ధర్పల్లి కాంగ్రెస్ మండల అధ్య క్షులు చిన్న బాలరాజ్, డిచ్పల్లి మండల అధ్యక్షులు అమృతపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోలసాని శ్రీనివాస్, ఇరిగేషన్ అధికారులు, ధర్పల్లి మండల తహసిలార్ శాంత, ఎంపీడీవో, రామ డుగు వీడీసీ చైర్మన్ రాజారెడ్డి, సుద్దులం విడిసి చైర్మన్ సాయి రెడ్డి, రాముడు గ్రామ శాఖ అధ్య క్షులు ఆనంద్, సుద్దులం గ్రామ శాఖ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వంగవీటి రాధా పర్యటనను విజయవంతం కోరుతూ విస్తృత పర్యటన



ఖమ్మం, ఆగస్టు 13(నినాదం): ఈనెల 17న జరుగు వంగవీటి రాధా పర్యటన విజయవంతం చేయాలని కోరుతూ మున్నూరు కాపు సంఘ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గంలో మంగళవారం పుర ప్రముఖులను కలిశారు. సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గ తల్లాడ మండలం రామచంద్రాపురం గ్రామంలోఈనెల 17 ఆదివారం సాయంత్రం మూడు గంటలకు వంగవీటి మోహన రంగా విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తో పాటు, రాష్ట్ర సంఘ నాయకులు హాజరు అవుతారని అన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శ్రీ బాపట్ల మురళి, తల్లాడ మున్నూరు కాపు సంఘ నాయకులు ఎర్రు నరసింహారావు, సత్తుపల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు తోట గణేష్ తదితరులు పర్యటించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పోలీస్ కమిషనర్ సాయిచైతన్య



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 13 (నినాదం) : రాబోయే 72 గంటలలో భారీవర్షాలు వస్తున్న సందర్భంగా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండవలెనని పోలీస్‌కమిషనర్ సాయిచైతన్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే 2-3 రోజుల వర్ష సూచన దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు పలు సూచనలను పాటించాలనితెలిపారు.ప్రజల భద్రతా దృష్ట్యా 24X7 పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లనున్న వాగులు, వంకలు వద్దకు వెళ్లవద్దని, జలాశయాలు, చెరువులు, కుంటలు చూడడానికి వెళ్లకూడదు- ప్రమాదానికి గురయ్యే అవకాశ ముందని కావున అట్టి ప్రదేశాలకు ప్రజలు ఎవరు కూడా వెళ్లకూడదన్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లే రైతులు తగిన జాగ్రత్తలు పాటిం చాలని సూచించారు.పొలాల్లో పడిపోయిన విద్యుత్తు తీగలతో ప్రమాదం కలిగే అవకాశం ఉన్నందున రైతులు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిం చారు. పురాతన కట్టడాలు లేదా పురాతనమైన ఇండ్లు పురాతనమైన గోడలు ఉన్నట్లయితే వర్షతాకిడికి నాని కింద పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎక్కడైనా వరద ఉదృతి తలెత్తిన సందర్భంలో పోలీసు సిబ్బంది, అధికారులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి ప్రాణ నష్టం లేకుండా చూడాలని అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ, మునిసిపల్, వ్యవసాయం,గ్రామీణాభివృద్ధి, పశుసంవర్ధక, ప్రజా రవాణా, నీటిపారుదల వంటి అన్ని విభాగాలతో సరైన సమన్వయం చేసుకోవాలి అని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అత్యవసర సమయంలో డయల్100(లేదా)పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712659700( లేదా) సంబంధిత పోలీస్‌స్టేషన్ ఫోన్‌నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

## రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు

మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేసిన మానుకొండ





ఖమ్మం, ఆగస్టు 13(నినాదం): జిల్లా అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చిన ఉక్కు మహిళ రేణుక చౌదరి అని జిల్లా కాంగ్రెస్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ అన్నారు. బుధవారం ఖమ్మం నగర పాలక సంస్థ బల్లేపల్లి పరిధిలోని మదర్ థెరిస్సా అనాధ ఆశ్రమంలో కేంద్ర మాజీ మంత్రి రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరి జన్మదిన వేడుకలను మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మానుకొండ రాధా కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఆశ్రమంలో కేక్ కటింగ్ చేసి రాజ్యసభ సభ్యులు రేణుక చౌదరిని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధిలో అనేక సంక్షేమ కార్యక్రమాలను నాంది పలికిన ఉక్కు మహిళ అనీ ఆయన అన్నారు.అనంతరం అనాధ ఆశ్రమంలో ఉన్న వారిని పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ 2వ డివిజన్ కార్పొరేటర్ , మలీదు వెంకటేశ్వర్లు, భూక్య భాషా, బండి నాగేశ్వరావు, ఎస్కే ఆరిఫ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, బానోతు కోటేష్ నాయక్, బండి రమా, సరోజినీ,మలీదు మనీషా,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య చిన్నయ్య నాయక్, కోయచిలక కాంగ్రెస్ పార్టీ నాయకులు, చెరుకూరి పూర్ణచం ద్రరావు, చిమ్మ పూడి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కోటేరు నర్సిరెడ్డి, తూము సత్యనారాయణ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,లక్ష్మణ్ గౌడ్, దుంపటి నగేష్, రామ్మూర్తినాయక్,ఉయ్యూరి వెంకటేశ్వర్లు, మరియు మండలవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్లకు అడ్మిషన్లు



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 13(నినాదం) : నిజామాబాద్ లోని నాగారం తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో 5 నుంచి 8వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లకోసం అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్ .కిరణ్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. అసక్తిగల విద్యార్థులు చేరేందుకు దరఖాస్తులు చేసుకోవాలని, ముందుగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఉచిత విద్య, భోజనవసతి సదుపాయంతో పాటు , ఎన్ సిసిలో శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు.

## డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 13 (నినాదం) : మత్తు పదార్థాల నిషేధము, వినియోగాన్ని నిరోధించడానికి యాంటీ డ్రగ్స్ కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం ప్రిన్సిపల్ బుద్ధిరాజ్ ఆధ్వర్యంలో కళాశాల బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. యువత మత్తు పదార్థాల వినియోగంతో జరిగే దుష్పరిణామాలను ప్రిన్సిపాల్ వివరించారు. బాలికలు చైతన్యవంతంగా ఆంటీ డ్రగ్స్ కార్యక్రమం లో పాల్గొంటూ ప్రభుత్వానికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడుగా జగదీష్

అభినంధించిన రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు
నరాల రుక్కారావు, రఫీ



ఖమ్మం ప్రతినిధి,ఆగస్టు 13 (నినాదం) : తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా యలమందల జగదీష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ సంఘం ఫౌండర్ శికిలంభట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షప్రధాన కార్యదర్శులు నరాల రుక్కా రావు, రఫీలు పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిగూడెం - మారెమ్మతల్లి గుడివద్ద బుధవారం తెలంగాణ రాష్ట్ర మ్యారేజ్ బ్యూరో వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి సంఘ ఫౌండర్ శికిలంభట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు నరాల రుక్కారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ. అసోసియేషన్‌లో సీనియర్‌గా నిబద్ధత కలిగి పనిచేస్తున్న ఖమ్మం జిల్లా కైకొండాయిగూడెం గ్రామానికి చెందినయలమందల జగదీష్‌నుఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మ్యారేజ్ బ్యూరోల మీడియేటర్‌ల సమస్యల పరిష్కారం కోసం, అదేవి దంగా సంఘం బలోపేతం కోసం నిరంతరం పనిచేస్తానని, ఎక్కడో ఉన్న అమ్మాయిని, మరెక్కడో ఉన్నఅబ్బాయిని కలిపి వివాహం చేయడం అదిఎంతో పుణ్యకార్యమని అన్నారు. సమాజంలో 26ఏళ్లుగా అనుభవమున్న తనను అధ్యక్షు నిగా, మహ్మద్ ను ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ పెద్దలు తన మీద పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంఘం అభివృద్ధికి తోడ్పడ తానని, ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు ముందుం టామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్,బాబు, వెంకటనారాయణ, చంద్రకళ, సంధ్యారాణి, కర్నాటి నాగమణి, నాగలక్ష్మి, వెంకటలక్ష్మీ, అనూష తదితరులు పాల్గొన్నారు.

## కలశయాత్రకు అఖిల భారత యాదవ మహాసభ నాయకుల స్వాగతం



ఖమ్మం,ఆగస్టు13(నినాదం):అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన రెజింగ్‌లారాజ్ కలశయాత్ర రాష్ట్రాల మీదుగా 4నెలల నుండి సుదీర్ఘ యాత్రలో భాగంగా ఖమ్మం జిల్లాకు చేరుకున్న యాత్రకు నాయకన్ గూడెం వద్ద అఖిలభారత యా దవ మహాసభ జిల్లాగౌంవాధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకటనర సయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం జిల్లా ఇన్ ఛార్జ్ లోడంగి గోవర్ధన్ యాదవ్, ఘనస్వాగతంపలికారు. తదనంతరం భారీర్యాలీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కలశ యాత్ర లో పాల్గొన్నప్రతి యాదవుడు అదృష్టవంతుడని, మన యాదవ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా అఖిల భారత యా దవ మహాసభ ఆధ్వర్యంలో చేపట్టడంచాలా గొప్పవిషయమని పేర్కొ న్నారు. మాజీ సైనికుల విభాగం కన్వీనర్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, వక్తలు మాట్లాడుతూ ప్రపం చంలో ఈదేశంలోనైనా సైనికుడు అమరవీరుడైతే ఆయన ఆశయాల సాధన కొరకు, త్యాగాలకు గుర్తుగా ఆదేశ ప్రభు త్వాలు ఘనంగా గుర్తుపెట్టుకుం టారని, కానీ మన దేశంలో ఆనవాళ్లు కూడా చెరిపి వేస్తున్నారని,వీటికి నిరసనగా ఏప్రి ల్ 13న బీహార్‌లోని పాట్నాలో ప్రారం భమైన ఈయాత్ర నవంబర్ 18 న ఢిల్లీకి చేరుకుంటుందని,అక్కడ జంతర్ మంతర్ వద్ద కోట్లాది యాదవుల సమక్షంలో ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈసందర్భంగా నాయకన్ గూడెం, పాలేరు కూసుమంచి,జీళ్ళ చెరువు, తల్లం పాడు, పొన్నెకల్లు మీదుగా ఖమ్మంకు భారీఎత్తున ర్యాలీ కార్యక్రమం జరిగింది.యాత్రలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల పూర్తిపర్యటనలో యాదవ విజన్ సోషల్ మీడియా నిర్వాహకులు రాజశేఖర్ యాదవ్ నక్క మహేష్ యాదవ్ పాల్గొని పర్యవేక్షించారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మర్యాద సైదులు యాదవ్, జిల్లా మహిళా సంఘం కార్యదర్శి విజయలక్ష్మి, తెల్లబోయిన రమణ పొదిల సతీష్, బొల్లి కొమరయ్య మోరి మేకల కోటయ్య, మేకల నాగేశ్వరరావు సత్తి వెంకన్న, బండారు ప్రభాకర్, మల్లె బోయిన శ్రీనివాస్, ఎర్రబోయిన వీరభద్రం బారి నగేష్, తుపాతి రవికుమార్ గడ్డం గంగయ్య బాలిన శ్రీశైలం, కాసాని గురవయ్య గడ్డం మురళి దాసరి వెంకన్న, భూపతి యాదవ్ మేడిద మల్లేష్, మొరిమేకల నాగేశ్వరరావు కాకర్ల రాము, చెన్ను వెంకటరమణ మన్నే కృష్ణయ్య, మేకల సైదులు వాకధాని కోటేశ్వరరావు మరియు తదితర యాదవులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి ఆఫీస్‌ని సందర్శించిన రామకృష్ణ



వైరా, ఆగస్టు 13 (నినాదం) బుధవారం దమ్మపేట మండలంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని తిరిగి ప్రయాణంలో వైరా మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన నందమూరి రామకృష్ణ, మండలపార్టీ నాయకులు,అభిమానులు మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికి ఆఫీసులోని శాలువాలతో సన్మానం చేశారు.వైరా నియోజకవర్గ మాజీ ఇంచార్జి చెరుకూరి చలపతి మాట్లాడుతూ ఎల్లవేళలా పార్టీ పట్ల నిబంధన కలిగిన ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తామని మీరు మమ్మల్ని పలకరించటం మాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.వైరా మండల అధ్యక్షులు కీలార్ సురేందర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ పేరు మీద ఈ ఆఫీసు స్థలము రిజిస్ట్రేషన్ చేశామని అదేవిధంగా ఈ ఆఫీసు నిర్మాణానికి లోకేష్ ఆర్థిక సాయం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలోని వైరా పట్టణ అధ్యక్షులు బొల్లె పల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పమ్మి అర్జున్‌రావు, కార్యదర్శి గుడ్ల నాగేశ్వ రావు, సూర్యదేవర వెంకటకృష్ణ, సిహెచ్ కాంతారావు, కట్ల నరసింహారావు, భోగేశ్వర రావు.ప్రదీప్ కుమార్, మండల కార్యదర్శి గాలి రామకృష్ణ, మాదినేని రామారావు, పరస రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 42% బిసి రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమించాలి

బిఎల్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 13 (నినాదం) : దేశ జనాభాలో 55 నుండి 60% ఉన్న బిసి కులాల ప్రజలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేసే వరకు 60% దేశ సంపదను సృష్టిస్తున్న బిసి కులాల ప్రజలు ప్రత్యేక తరహాలో ఉద్యమించాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ దండి వెంకట్ పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు భవనాల అతిథి గృహంలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను కూడా బిసినే అని చెప్పే భారత ప్రధాన మంత్రి గౌరవనీయులైన నరేంద్ర మోదీ దేశ జనాభాలో 10 నుండ 15% ఉన్న ఆధిపత్య కులాలకు 10% రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేశారన్నారు. అదే 55% నుండి 60% ఉన్న బీసి కులాల ప్రజలకు విద్య,ఉద్యోగ, రాజకీయ రంగంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ల అమలు కోసం రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొయెడ నర్సింహులు గౌడ్, జనచైతన్య వేదిక జిల్లా అధ్యక్షులు డి.సంజీవ్, బిఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ సబ్బని లత కె. శ్రీనివాస్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో 42% బిసి కులాల రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల ఫెడరేషన్ జిల్లా నాయకులు వై, అనిల్ కుమార్ బహుజన నాయకులు రాంచందర్, చంద్రా గౌడ్ వివిధ కులాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనిశెట్టి రజిత మృతికి సంతాపం

ఖమ్మం, ప్రతినిధి ఆగస్టు 13: (నినాదం): ప్రముఖ స్త్రీ వాద రచయిత్రి, కవయిత్రి అనిశెట్టి రజిత మృతికి పురిమళ్ల ఫౌండేషన్, అక్షరాల తోవ సాహిత్య సంస్థ సంతాపం తెలిపాయి. ఈ మేరకు పురి మళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉరిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్ రావు, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం లో తమ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక రెండు పుస్తకాల సభలో రజిత పాల్గొని ఉత్తేజ పూర్వమైన ప్రసంగం ద్వారా సభికులను ఆలోచింప జేశారని తెలిపారు. వారి మృతి సాహిత్య లోకానికి ముఖ్యంగా స్త్రీ వాద రచనలకు తీరని లోటని పేర్కొన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## సీఎం అభివృద్ధి, సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నారు

### పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నారని, సమాజ సేవతోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని, అందుకే తాను ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం తనకు ఆనందాన్నిస్తుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజీ కాలనీలో రూ. 97.00 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోకజకర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని అన్నారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి సిపిఐ

### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం




**జవహర్‌నగర్ ఆగస్టు 13 (నినాదం ):** సిపిఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆధ్వర్యంలో కార్పొరేషన్ పరిధిలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన వాగ్దానం విఫలమైందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి గులాబీ నాయకులకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయడం శోచనీయమని అసలైన నిరుపేదలను వదిలి జవహర్ నగర్ లో ఎన్నో ఏళ్లుగా అద్దె ఇళ్లల్లో ఇండ్లకు కిరాయి కట్టలేక సతమతమవుతున్న వారిని వదిలి కేవలం గులాబీ నాయకులకి ఇండ్లను కట్టబెట్టడం దారుణం అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇచ్చి ఆదుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా సిపిఐ రాష్ట్ర నాలుగో మహాసభలు మేడ్చల్ జిల్లాలో జరుగుతున్నాయి కావున ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పాల్గొంటూ మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మల నరసింహ, రాష్ట్ర నాయకులు రవిచంద్రన్, కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, ఆల్వాల్ మండల కార్యదర్శి అమరావతి బాబు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జంగయ్య, గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి స్వరూప, కీసర మండల సిపిఐ సహాయ కార్యదర్శి రవి నాయక్, మండల అధ్యక్షులు ఏఐటీయూసీ అంబాల ఎల్లయ్య, కాప్రా మండల సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, మహిళా సమైక్య అధ్యక్షురాలు కోదాసు జయలక్ష్మి, సిపిఐ నాయకులు గంగారం, పి నరసింహ, చంద్రయ్య, ఎన్ పద్మ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోదావరీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలి

### ఎంపిడిఓ రవీంద్రనాథ్



**మహాదేవపూర్ ఆగస్టు13,( నినాదం):** రాబోయే మూడు రోజులు భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున గోదావరి తీర ప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహాదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ అన్నారు. బుధవారం నాడు మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులతో ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోతట్టు గ్రామాల ప్రజలకు గ్రామ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. చేపలు పట్టేవారు గోదావరి వైపు వెళ్లకూడదని భారీ వర్షాల కారణంగా వాగులు వంకలు పొంగే అవకాశం ఉన్నందున పశువుల కాపర్లు వాగులు దాటి వెళ్ళకూడదని గ్రామాల్లో దండోరా వేయించారు. వర్షాలకు ఇండ్లు నాని కూలిపోయే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ నష్టం జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే నివాస గృహాల్లో మీరు చేరే అవకాశం ఉన్నందున వారిని వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాటు చేయాలని ఆయా ప్రాంత పరిస్థితులను ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులకు సమాచారం అందించాలని తహసిల్దార్ రామారావు సూచించారు. గ్రామాల్లో వర్షపు నీరు నిలువ లేకుండా మురికి కాలువలో పూడిక తీత పనులు గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని కార్యదర్శులకు ఎంపీ ఓ అవగాహన కల్పించారు. భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండేటట్లు చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్. తహసిల్దార్ రామారావు,మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్తో పాటు మండలంలోని అన్ని గ్రామాల కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# పేదల భూములను రెగ్యులరైజ్ చేయాలి

**నర్సంపేట, ఆగస్టు 13(నినాదం):** కాకతీయుల కాలం కోట పురావస్తు ప్రభుత్వ భూములను,పేదల స్వాధీనంలో ఉన్న భూములును రెగ్యులైజ్ చేయాలనీ ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి బృందం గీసుకొండ మండలం మొగిలిచర్ల శివారు పోగుల ఆగయ్య నగర్ ప్రాంతంలో నివసిస్తున్న పేదల నివాసాలను అక్రమంగా కూల్చివేసిన ఇండ్లను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ పేదలు నిలువ నీడ కోసం వివిధ రకాల ప్రభుత్వ భూములను గుర్తించి గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పాటు చేసుకున్నారన్నారు. రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం యంత్రాంగం అట్టి ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవాలని చూస్తున్నారన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా




వ్యవహరించడం అన్యామన్నారు. సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తుంటే ఇంటి పట్టాలు,కరెంటు, రోడ్లు,మంచినీటి సౌకర్యం కల్పించాల్సింది పోయి ఇండ్లనే కూల్చివేయడం ఎంతవరకు సమంజసమన్నారు. పురావస్తు శాఖకు సంబంధించిన అలనాటి కాకతీయుల కోట భూములను సరైన విధంగా హద్దులు ఏర్పాటు చేసి రక్షించకపోవడం వల్ల కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇదేచ్ఛగా ఆక్రమించి క్రయవిక్రయాలకు పాల్పడుతున్నారన్నారు. దశాబ్దానికి పైగా పేదల స్వాధీనంలో ఉండి ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్న దౌర్జన్యంగా అట్టి ఇండ్లను కూల్చివేసి కబ్జా చేయాలనుకోవడం దారుణమ న్నారు. అలాంటి రియల్ ఎస్టేట్ వ్యాపారులపై కేసులు పెట్టిన ఇంతవరకు నమోదు చేయకపోవడం, అరెస్ట్ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా తక్షణమే పేదల ఇండ్లను కూల్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని పేదలకు వారి ఇండ్లకు రక్షణ కల్పించి ప్రభుత్వ భూముల రక్షణకు తగిన విధమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు లేకపోతే పేదలను సమీకరించి భూ పోరాటాలను ఉధృతం చేస్తామని రమేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గణిపాక రేణుక,సదానందం,ఆకుల పెల్లి చంద్రమౌళి,గణిపాక అరుణ్,మిట్టపల్లి మరియా,కుమారస్వామి, రాజేశ్వరి,శ్రీకాంత్,రవి,స్వప్న,వనమ్మ,వినోద తదితరులు పాల్గొన్నారు.

## దేశ గౌరవం ప్రతి ఇంటిపై.. త్రివర్ణ పతాకం రూపంలో రెపరెపలాడాలి

### • రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** దేశ గౌరవం ప్రతి ఇంటిపై స్వేచ్ఛా విహంగమై త్రివర్ణ పతాకం రూపంలో రెపరెపలాడాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బుధవారం గచ్చిబౌలి డివిజన్‌లోని గోపనపల్లి గ్రామం, మంజీర డైమండ్ హైట్స్ కాలనీలో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటిపై గర్వంగా జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిస్తూ, త్రివర్ణ పతాకాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశభక్తిని ప్రజల్లో పెంపొందించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ పిలునిచ్చిన విధంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ఎంతో ప్రతిష్టాత్మకమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో భారతదేశంపై గౌరవం పెరిగేలా చేయాలన్నదే లక్ష్యమన్నారు. అన్ని డివిజన్లలో, బూత్ స్థాయిలో తిరంగ యాత్ర



విజయవంతం చెయ్యాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. తాను కూడా స్వయంగా జాతీయ పతాకాన్ని ఎగురవేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివా సింగ్, సీనియర్ నాయకులు వసంత్ యాదవ్, దయాకర్, స్వామి గౌడ్, సురేందర్ ముదిరాజ్, మహిళా మోర్చ నాయకురాలు వరలక్ష్మి, నరసింహ రావు, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు సామ్రాట్ గౌడ్, కవితా భాయ్, మహిళా మోర్చ డివిజన్ అధ్యక్షురాలు ఉదయ లక్ష్మి, డివిజన్ నాయకులు బబ్లూ, జితేందర్ సింగ్, రేవతి, శేషి, బెనర్జీ, సత్యనారాయణ, ఆశావరి, శ్రీకాంత్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతకు విఘాతం కల్పిస్తే కఠినచర్యలు

### సీఐ వెంకటేశ్వర్లు



**మహాదేవపూర్ ఆగస్టు13.( నినాదం):** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. బుధవారం నాడు మహాదేవపూర్ లోని సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గంజాయి రవాణాను అరికట్టేందుకు ప్రజలు సహకరించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ర్యాష్ డ్రైవింగ్ చేసిన చర్యలు తీసుకుంటామని నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ కొనసాగుతుందని ఆయన అన్నారు . గ్రామాల్లోని ప్రధాన రహదారులపై పశువులు రాకుండా యజమానులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోడ్ల పైన పశువులు రావడంతో వాహనదారులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని అలాగే రోడ్లపై భారీ వాహనాల రాకపోకలతో రోడ్లపై పడుకున్న పశువులు మృత్యువాత పడి నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. రోడ్లపైకి పశువులను వదిలితే యజమానులపై చర్యలు తీసుకోవడమే కాకుండా జరిమానా విధించి పశువులను గోశాలకు తరలించడం జరుగుతుందని సిఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాబోయే మూడు రోజులలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పలిమెల,మహాదేవపూర్ మండలంలోని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి తీర ప్రాంత గ్రామాల ప్రజలు గోదావరి వైపు వెళ్లకూడదని కోరారు. ముంపు గ్రామాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సహాయ చర్యల కోసం ముందస్తుగా స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయల్ 100 కు ఫోను చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ రెండవ ఎస్సై నాందేవ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ అక్రమ అరెస్టులకు పాల్పడింది

### • జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ఇది రాహుల్ గాంధీ వర్సెస్ నరేంద్ర మోదీ మధ్య యుద్ధం కాదని, ఇది కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ మధ్య పోరాటం కాదని, ఇది అధికార పక్షం ప్రతిపక్షం మధ్య ఉన్న సమస్య కాదని, ఓటరు లిస్టుల అవకతవకలపై రాహుల్ గాంధీ లేవనెత్తిన వాస్తవాలను బీజేపీ జీర్ణించుకోలేక అక్రమ అరెస్టులకు పాల్పడుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఎన్నికల సంఘం ఓటు చోరీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఎల్ఓపీ నేత రాహుల్ గాంధీకి మద్దతుగా బుధవారం చందానగర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐకమత్య కార్యక్రమంలో ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్



జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు చివరి ఏడు ఎన్నికల ఓటర్ లిస్ట్ కావాలని ఈసీని డిమాండ్ చేస్తున్నాం, లోక్సభ ఎన్నికల్లో జరిగిన ఓట్ల దొంగతనాన్ని ఈసీ దాచాలని చూసినా.. అది దాగదు అని- లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నిజం అని ప్రజలకు తెలుస్తుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఈ ఉద్యమం ఓట్ చోరీ సాక్ష్యాలను జనం ముందు ఉంచిన ఘనత కాంగ్రెస్ కే దక్కుతుందని అన్నారు. ప్రతిపక్ష ఎంపీల అరెస్ట్ అమానవీయం, అప్రజాస్వామికమని, ప్రజాస్వామ్య రీతిలో ర్యాలీ చేస్తే అరెస్టులు చేయడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనారిటీ సోదరులు, మహిళా కాంగ్రెస్ సోదరీమణులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 13 (నినాదం):** రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు రావాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న మూడు రోజుల్లో మరిన్ని భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పటాన్ చెరు నియోజకవర్గ



పరిధిలోని అన్ని స్థాయిల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రధానంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, ప్రజలకు తగు జాగ్రత్తలు సూచించాలని కోరారు. మండల స్థాయిలో కంట్రోల్ రూం లు ఏర్పాటుచేసి విద్యుత్తు, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో చెరువులకు గండ్లు పడకుండా చూడాలని సూచించారు. జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల పరిధిలో డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక నాయకులతోపాటు పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు.

## సిమెంట్ పిల్లర్స్‌ను తొలగించాలి

### సాగు చేస్తున్న పంట భూములను కాపాడాలని అధికారులకు వినతి



**కోదాడ,ఆగస్టు 13(నినాదం):** కోదాడ పెద్ద చెరువులో అక్రమంగా నిర్మించిన సిమెంట్ పిల్లర్స్ ను తొలగించి మా యొక్క వ్యవసాయ భూములను కాపాడాల్సిందిగా అధికారులను రైతుల కోరారు. ఈ మేరకు కోదాడ ఎమ్మార్వో, ఇరిగేషన్ ఏఈ, అనంతగిరి ఎంపీడీవో, అనంతగిరి ఏవో , ఖానాపురం గ్రామపంచాయతీ కార్యదర్శి లకు సంతకాల తో కూడిన వినతి పత్రం ను రైతులు అందజేశారు.ఈ సందర్భంగా రైతు చిన్న నారాయణ మాట్లాడుతూ....కోదాడ పెద్ద చెరువు అనంతగిరి మండలం ఖానాపురం గ్రామ రెవెన్యూ శివారులో సర్వే నెం. 85 లో పాత అలుగువున్నగాని ఉదేశపూర్వకంగానే మా యొక్క భూమిలో సిమెంట్ పిల్లర్స్ తో కోదాడ చెరువు మత్స్య శాఖ వారు అక్రమంగా నిర్మాణం చేయటం వలన కొత్త క్లబ్బు దగ్గర నుండి అలుగు పడి వరధ తాకిడికి గత సంవత్సరం ఆగస్టు నెలలో కూడ మా వ్యవసాయ భూమి కొటూకపోయి పంట నష్టం వాటిలిందని వాపోయారు. మా భూమిలో అక్రమంగా సిమెంట్ పిల్లర్స్ నిర్మాణం వలన గుర్రపు డెక్క ఆకు అడ్డుపడి కొత్త క్లబ్బు దగ్గర చెరువు కట్ట తెగి సుమారు 50 ఎకరాల వ్యవసాయ భూమిలో నష్టం వట్టిలే ప్రమాదం ఉన్నదనీ, కావున చెరువులో అక్రమం గా నిర్మించిన సిమెంట్ పిల్లర్స్ ను తొలగించి మా వ్యవసాయ భూములను కాపాడాలని కోరారు.

## అర్కిడ్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులకు సత్కారణ

**అల్వాల్. ఆగస్టు 23 (నినాదం న్యూస్):** కొత్తగా ఎన్నకైనా విద్యార్థి కౌన్సిల్ సభ్యుల ప్రవేశన్ని సూచిస్తూ అర్కిడ్స్ ది ఇంటర్నేషనల్ పాఠశాల సత్కరణ వేడుకను బుధవారం ఆల్వాల్ పరిధి మచ్చ బొల్లారం లోని అర్కిడ్స్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆల్వాల్ ఎస్సై హాజరై నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులను సత్కారించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకౌన్సిల్ సభ్యులు క్రమశిక్షణ, బాధ్యత కలిగి సమగ్రతతో నాయకత్వం వహించి సమాజానికి సేవ చేయాలనీ కోరారు.అనంతరం మార్చ్ ఫస్ట్ నిర్వహించి బ్యాచ్ పిన్నింగ్ చేశారు.ఎన్నికైన ప్రతి కౌన్సిల్ సభ్యుడు సమగ్రతతో నాయకత్వం వహిస్తానని పాఠశాల విలువలను కాపాడుతనని ప్రతిజ్ఞ చేసి ప్రమాణ



స్వీకారం చేశారు.నూతనంగా నియమితులైన స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్, హౌస్ లీడర్లను, సంస్కృతిక మరియు క్రీడా కార్యదర్శులను పాఠశాల ప్రిన్సిపాల్ కవిత కుమారి అభినందించి అందరికి ఆదర్శంగా ఉండాలని, నిజమైన నాయకత్వం గౌరవంగా సేవ చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఆపరేషన్ మేనేజర్ అనూహ్య, నేహా, కో ఆర్డినేటర్, స్పోర్ట్స్ హెడ్ వాజిద్ అలీ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పించే విధంగా సీఎం సహాయనిధి

**: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధి**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** నిరుపేదల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పించే విధంగా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికసాయం అందిస్తున్నదని, ప్రస్తుతం అనారోగ్యంతో బాధపడుతున్న వారు ధైర్యంగా ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స పొందుతూ సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటున్నారని, దరఖాస్తు చేసుకునేవారందరికీ సీఎం సహాయనిధి అందుతుండటంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీకి చెందిన శ్రీ రాములు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా, మంజూరైన రూ.25,000 ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును బుధవారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని తెలిపారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా, సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలియచేశారు. పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో బిల్లులు కట్టలేని పరిస్థితిలో ఉన్న వారికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయంని అందిస్తుందని అన్నారు. దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. గతంలో ఉన్న బిల్లులకు అనుగుణంగానే ప్రస్తుతం ఆర్థిక సాయం అందిస్తుందని, దానిని మరింత పెంచేలా కృషి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని త్వరలోనే కలిసి వినతి పత్రాన్ని అందజేస్తానని అన్నారు. మరింత ఆర్థిక సహాయం పెంచితే పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధితు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## వివాహ వేడుకల్లో హాజరైన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్



**మహేశ్వరం, ఆగస్టు 13 (నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం సైదాబాద్ మండలం చంపాపేట్ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారి ఏ పి ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో పార్టీ సీనియర్ నాయకులు కొర్ర చందా లోక నాయక్ కుమార్తె అఖిల - దేవేందర్ నాయక్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్, గిరిజన నాయకుడు మాజీ సర్పంచ్ రామావత్ తులసి రామ్ నాయక్, తెలంగాణ రాష్ట్ర సేవా సంఘం ఆర్గనైజేషన్ సెక్రెటరీ జటావత్ జవహర్ లాల్ నాయక్, జటావత్ కిషన్ నాయక్, రామవత్ అమృనాయక్, చందు నాయక్, బన్సీలాల్, జాటోత్ రమేష్ నాయక్, కృష్ణ నాయక్, పాండు నాయక్, డిండి కృష్ణ నాయక్, పార్టీ సీనియర్ నాయకులు లావుడ్యి గోపాల్ నాయక్, కుటుంబ సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్, నాయకులు, తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## ఆలయాల తోపాటు మసీదు, చర్చిలు కూడా అభివృద్ధి చేయండి



**కోడంగల్ ఆగష్టు 13,( నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ పట్టణంలో లోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించడం అభినందనీయమే కానీ ఆలయాలతోపాటు పురాతన కాలం నుండి ఉన్న మసీదులు, చర్చీలను కూడా అభివృద్ధి చేయాలని తెలంగాణ మైనారిటీ హక్కుల పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ వాహబ్ అన్నారు. బుధవారం కొడంగల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నియోజకవర్గ పరిధిలోని దౌల్తాబాద్, కోస్గి పట్టణాలలో ఉన్న ఆలయాల అభివృద్ధి పనులకు నిర్ణయం తీసుకున్నారు కానీ, మసీదులు, చర్చీ ల అభివృద్ధి ని మరిచిపోయారని గుర్తుచేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ యువకునికి పది రోజుల జైలు శిక్ష

**వెల్గటూర్,ఆగస్ట్13(నినాదం):** మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ యువకుడికి ధర్మపురి మెజిస్ట్రేట్ యోగి జానకి పది రోజులు జైలు శిక్ష విధించారని ధర్మపురి సిఐ రాం నర్సింహ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా గత మంగళ వారం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఉమా సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట్ మండలం ఉత్కూర్ కి చెందిన కండ్లె ప్రశాంత్ అనే యువకుడు పట్టుబడ్డాడు.బుధవారం కోర్టులో హాజరు పరచగా ఆ యువకుడికి ధర్మపురి మెజిస్ట్రేట్ యోగి జానకి పది రోజులు జైలు శిక్ష విధించారు.మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని,సరైన వాహన ధ్రువ పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని,నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రాం నర్సింహ రెడ్డి హెచ్చరించారు.

## బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో బీసీలకు ఏం చేసిందో గంగుల చెప్పాలి

**పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**




**కరీంనగర్, ఆగస్టు 13(నినాదం):**గత పదివేల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీల కోసం ఏం చేసిందో చెప్పాల ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, తర్వాత బీసీలకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏం న్యాయం చేయకపోగా మొన్నటికి మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినటువంటి కామారెడ్డి డిక్లరేషన్ బీసీ రిజర్వేషన్ల కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణలో బీసీ రిజర్వేషన్ల 42 శాతం అమలు కోసం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి రాష్ట్ర గవర్నర్కు ఆర్డినెట్స్ పంపిస్తే కేంద్రం యొక్క అనుమతి కోసం కేంద్రం మెడల్ వంచడం కోసం మొన్న ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ ధర్నాలో తెలంగాణ రాష్ట్రం లో ఉన్నటువంటి ముఖ్య మంత్రి తో సహా మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అందరూ హాజరై బీసీ రిజర్వేషన్ల కోసం కదం తొక్కుతే కనీసం బీసీ రిజర్వేషన్ల కోసం మద్దతు ప్రకటించని బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేస్తానని కరీంనగర్ గడ్డపై ఒక సభను ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నాలు చేసింది.. విచిత్రం ఏమిటంటే టిఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి పెద్దలు కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు వినోద్ రావు మాత్రమే రహస్యంగా బిసి రిజర్వేషన్ల కోసం చర్చ చేయడం కనీసం దానికోసం అంతకు ముందు వాళ్ళ ప్రభుత్వంలో పని చేసిన ఒక్క బీసీ నాయకునికి కూడా ఆహ్వానం లేకపోవడం టిఆర్ఎస్ పార్టీకి బీసీల మీద ఉన్న ప్రేమకు నిదర్శనం. అదీ పోను రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతుంటే మాజీ బీసీ మంత్రిగా గంగుల కమలాకర్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షున్ని గాని కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కానీ బీసీ రిజర్వేషన్ల మీద ఎందుకు ప్రశ్నించడం లేదు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ రెండు ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లపై ఎందుకు స్పందించలేదు కాబట్టి తెలంగాణ ప్రజలంతా గమనిస్తూ ఉన్నారు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే బహుజన పక్షపాతి అని తెలుస్తుంది కేవలం టిఆర్ఎస్ బిజెపి వారి ఉనికి కోసం మాత్రమే రాజకీయం చేస్తున్నాయి.ఈ సమావేశంలో పిసిసి మైనారిటీ సెల్ కన్వీనర్ బొబ్బిలి విక్టర్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధికార ప్రతినిధి వరహాల చారి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగల విద్యాసాగర్, కంకణాల అనిల్ కుమార్, పొన్నం మధు, నూనె గోపాల్ రెడ్డి, నాయకులు కుంభాల రాజ్ కుమార్, అందె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ అంబేద్కర్ విగ్రహాల శుద్ధి చేసిన బీజేపీ నేతలు



**కరీంనగర్, ఆగస్టు 13(నినాదం):** తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా నార్త్ జోన్ ఏన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలోకరీంనగర్ పట్టణం లోని సుభాష్ నగర్ లో సుభాష్ చంద్ర బోస్ విగ్రహం, అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి, ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ మాట్లాడుతూ, ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని , పార్టీ సూచన మేరకు ఆగస్టు 15 వరకు చేపట్టాల్సిన తిరంగా యాత్ర ప్రోగ్రాంలను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో కలిసి తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ , దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వెరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించిందన్నారు. అందులో భాగంగా ఆగస్టు 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాలని సూచించారు. 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలన్నారు.ఈ కార్యక్రమం లో ఏన్నం శ్రీనివాస్, పైడి ప్రసాద్, కైలాస నవీన్, బోయిని శ్రీనివాస్, కుర్ర రాజేష్, కట్ట రాజు, ఎలుక రాజేష్, రవి మరియు కట్కామ్ లోకేష్, వెన్నం శ్రీనివాస్, పైడి ప్రసాద్, కైలాస నవీన్, బోయిని శ్రీనివాస్, కుర్ర రాజేష్, కట్ట రాజు, ఎలుక రాజేష్, రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

### టాస్క్ కోర్సుల పట్ల విద్యార్థులకు
## అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలి**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు13(నినాదం) :** జిల్లాలో ఉన్న ప్రాంతీయ టాస్క్ సెంటర్ ద్వారా అందించే కోర్సుల పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష యువతకు ఉపాధి కల్పన పై డిగ్రీ,ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మన జిల్లాలో డిగ్రీ ఇంజనీరింగ్ వివిధ వృత్తి కోర్సులు చదివే విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు లభించేలా వారికి అవసరమైన వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించేందుకు ప్రాంతీయ టాస్క్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులు ఉచితంగా అందిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి టాస్క్ కేంద్రంలో శిక్షణ పొందిన విద్యార్థులకు మల్టీ నేషనల్ కంపెనీల నుంచి 3 నుంచి 7 లక్షల ప్యాకేజీలతో ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని అన్నారు.ఆగస్టు 2025 నెలలో టాస్క్ కేంద్రం నుండి నూతనంగా 7 విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ వచ్చాయని అన్నారు.పెద్దపల్లి ప్రాంతీయ టాస్క్ సెంటర్ లో డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన నిరుద్యోగ యువత యువకులకు వివిధ కోర్సులలో శిక్షణ ఉచితంగా అందించి ఉద్యోగ అవకాశాలు కూడా చూపించడం జరుగుతుందని అన్నారు.టాస్క్ కోర్సుల పట్ల డిగ్రీ ,ఇంజనీరింగ్ కళాశాలలో చదివి విద్యార్థులకు అవగాహన ఉండేలా ప్రిన్సిపల్స్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.టామ్ కామ్ ద్వారా విదేశాలలో వివిధ ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని,వీటిని మనం జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.యువతకు నాణ్యమైన ఉపాధి అవకాశాలు సృష్టించేందుకు అవసరమైన నైపుణ్య శిక్షణ కోసం నిధులు,లాజిస్టిక్స్ ఇతర సౌకర్యాల కల్పనకు జిల్లా కలెక్టరేట్ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారి తిరుపతి రావు, ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, టాస్క్ సిబ్బంది కౌసల్య,గంగ ప్రసాద్, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్స్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం మరొకరికి జీవం అవుతుంది

**అపోలో పరిపాలనాధికారి**
**డాక్టర్ నాగ సతీష్ కుమార్**




**కరీంనగర్, ఆగస్టు 13(నినాదం):**బుధవారం రోజున అపోలో రీచ్ హాస్పిటల్, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో అవ యవ దానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించబ డింది. ఈ సందర్భంగా ప్రసంగించిన వైద్యులు, ఆరోగ్య చర్చ అంశాలు మెదడు మరణం బ్రెయిన్ డెత్ అర్థం చేసుకో వడం,మెదడు మరణం నిర్ధారణకు శరీర క్రియావిధానం పరీక్షలు,అవయవాలను సేకరించే విధానం ఆర్గాన్ రేట్రీవల్ ఎవరు అవయవ దాత, ఆర్గాన్ డోనార్ కావచ్చు అవయవ దానం ద్వారా ఎన్నో ప్రాణాలను రక్షించవచ్చని తెలిపారు. మన దేశంలో ప్రతి సంవత్సరం వేలాది మంది అవయవాల కొరత కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. ఒక దాత ఒక్కసారి చేసిన అవయవ దానం ద్వారా 8 మందికి ప్రాణం పోసి, 50 మందికి పైగా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచవచ్చు.మరణానంతరం. కంటి, గుండె, మూత్ర పిం డాలు, కాలేయం, ఊపిరితిత్తులు వంటి అవయవాలను అవసరమున్న రోగులకు దానం చేయవచ్చు. అవయవ దానానికి ముందుగా మీ కుటుంబ సభ్యులకు తెలియజే యడం, అవయవ దానం ఫారమ్ నింపడం, దాత కార్డు పొంద డం అత్యంత ముఖ్యం మరణానంతరం మన శరీరం మట్టి అవుతుంది కానీ అవయవ దానం చేస్తే మరొకరికి జీవం అవుతుంది అని ఈ సందర్భంగా పరిపాలనాధికారి డాక్టర్ నాగ సతీష్ కుమార్ పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి అవయవ దానం చేయాలని, ఈ మహోన్నత కార్యంలో భాగస్వాములు కావాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ శరత్ పుట్ట సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్,డాక్టర్ రవిచంద్ సిద్ధాచారి సీనియర్ కన్స ల్టెంట్ లివర్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్,డాక్టర్ వేముల పరమేశ్వర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్,డాక్టర్ యజ్ఞమునేష్ కన్సల్టెంట్ న్యూరో క్రిటికల్ యూనిట్, డాక్టర్ సునీల్ కన్స ల్టెంట్ క్రిటికల్ కేర్, డా స్రవంతి ఇతర అపోలోరీచ్ వైద్య బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ గడ్డం ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆగకుండా దంచి కొడుతున్న వాన..

**ఎడతెరిపిలేని వర్షంతో జనజీవనం అస్తవ్యస్తం**
**సూర్యాపేట నల్లగొండకు రెడ్ అలర్ట్ జారీ చేసిన అధికారులు..**
**కోదాడలో లోతట్టు ప్రాంతాలలో ప్రజలను ఖాళీ చేయించిన అధికారులు.**



**కోదాడ,ఆగస్టు 13(నినాదం):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జనజీవనం స్తంభించింది. పలు వాగులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ఇప్పటికే సూర్యాపేట నల్లగొండకు రెడ్ అలర్ట్ ప్రకటించడంతో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలంటూన్నారు అధికారులు కోదాడ పట్టణంలో ఆగకుండా బుధవారం సాయంత్రం మూడు గంటల నుండి అర్ధరాత్రి వరకు కురిసిన వర్షానికి కాలువలు పొంగిపొర్లుతున్నాయి. రహదారుల పైకి వరద నీరు రావడంతో వాహనదారులు పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని శిరిడి సాయి నగర్ కాలనీవాసులను అధికారులు ఖాళీ చేయించారు. అదేవిధంగా మైనార్టీ గురుకుల లో విద్యార్థులను సైతం ఇండ్లకు పంపించారు. ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో ప్రజలు మరింత అప్రమసత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

### ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే
## ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

**రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ చైతన్యకుమార్**



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 13 (నినాదం) :** ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం ఇండ్లు నిర్మించుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజనీర్ చైతన్యకుమార్ చెప్పారు.బుధవారం ఆయననల్గొండ జిల్లా, తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకుని తండా, తిమ్మాయిపాలెం, నెల్లికల్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను తనిఖీ చేశారు. మాట్లాడుతూ త్వరగా ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని, ఇళ్ల నిర్మాణం నాణ్యతగా ఉండాలని, పూర్తయిన ఇళ్లకు సకాలంలో స్టీలు, సిమెంటు వంటివి ఎక్కువగా వాడడం వల్ల ఇంటి వ్యయం పెరుగుతుందని,అలాగే నిర్దేశించిన కొలతలు కాకుండా ఎక్కువ కొలతలతో ఇళ్ళు నిర్మించుకున్నా వ్యయం పెరిగే అవకాశం ఉందని,అందువల్ల నిర్దేశించిన ప్రకారమే ఇల్లు నిర్మించుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటే దశలవారిగా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందని చెప్పారు.గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, గృహ నిర్మాణ శాఖ ఇంజనీర్లు, తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో భగవంతుని ఆరాధన

**అభయ ఆంజనేయస్వామికి ఘన స్వాగతం పలికిన తంగడపల్లి గ్రామస్తులు**



**చేవెళ్ల ఆగస్టు13(నినాదం):** చేవెళ్ల మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి నూతన ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో శ్రీ త్రిదండి అహోబిల రామానుజ జి ఆర్ స్వామి వారి ఆధ్వర్యంలో నేటి నుండి 18 వ తారీకు వరకు ఈ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బుధవారం చేవెళ్ల మండలం గ్రామంలో నూతన విగ్రహాలను ధ్వజ స్తంభాన్ని గ్రామంలో కళాకారుల బృందాలతో కేరళ వాయిద్యాలతో ఆటపాటలు తో భక్తిశ్రద్ధలతో విగ్రహాలను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్తయ్య గౌడ్, రాములు గౌడ్ మాట్లాడుతూ. కేశవ ఆరాధన,పుణ్య ఆవచనం,రక్షబంధ అంకురారోపణ కార్యక్రమం నిర్వహించారు. గురువారం రోజున మూల మంత్రాలతో హోమ గుండాలను ఏర్పాటు చేసి జలదివనం పుణ్యా హారతి లాంటి కార్యక్రమాలు నిరంతరం జరుగుతూనే ఉంటాయి భక్తులందరూ అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.ఈ కార్యక్రమంలోని గ్రామ పెద్దలు గ్రామ యువకులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



**జమ్మికుంట, ఆగస్టు 13 (నినాదం) :** బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో జమ్మికుంట పురవీధుల గుండా తిరంగా ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు మాట్లాడారు. దేశ సార్వభౌమత్వం, ఆత్మ గౌరవానికి ప్రతీక మన ముువ్వన్నెల జెండా అని అన్నారు.దేశ భక్తికి, సమగ్రతకు, జాతీయ భావానికి, ఐక్య తకు కూడా ప్రతిబింబం ఈ మూడు రంగుల జెండా అని తెలిపారు. దేశ ప్రజలందరినీ ఒక తాటిపైకి తెచ్చేందుకు త్రివర్ణ పతాకాన్ని మించిన సాధనం ఏముంటుందన్నారు. అందుకే భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత మూడు సంవత్సరాలు కిందట 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా పేరిట దేశంలోని ప్రతి పౌరుడు తమ ఇంటి మీద జాతీయ జెండా ఎగురవేసి దేశ భక్తిని చాటాలని ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, నాయకులు రాజేష్ ఠాకూర్, గూడూరి శ్రీనివాస్, పల్లపు రవి, గణేష్, అప్పం మధు, స్వరూప, బచ్చు శివన్న, మోడం రాజు, రాకేష్ ఠాకూర్, రాజేష్, కొండ్లె నగేష్, రాము, రవి, యాంసాని సమ్మయ్య, బొజ్జ శరత్, మురికి మహేష్, మేడిపల్లి మహేష్, ఆకుల పోచయ్య పాల్గొన్నారు.

నినాదం



## మతిస్థిమితం లేని వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించిన అన్నం సేవ



**ఖమ్మం, ఆగస్టు 13(నినాదం):**మతిస్థిమితం లేని వ్యక్తిని వారి కుటుంబ సభ్యులకు మంగళవారం అన్నం సేవ సంస్థ చైర్మన్ శ్రీనివాసరావు అప్పగించారు. ఈ సందర్భంగా అన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ 5 సంవత్సరాల క్రితం 2020 సంవత్సరం జూన్ నెల 7వ తేదీన ఖమ్మం అర్బన్ మండలం వేపకుంట్ల గ్రామంలో ఒక 25 సంవత్సరాల మతి స్థిమితం లేని యువకుడు ఒంటి మీద బట్టలు లేకుండా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంటే ఆ గ్రామ ప్రజలు డయల్ 100 కు కాల్ చేయగా పోలీసులు అన్నం సేవా ఫౌండేషన్ వారికి సమాచారం అందించగా, అన్నం శ్రీనివాసరావు ఘటనా స్థలానికి వెళ్లి ఆ యువకుడిని పట్టుకొని ఆశ్రమానికి తీసుకొని వచ్చి వైద్యం చేయించగా 5 సంవత్సరాల తర్వాత కోలుకొని తన పేరు సోనేలాల్ కుమార్ అని, తన తండ్రి పేరు బంగ్వు, తెల్హార్ తాలుకా, నలంద జిల్లా, బీహార్ అని తన వివరాలు తెలుపగా ఇంటర్నెట్ ద్వారా తెల్హార్ పోలీసు వారికి సమాచారం అందించి అతని కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ తెలుసుకుని వారితో మాట్లాడి సమాచారం అందించగా, అతని తీసుకువెళ్లడానికి తన తల్లి మింతర్ దేవి, తాతయ్య దులర్ చౌధరీ పాశ్వాన్, బాబాయి సుభాష్ పాశ్వాన్ మరియు బంధువులు రాగా, అర్బన్ పోలీసుల సమక్షంలో వారి గుర్తింపు పత్రాలను పరిశీలించి అప్పగించడం జరిగింది. చనిపోయాడు అనుకున్న వ్యక్తిని తిరిగి చూసేసరికి వారి ఆనందానికి అవధులు లేవు. ఈ కార్యక్రమంలో అన్నం శ్రీనివాసరావు తో పాటు అన్నం సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయి

- గంజాయి, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయి
- సమావేశంలో ఎమ్మెల్సీ తాత



**ఖమ్మం, ఆగస్టు 13(నినాదం):** ఖమ్మం జిల్లాలో శాంతి భద్రతలు క్షీణించాయని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. మంగళవారం బి ఆర్ ఎస్ భవన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. మంత్రులకు అభివృద్ధి చేతగాదని, అభివృద్ధి అనే మాట పక్కన పెడితే ప్రత్యేకించి ఈ ఖమ్మం జిల్లాలో గతంలో ఎప్పుడు లేని విధంగా శాంతి భద్రతలు ప్రమాదంలో పడి, ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు, మానాలకు భంగం కలిగే రోజులు వచ్చాయని మండిపడ్డారు. ఉద్యమాల ఖిల్లా అని చెప్పుకున్నటువంటి ఖమ్మం జిల్లాలో ఈ రోజు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయిందన్నారు. జిల్లా ముగ్గురు మంత్రులు కూడా సిగ్గుతోటే తలదించుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని, ప్రజలు భయంతో జీవిస్తున్నారని. ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి, భార్య భర్త స్నేహంగా షాపింగ్ కి వెళ్లే పరిస్థితి లేదు, ఏ దొంగ వచ్చి మెడలో మంగళసూత్రాలు లాక్కెళ్తాడో అనే భయంతో బిక్కుబిక్కు మంటూ బ్రతకాల్సిన దారుణమైన పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ మంత్రులుండి ఏం లాభం, ముగ్గురు మంత్రు లున్న జిల్లాలో ఇంత దారుణమైన పరిస్థితులంటే ఎలా..? అంటూ ప్రశ్నించారు. మొన్న సత్తుపల్లిలో సింగరేణి ఎంప్లాయిస్ క్వార్టర్స్ లో దోపిడీ, నిన్న ఖమ్మం బొమ్మరిల్లు అపార్ట్మెంట్స్ లో కూడా వారి జీవితాంతం సంపాదించుకున్నటువంటి ఆ సంపాదనని దొంగలు దోచుకుపోయారని గుర్తు చేశారు. గోపాలపురంలో గంజాయి ఆగ డాలు, దాడుల పట్ల తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏకంగా మంత్రులు నివాసం ఉంటున్న కాలనీల్లోనే దొంగలు మారణాయుధాలు పట్టుకొని తిరుగుతున్న సీసీ ఫుటేజ్ వైరల్ గా మారిందని, ప్రజలంతా దొంగల స్వైర విహారాన్ని సెల్‌ఫోన్లలో వీక్షిస్తున్నారని తెలిపారు. దొంగతనాలే కాదు, ఈ జిల్లాలో గంజాయి వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వెలసిల్లుతోందని, ఖమ్మంలో పాలపురం రోడ్డుమీద గంజాయి తీసుకున్న పోకిరి వెధవలు కత్తులు పట్టుకొని స్వైర విహారం చేస్తున్నారని మీడియా దృష్టికి తీసుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో ఉన్న హోటల్స్ లో అసాం ఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిపోయి - పేకాట, గంజాయి, మందు కేంద్రాలుగా మారాయని తెలిపారు. ఇన్నీ బార్లు, వైన్లు, రెస్టారెంట్లు ఉండగా హోటళ్లలతో తాగాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా మంత్రుల ప్రోటోకాల్ డ్యూటీలకే వాడు తూ, వారిని వారి ఉద్యోగ భాధ్యతలు నిర్వర్తిం చడానికి సమయం లేని పరిస్థితి తీసుకొచ్చారని తాతా మధుసూదన్ ఘాటుగా స్పందిం చారు. మంత్రులు అత్యంత దారుణమైన భాషను ఉపయోగిస్తున్నారని ఉద్యోగులు వారి ఆవేదన వెళ్లగక్కుతున్నారని, కొందరు ఉద్యోగులు, పోలీసు అధికారులు తమకు మొరపెట్టుకున్నారని తాతా మధుసూదన్ తెలిపారు. మీ హంగు ఆర్భాటాలకు ఉద్యోగులని బలి చేయొద్దని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు కూడా ఈరోజు మాట్లాడలేని పరిస్థితులలో ఉన్నారని, ఉద్యోగుల పట్ల పాశవికంగా వ్యవహరించవద్దని మంత్రులకు హితవు పలికారు. కార్డన్ సెర్చ్ లు ఏర్పాటు చేసి ఈ జిల్లా ప్రజల యొక్క హక్కుల్ని, స్వేచ్ఛని కాపాడటం కోసం మిమ్మల్ని ఎన్నుకున్నారు, ఈ జిల్లాలో శాంతి,భద్రతలను పరిరక్షించాలని ప్రజలకు ఒక భరోసా ఇవ్వాలని తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లు కూడా ఇవ్వాళ సెటిల్మెంట్లకు అడ్డాగా మారిపోయాయని, సివిల్ వ్యవహారాలు, సెటిల్మెంట్లలో కూడా కొంతమంది పోలీసు అధికారులు తలదూరుస్తున్నారు. ప్రజలు తిరగబడక ముందే నిద్రపోతున్న ప్రభుత్వం కళ్లు తెరవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ మండలపార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగో పాల్, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, కార్పొరేటర్,బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, ఉద్యమకారులు, నాయకులు బొమ్మెర రామ్మూర్తి, ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరు మలరావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, నాయకులు బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, చీకటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు మంత్రులు ఉన్న అవసరమైన యూరియా సరఫరా లేదు

గంటలకొద్దీ ఎదురు చూపులు... కిలోమీటర్ల క్యూలైన్లలో నిలబడి రైతులు తీవ్ర ఇబ్బందులు



**వైరా ఆగస్టు13 (నినాదం)** యూరియా కోసం రైతులు గంటల సమయం పడిగాపులు కాస్తున్నారు అని, కిలోమీటర్ల క్యూలైన్లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు ఉన్న రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా లేదు అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. బుధవారం వైరాలో రైతులు యూరియా కోసం తెల్లవారుజామున నుంచి గంటల సమయం ఎదురుచూశారు, ఉదయం 10 గంటలు కూడా యూరియా లారీ లోడ్ రాకపోవడం తో రైతులు నిరసన వ్యక్తం చేశారు, సొసైటీ సిబ్బంది అక్కడికి చేరుకుని రెండు వందల యూరియా కట్టలు మాత్రమే వస్తున్నాయి అని చెప్పడం తో రైతులు నాలుగు వందల మంది ఉదయం నుంచి నాలుగు గంటలు ఉంటే రెండు వందల యూరియా కట్టలు ఎవరికి సరఫరా చేస్తారని రోడ్డు మీద ఆందోళన కు ముందుకు సాగారు. మండల వ్యవసాయ అధికారి మయాన్ మంజు ఖాన్, సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, గురువారం ఉదయం రైతులకు మరో లారీ లోడ్ యూరియా అందిస్తామని హామీ ఇచ్చారు,ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో వరి, సాగర్ ఆయకట్టు పరిధిలో గ్రామాల్లో పత్తి ప్రధాన పంటలుగా ఉండటం రెండు పంటలకు ప్రస్తుతం యూరియా వినియోగం అవసరం ఎక్కువగా ఉంటుంది అని వరి, పత్తి సాగు దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా పెంచాలని ఖమ్మం జిల్లా రైతులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు, రైతులు హరి వెంకటేశ్వరరావు, కామినేని రవి, రాచ్చబంట్ల నాగరాజు, మాడపాటి మల్లిఖార్జున్,వడ్లమూడి మధు, దురిశెట్టి కృష్ణ, అప్పారావు,కొండలరావు, బెజవాడ నాగేశ్వరరావు,కొల్లి శ్రీనివాసరావు రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత



**సూర్యాపేటప్రతినిధి, ఆగస్టు 13 (నినాదం):** నషా ముక్త్ భారత్ అభియాన్ మాదకద్రవ్యాల రహిత భారతదేశం నిర్మాణ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డా.వి .వెంకటేశులు మాదక ద్రవ్యాల నిర్మూలన పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉందని మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. అనంతరం విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్ శాస్త్రి, అధ్యాపకులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం... కేసు నమోదు



**హుజూర్ నగర్,ఆగస్టు 13(నినాదం):** వ్యక్తి అదృశ్యమైన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండల పరిధిలో చోటు చేసుకుంది ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన పులిజాల సుజాత కుమారుడు పులిజాల మధు(36) 20 మార్చి 2025 న ఇంటి నుండి వెళ్ళిపోయాడు. హైదరాబాద్ వెళుతున్న అని చెప్పి బయలుదేరి వెళ్ళి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు.మధు విజయవాడ కు చెందిన రేష్మ ను ఐదు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకోగా వారికి ఒక కుమారుడు శ్రీహర్ష(4) ఉన్నాడు.భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు రావడంతో ఇంటి నుండి వెళ్ళడని,ఫోన్ స్విచ్చాఫ్ వస్తుండటంతో తల్లిదండ్రులు బంధువులు,స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించడం లేదు.తల్లి పిర్యాదు తో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మహనీయుల విగ్రహాల శుద్ధి



**నాచారం, ఆగస్టు 13(నినాదం ) :** ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నాచారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్ర మంలో భాగంగా మహనీయుల విగ్రహాల శుద్ధి నిర్వహిం చారు. నాచారంలోని డాక్టర్‌బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం, నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను కడిగి, పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమం బిజెపి డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. బిజెపి జిల్లా నాయకులు రాగిరి మోహన్ రెడ్డి, మల్కా ప్రకాష్, రవికాంత్, డివిజన్ నాయకులు పాదం వెంకటేష్, ఉదయ్ కిరణ్ రెడ్డి, సాయి గౌడ్, దయానంద్ గౌడ్, ఆనంద్ గుప్తా, వెంకట్ నాయక్ రాఘవేంద్ర రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బాలు, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు యువకుల మృతి



**వెల్గటూర్,ఆగస్ట్13(నినాదం):**వెల్గటూర్ మండలంలోని పాశిగామ స్టేజి సమీపం లోని హరిత హోటల్ వద్ద రాష్ట్ర రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.స్థానికులు ,ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయపట్నం నుండి కరీంనగర్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు వెల్గటూర్ మండలం లోని పాశిగామ గ్రామంలోని హరిత హోటల్ వద్ద బస్సును డీకొట్టి ఎదురుగా రాయ పట్నం వైపు వెళ్తున్న బైక్ ను బలంగా డీ కొట్టింది.బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులు మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట్ మండలం ఇటిక్యాల కు చెందిన మేడి గణేష్(25) అక్కడికక్కడే మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన మరో యువకుడు ముచ్చకుర్తి అనిల్(24) తలకు తీవ్ర గాయాలయ్యాయి.ఆసుపత్రికి తరలిస్తుండగా అనిల్ అనే యువకుడు కూడా మృతి చెందాడు.ఎండపల్లి మండలం లోని రాజారామ్ పల్లి గ్రామంలో జరిగిన ఒక పెళ్లి వేడుకకు హాజరై తిరిగి వెళ్తున్న క్రమంలో దారుణ రోడ్డు ప్రమాదానికి గురై ఇద్దరు యువకులు మృత్యువాత పడడంతో వారి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతుల్లో ఒకరు ఇటీవలే కానిస్టేబుల్ కొలువుకు ఎంపికై విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో ఇలా అర్థాంతరంగా చనిపోవడం తో వారి కుటుంబ సభ్యుల రోదనలు కలిచివేసాయి.ప్రమాద ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఉమా సాగర్ తెలిపారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధుకర్ పరామర్శ



**మహాదేవపూర్ ఆగస్టు 13, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం పరామర్శించారు. ఇందూరి రమేష్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని, అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మీనారాయణ ను పరామర్శించి అన్ని విధాల అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పలిమేల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, జిల్లా నాయకుడు జక్కు రాకేష్, నియోజకవర్గ పార్టీ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, తో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వారాయి కంపెనీ సౌజన్యంతో షూస్, సాక్సులు పంపిణీ

రవీందర్ గౌడ్, సీఐ నయీముద్దీన్, కమిషనర్ వెంకటరామయ్య





**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 13 (నినాదం)** జిన్నారం మండలంలోని గల వావిలాల్ గ్రామంలోని గల వారాహి కంపెనీ యజమాని నాగేష్ ముదిరాజ్ సహకారంతో ప్రాథమిక పాఠశాలలోని సుమారు 300 మంది విద్యార్థిని, విద్యార్థులకు షూస్, సాక్సులు పంపిణీ చేశారా. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గడ్డపోతారం మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరామయ్య, స్థానిక సిఐ నయీముద్దీన్, ఉపసర్పంచ్ నవనీత్ రెడ్డి, గ్రామ వార్డ్ మెంబర్లు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని పిల్లలకు షూస్ సాక్సులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వారాయి కంపెనీ యజమాల్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొర్ర సంజన జన్మదినం

## రూ.10 వేల విరాళం



**మహేశ్వరం,(నినాదం):**మాతృదేవోభవ అనాథ ఆశ్రమం ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు ఆశ్రమ నిర్మాణానికై, గోమాతల సంరక్షణకై గోశాల నిర్మాణానికి స్వంత స్థలం కోసం భూదాన యజ్ఞం శాశ్వత సొంత స్థలం,భవన నిర్మాణం కోసం ఈ భూదానయజ్ఞం బృహత్తరమైన సేవా కార్యక్రమంలో మానవతా హృదయులు రంగారెడ్డి జిల్లా, కడ్తాల్ మండలం, మైసిగండి నివాసులు కొర్ర శ్రీను-సునీత దంపతుల కూతురు సంజన పుట్టినరోజు సందర్భంగా ఒక గజము భూమికోసం తమవంతు సహాయంగా 10వేలు సహాయం అందించి తమ సేవాతత్పరతను చాటారు. భవిష్యత్తులో కూడా తమ వంతు సహాయం ఆశ్రమానికి అందిస్తామని తెలిపారు.ఆశ్రమం ఫౌండర్ గిరి మాట్లాడుతూ ఈ భూదానయజ్ఞం కార్యక్రమంలో భాగంగా మీ పుట్టిన రోజులు,పెళ్ళిరోజులు ఇతర కార్యక్రమాలు ఉన్న పుడు ఒక గజం భూమి కోసం పదివేయ్యల రూపాయల చొప్పున మీకు తోచిన సహాయన్ని అందించగలరని కోరారు. దిక్కుమొక్కు లేని ఈఅభాగ్యుల సహాయార్థం ప్రతి ఒక్కరు సహాయం అందించాలని కోరారు.ఏవరైనా దాతలు సహాయం చెయ్యాలనుకుంటే సెల్ 9347513 830 ను సంప్రదించాలని కోరారు.

## వివాహ వేడుకల్లో హాజరైన టీజీ ఎస్ ఎం సి చైర్మన్ తారీఖ్యా అన్సారి



**మహేశ్వరం ఆగస్టు 13 (నినాదం న్యూస్):** హైదరాబాద్ జిల్లా చంద్రాయన్నగుట్ట నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ కంచన్ బాగ్ డివిజన్ అధ్యక్షులు, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ మహమూద్ ఫజల్ కుమార్తె వివాహానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిజిఎస్ ఎంసి చైర్మన్ తారీఖు అన్సారీ, ఎంబిటి స్పోక్స్ మాన్ హంజత్ ఉల్లాఖాన్, మలక్ పేట్ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు షాకిర్, పార్టీ సీనియర్ నాయకులు అర్షద్ అలీ ఖాన్, చంద్రయాన్న గుట్ట నియోజకవర్గం బండ్లగూడ ఎక్స్ రోడ్ పరిధిలోని స్టార్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో అత్యంత వైభవంగా వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాయకులు ముస్లిం సోదరులు పెద్దలు ఆల్ పార్టీ నాయకులు కార్యకర్తలు, నాయకులు కొడంగల్ మండలం మైనారిటీ సెల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆసిఫ్ ఖాన్,కుటుంబ సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు కుటుంబ సభ్యులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## ఒలంపియాడ్ పరీక్షలో ప్రతిభ చాటిన విద్యార్థులు



**కొడంగల్, ఆగష్టు 13 (నినాదం):** ఇండియన్ టాలెంట్ ఒలంపియాడ్ పరీక్షలో నవీన ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డివి నరేష్ రాజ్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన యశ్వంత్, ఎస్.వరుణ్,రిషి, లక్కీ, శ్రీచరణ్, సాహితి,విశాల, బిలాల్,లకు యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఎం.కృష్ణంరాజు చేతుల మీద గోల్డ్ మెడల్స్ మరియు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.కార్యక్రమంలోపాఠశాల వ్యవస్థాపకుడు డి.లక్ష్మీవెంకటయ్య,వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు వేదవతి, శకుంతల, నాగేంద్రమ్మ, సునీత, మీరజ్, ప్రభాకర్, ఆఫ్రా, నాస్రిన్, కేశవులు తదితరులు పాల్గొన్నారు

## పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



**నర్సంపేట, ఆగష్టు 13(నినాదం):** ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల కు గూడు, నీడ కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు.దుగ్గొండి మండలం రేఖంపల్లిలో గ్రామంలో ఇజ్జగిరి విజయ లబ్ధిదారురాలు ఇంటి నిర్మాణం పూర్తి చేయగా నర్సంపేట నియోజకవర్గంలో మొట్టమొదటి ఇల్లు గృహప్రవేశానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రెడ్డి హాజరై బుధవారం రిబ్బన్ కట్ చేసి,లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. నియోజక వర్గంలో 3750 ఇండ్లు మంజూరు అయ్యాయని వివిధ దశలలో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు,మండల నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో నిషా ముక్తి భారత్ ప్రతిజ్ఞ



**కమలాపూర్ అగస్టు 13 (నినాదం)** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో, జరుగుతున్న నిషా ముక్తి భారత్ ప్రచారంలో భాగంగా,మహాత్మా జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం మద్యం, గుట్కా, మాదక ద్రవ్యాల,వినియోగం నుండి సమాజాన్ని దూరంగా ఉంచే లక్ష్యంతో కమలాపూర్ పోలీసులు అవగాహన కార్యక్రమం, ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సి ఐ హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, చట్టపరమైన చర్యలు, ఆరోగ్య సమస్యలు, మత్తు రహిత సమాజ నిర్మాణంతో పాటుగా పలు విషయాలను తెలిపారు. అనంతరం విద్యార్థులను మత్తు రహిత భవిష్యత్తు కోసం ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో ఎస్సై మధు పోలీసు సిబ్బంది,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొలం గట్టు నుండి జారిపడి వ్యక్తి మృతి

**కోదాడ,ఆగస్టు 13(నినాదం):** పొలం పనులు చేస్తుండగా గట్టు నుండి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కోదాడ మండల పరిధిలోని దొరకుంట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... దొరకుంట గ్రామానికి చెందిన గోలి రామారావు 12వ తారీకు మంగళవారం అదే గ్రామానికి చెందిన రెడ్డి బోయిన కొండల్ కౌలుకు చేసే కాపుగల్లు గ్రామ శివారులో ఉన్న పొలం కు నారు వేసేందుకు వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో నారు మోస్తుండగా గట్టునుండి జారిపడి, పొలం మడిలో పడి చనిపోయినట్లుగా తెలిపారు. మృతుడి భార్య పుల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## వైభవంగా ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుక



**దోర్నకల్/మరిపెడ ఆగస్టు 13(నినాదం న్యూస్):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామ ప్రజలు, మహిళలు బుధవారం ముత్యాలమ్మ తల్లికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనాలు నిర్వహించారు. డప్పువాయిద్యాలతో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి ప్రదర్శనగా వెళ్లి మొక్కులు సమర్పించారు.గ్రామాల ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని గ్రామ దేవతకు నైవేద్యాన్ని సమర్పించి ముత్యాలమ్మ తల్లికి పసుపు,కుంకుమలతో చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గండి వీరభద్రం,గ్రామాల పెద్దలతో పాటు మహిళలు పాల్గొన్నారు....

## వైరాలో ఘనంగా రేణుకా చౌదరి జన్మదిన వేడుకలు





**వైరా ఆగస్టు13 (నినాదం)** వైరాలో కేంద్ర మాజీ మంత్రివర్యులు ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జన్మదిన కేక్‌ను కట్ చేశారు. కట్ల రంగారావు మరియు రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా.రాజశేఖర్, వైరా మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం.వెంకట నర్సిరెడ్డి కలిసి కేక్ ను కట్ చేశారు.అనంతరం వైరా మండలం గొల్లపూడిగ్రామం వృద్ధాశ్రమం నందు వృద్ధులకు, అనాథపిల్లలకు అన్నదానం నిర్వహించడం జరిగింది. అనంతరం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు మాట్లాడుతూ శ్రీమతి రేణుక చౌదరి కార్పొరేటర్ స్థాయి నుంచి జాతీయస్థాయిలో కేంద్ర మంత్రివర్యులుగా ఎన్నో పదవులను అలంకరించి ఖమ్మం జిల్లా ఆడబిడ్డగా జిల్లా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో మరిన్ని ఉన్నత పదవులు అధిరో దించాలని భద్రాచల సీతారాముల వారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆయన కోరుకున్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బిడికి రత్నం,ఎస్డి అన్వర్, రేచర్ల నాగేశ్వరరావు,మిట్టపల్లి నాగి, రేచర్ల రాముడు, ధర్నారాజశేఖర్,గుతత్తికొండ.వీరబాబు,రాచబంటి. రామకృష్ణ, తేజావత్ రామకృష్ణ, కట్ల సంతోష్,కట్ల నాగరాజు, ఎస్కే మోషిన్, రేచర్ల సత్యం, జాలాద్రి రామకృష్ణ, రేచర్ల పుల్లయ్య, యమల భాస్కర్, దేవిశెట్టి సైదులు, మణిదీపు, మూల దుర్గా, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్, తెలగవరపు సురేష్, బుడికి వెంకన్న, గుడిమల్ల రత్తయ్య, అబ్బోరి కాంతయ్య, దగ్గుపాటి రవి,జాకోబు,రేచర్ల విశ్వనాథం, రేచర్ల ప్రభాకర్, రేచర్ల జనార్ధన్, రేచర్ల నరసింహారావు,కట్ల సాయికుమార్, గొల్లపూడిగ్రామ కాంగ్రెస్ నాయకులు ఎస్కే సైదా, మేడూరి రామారావు, మిట్టపల్లి సతీష్, విరపోలు వెంకటప్పయ్య, గ్రంధి ప్రవీణ్, మిట్టపల్లి శ్రీను, దాసరి రాము, బండ్ల కృష్ణ, ఏపూరి సతీష్, ఎస్కే రసూల్, షేక్ అఫ్జల్, శభాష్ రామారావు, ఎస్.కె అబ్దుల్, ఎస్డి అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్‌లైన్‌లో కృష్ణాష్టమి వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 13 (నినాదం) :** చందూర్ మండలం కేంద్రంలోని ఫ్యూచర్ లైన్ పాఠశాలలో బుధవారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు కృష్ణుని, గోపికల వేశాధారణతో అలరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రియాంక, స్వప్న మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయం గూర్చి తెలుపుతూ ప్రతి సంవత్సరం ఈ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో ఉట్టి కొట్టి ఆనందం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉదయ శ్రీ, నిశిత , సంధ్య, సులక్షన, జయశ్రీ , లలిత విద్యార్థులు పాల్గొన్నారు.



## మాజీ సైనిక్ ఉద్యోగులకు సన్మానం

**కీసర, ఆగస్టు 13, (నినాదం)** హర్ ఘర్ తిరంగా సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలో మాజీ సైనిక్ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో, నాగారం మున్సిపల్ హర్ ఘర్ తిరంగా కన్వీనర్ బిజ్జా శ్రీను, నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో హర్ఘర్ తిరంగా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పదిమంది మాజీ మాజీ సైనిక ఉద్యోగులను సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపిన కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 13 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మౌలిక సదుపాయాల కోసం 78.34 కోట్ల నిధులు కేటాయించడం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ గత కొని సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకోని విధంగా బి ఆర్ ఎస్ పార్టీ పరిపాలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి గ్రంధాలయ చైర్మన్ బొంగునూరు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బాల్ రాజ్, శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, సాదు యాదవ్, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రజలు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను ఉపయోగించుకోవాలి



**నాచారం, ఆగస్టు 13 (నినాదం) :** ప్రజలందరూ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని సిఐఎ హౌల్ ఫేస్ 2 లో జరిగిన మల్టీ స్పెషాలిటీ మెగా హెల్త్ క్యాంపు నీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని సూచించారు. హెల్త్ క్యాంపు నీ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, చైర్మెన్ గోవింద్ రెడ్డి, హరీష్ రెడ్డి, జినియ హాస్పిటల్ యాజమాన్యం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, ఆగస్టు 13 ( నినాదం) :** ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని పద్మశాలి టౌన్ షిప్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం లో కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్‌రెడ్డితో కలిసి మొక్కలు నాటిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్ రెడ్డి, కుమార స్వామి, మనెమ్మ , బేతాళ బాలరాజు, మురళి పంతులు, రహీం, యకయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 13 (నినాదం):** సిపిఐ రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుండి 22వరకు కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం లో నిర్వహిస్తున్నామని ఆ మహా సభల విజయవంతం కోసం అందరు సహకరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబాశివరావు తెలిపారు. ఈ మహాసభల విజయవంతం కోసం బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ తెలంగాణా రాష్ట్ర 4వ మహాసభలకు రాష్ట్రంలోని 33జిల్లాల నుండి ఎంపిక చెయ్యబడిన 1000మంది ప్రతినిధులు పాల్గొంటారని పేర్కొన్నారు. 3 రోజుల పాటు జరిగే చర్చల్లో పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజల సమస్యలు భవిష్యత్తులో పార్టీ ఉద్యమ నిర్మాణం కోసం తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ ఎదుగుదల కోసం సూచనలు సలహాలు ఇచ్చి రాబోవు 3సంవత్సరాల కోసం దిశా నిర్దేశం చేస్తారని వాపోయారు. ఈ మహాసభలకు అనేక పోరాటాలను నిర్వహించి జైలు జీవితాలను అనుభవించిన ఉద్యమకారులు, మేధావులు,యువకులు, విద్యార్థులు, కార్మికులు సంఘాల నాయకులు పాల్గొంటారని వివరించారు. అనంతరం కొలను హనుమంత్ రెడ్డి కూనంనేని సాంబశివరావును శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్,రాష్ట్ర నాయకులు ఏసురత్నం,సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండల కార్యదర్శులు స్వామి,శ్రీనివాస్, నాయకులు యాదయ్య, దస్తగిరి,సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగాల ఫలితం ఎగురుతున్న మువ్వన్నెల జెండా

### చరిత్ర పోరాట యోధులను మరవద్దు

### హర్ ఘర్ తిరంగా ర్యాలీలో

### మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు13(నినాదం):** భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా ర్యాలీలో బాగంగా బుధవారం ఘట్ కేసార్ మండలం రూరల్ మేడిపల్లి లో ఆ పార్టీ ఆధ్వర్యంలో న ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి గల్లీలో ప్రతి ఊరిలో తిరంగా ర్యాలీ జరుగుతుంది అన్నారు. ర్యాలీ నిర్వహించిన వారికి అభినందనలు చెప్పారు. 79 సంవత్సరాలు అయింది ఈ గడ్డమీద మువ్వన్నెల జెండా ఎగిరి.. ఒకనాడు నిజాం సంస్థానంలో వందేమాతరం పాడాలంటే ప్రాణాలు గాలిలో కలిసిపోయేవి. మూడు రంగుల జెండా ఎగరేయాలంటే ప్రాణం పోవాల్సిందే.. అలాంటి నిరంకుశ చీకటి రోజులను చేదించుకొని భారత మాత ముద్దుబిడ్డలుగా స్వేచ్ఛగా జెండా ఎగురవేసుకుంటున్నాం అని ఈటెల పేర్కొన్నారు. దీనికోసం లక్షల మంది అమూల్యమైన ప్రాణాలు అర్పించారు. లక్షల మంది జైల్లో మగ్గారు. కోట్లమంది భారతీయులు భారతమాత దాస్య శృంఖలాలు ఛేదించడానికి పోరాటం చేశారు. ఇప్పటి తరం ఆనాటి త్యాగాలను మర్చిపోతుంది. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, అల్లూరి సీతారామ రాజు లాంటి అనేకమందినీ మర్చిపోతున్నారు. వారి చరిత్ర స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలి. చరిత్ర మర్చిపోతే వర్తమానం లేదు. అలా జరిగితే గొప్ప సమాజాన్ని నిర్మించలేం.. గత త్యాగాలను గుర్తు చేసుకునే సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహించుకుంటున్నాం. భారీ వర్షాలలో సైతం తిరంగా ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అన్నారు. కమిట్ మెంట్ తో స్ఫూర్తితో దేశపురోగమనంలో భాగం పంచుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉంది. భాషలు సంస్కృతి ప్రాంతాలు వేరైనా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నేను భారతీయుణ్ణి నా జెండా మూడు రంగుల జెండా అని గర్వంగా చెప్పుకుంటున్నాం. ఆ స్ఫూర్తే మనందరినీ ఐక్యంగా ఉంచింది, మనందరినీ ముందుకి నడిపిస్తుంది. ఆస్ఫూర్తి ప్రపంచ చిత్రపటం మీద భారత జాతి ఔన్నత్యాన్ని నిలబడుతుంది. నరేంద్ర మోడీ నాయకత్వంలో ఒకనాడు పేద దేశంగా ఉన్న ఈ దేశం గొప్ప ఆర్థిక శక్తిగా ఎదిగింది అని ఎంపీ కొనియాడారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, ఘట్కేసర్ టౌన్ ప్రెసిడెంట్ మైపాల్ రెడ్డి, రూరల్ అధ్యక్షుడు బసవరాజ్, డివిజన్ అధ్యక్షులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆపన్నహస్తం సీఎంఆర్ఎఫ్

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 13 (నినాదం) :** ఆపద కాలంలో మెరుగైన వైద్యం అందించడంలో సిఎం సహాయనిధి అండగా నిలుస్తుందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల శోభ, గుమ్మడిదల గ్రామానికి చెందిన మహేష్ యాదవ్ లు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం స్థానిక ఎమ్మెల్యే జిఎంఆర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు కంచర్ల శోభ వైద్య చికిత్స నిమిత్తం ఐదు లక్షల రూపాయలు, మహేష్ యాదవ్ చికిత్స నిమిత్తం రెండు లక్షల 50వేల రూపాయలు ఎల్ఓసిలు మంజూరయ్యాయి. బుధవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ఎల్ఓసిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా ఎల్ఓసి లతోపాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నమని తెలిపారు.

# మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టాలి





### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్లు

### రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి

### వివిధ శాఖ సిబ్బందితో కలిసి

### నషా ముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ

**మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి,ఆగస్టు13,(నినాదం):** సమాజంలో మాదకద్రవ్య వ్యసనం పెద్ద సమస్యగా పరిగణించవచ్చు.. మత్తు పదార్థల వినియోగాన్ని అరికట్టాల్సిన బాధ్యత సామజంలోని ప్రతి ఒక్కరికి ఉంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. ఆరోగ్యానికి హానికరమైన మాదకద్రవ్యాలను నిరోధించుటకు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని వారు పిలుపునిచ్చారు. నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జెఎల్‌బి హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, జిల్లా సంక్షేమ అధికారి శారద, కమ్యూనిటీ ఎడుకేటర్ విజయ, వివిధ శాఖ సిబ్బందితో కలిసి అదనపు కలెక్టర్ మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధ్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా యువత పాటుపడాలని సూచించారు. మాదక ద్రవ్యాల నివారణ పై జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, డ్రగ్స్ తీసుకునే, అక్రమ రవాణా చేసే వారి గురించి తెలిసిన సమాచారాన్ని 1908 టోల్ ఫ్రీ నంబరుకు తెలియజేయాలని సూచించారు.

# నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్‌స్టేషన్లు

### ఎమ్మెల్యే జిఎంఆర్

### పోచారం, పటాన్ చెరు సింఫనీ కాలనీల పరిధిలో 33/11 కెవి సబ్ స్టేషన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 13 (నినాదం) :** పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందించేందుకు నూతన సబ్ స్టేషన్లు నిర్మిస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని సింఫని కాలనీలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన 33/11 కెవి ఇండోర్ సబ్ స్టేషన్, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం లో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన సబ్స్టేషన్ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు పల్లెలు పట్టణాలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వంతో చర్చించి నూతన సబ్ స్టేషన్లు మంజూరు చేయించుకోవడం జరుగుతోందని తెలిపారు. నిరంతరాయ విద్యుత్ తో పాటు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు సబ్ స్టేషన్లతోపాటు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, ట్రాన్స్కో డి ఈ భాస్కరరావు, ఏడి సంజయ్, సీనియర్ నాయకులు అంతి రెడ్డి, బిక్షపతి, కోడూరు బిక్షపతి, బండి శంకర్, రామచందర్, దుర్గారెడ్డి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

### పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సిఎస్ఆర్ నిధులు కేటాయించండి

### బిహెచ్ఇఎల్ ఈడీని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 13 (నినాదం) :** అర్హత కలిగిన స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిహెచ్ఇఎల్ పరిశ్రమ యాజమాన్యాన్ని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. బుధవారం బిహెచ్ఎల్ పరిశ్రమ అడ్మిన్ కార్యాలయంలో పరిశ్రమ ఈడి భరణి రాజాతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారు చర్చించారు. ప్రధానంగా పరిశ్రమలో చేపడుతున్న ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పిస్తే నిరుద్యోగ సమస్యతోపాటు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఈడి భరణి రాజా ఇటీవల 515 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, అర్హత కలిగిన నిరుద్యోగులు అందరూ సెప్టెంబర్ 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పటాన్ చెరు నియోజకవర్గానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని.. భవన నిర్మాణం కోసం సి ఎస్ ఆర్ ద్వారా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. దీంతోపాటు ఇక్రిస్సాట్ ఫెన్సింగ్ ఏరియాలో గల పురాతన దేవాలయాన్ని పునర్నిర్మానం చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాల భవనం నిర్మాణం పూర్తయితే స్థానిక విద్యార్థులకు మెరుగైన విద్య అందుబాటులోకి వస్తుందని కోరారు. త్వరలోనే సంస్థ ఉన్నత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో బిహెచ్ఈఎల్ ఏజిఎం సురన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# వీరంగన అవార్డుతో గీతం ప్రొఫెసర్‌కు సత్కారం

### ఢిల్లీలో సత్కరించిన భారత నావికాదళానికి చెందిన నావల్ వైవ్స్ వెల్ఫేర్ అసోసియేషన్



**జిన్నారం/పటాన్ చెరు ఆగస్టు 13 (నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ కు భారత నావికా దళానికి చెందిన నౌకదళ అధికారుల భార్యల సంక్షేమ సంఘం (ఎన్ డబ్ల్యూడబ్ల్యూఏ) ప్రతిష్టాత్మకమైన వీరంగన అవార్డును ప్రదానం చేసింది. సంక్షేమ కార్యకలాపాలు, సమాజ అభివృద్ధికి ఆమె చేసిన అసాధారణ కృషికి గుర్తింపుగా ఢిల్లీలోని మానెక్ షా కేంద్రంలోని జోరావర్ ఆడిటోరియంలో ఈ అవార్డును బుధవారం ప్రదానం చేశారు. వీరంగన బిరుదును అద్భుతమైన సామాజిక సహకారాలు అందించిన నావికాదళ అధికారుల భార్యలకు ప్రదానం చేస్తారు. భారత నౌకాదళం, సైన్యం, వైమానిక దళ కుటుంబాల నుంచి పిల్లలను పర్యావరణ అవగాహన కార్యక్రమాలలో పాల్గొనేలా యూత్ ఎకో క్లబ్ లను స్థాపించడంబీ కృత్రిమ మేధస్సు-మెషీన్ లెర్నింగ్ (ఏఐ-ఎంఎల్), సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియాపై నావికులు, అధికారుల కోసం వర్క్ షాపులు నిర్వహించడంబీ పర్యావరణ అనుకూల వీధి నాటకాలను నిర్వహించడంబీ చెట్ల పెంపకం వంటి కార్యకలాపాలకు నాయకత్వం వహించడంబీ రక్షణ శాఖ పిల్లల కోసం ఉచిత ఆర్గానిక్ గార్డెనింగ్ తరగతులను ఏర్పాటు చేయడం వంటివి డాక్టర్ ప్రీతి ప్రభావవంతమైన చొరవలలో ఉన్నాయి. సమాజ సేవలో భాగంగా వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలకు డాక్టర్ ప్రీతి మద్దతు ఇవ్వడం, నావికా మహిళా వ్యవస్థాపకులకు మార్గదర్శనం చేయడం, నావికాదళ అధికారుల భార్యలతో పర్యావరణ దుస్తుల తయారీని ప్రోత్సహించడం, భారత నావికాదళం గురించి అవగాహన కల్పించడానికి సాహస యాత్రలలో పాల్గొనడం వరకు ఆమె కార్యకలాపాలు విస్తరించాయి. అంతేగాక, అంతర్జాతీయ రక్షణ ప్రదర్శన, సదస్సు (ఐడీఈఎక్స్-2023)లో నావికా సమాజానికి ప్రాతినిధ్యం వహించడం, రక్షణ సేవలకు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడం, రక్షణ కుటుంబాల స్టార్టప్ లకు మద్దతు ఇవ్వడం వంటి వాటిలో డాక్టర్ ప్రీతి క్రియాశీలంగా పాల్గొన్నారు. సామాజిక సేవతో పాటు డాక్టర్ ప్రీతి సాఫ్ట్ వేర్ డెవలపర్, గీతం ప్రొఫెసర్, సింగిడునమ్, టెక్సాస్ విశ్వవిద్యాలయాల విజిటింగ్ ప్రొఫెసర్, ప్రముఖ ఐటీ దిగ్గజం టీసీఎస్ సబ్జెక్ట్ మేటర్ నిపుణురాలు, కౌన్సెలర్, యోగా బోధకురాలు, సంఖ్యా శాస్త్రవేత్త, జ్యోతిష్యంతో పాటు మాస్టర్ రేకి బోధకురాలిగా బహుముఖంగా రాణించడం విశేషం. విశిష్ట గుర్తింపు పొందిన డాక్టర్ ప్రీతిని గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు తదితరులు అభినందించారు.

# అప్రమత్తతతో పనిచేసి వరదల నష్టాన్ని నివారిద్దాం

### వర్ష ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలి

### జెఎంసి కమిషనర్ ఎన్ వసంత



**జవహర్‌నగర్, ఆగస్టు 13 (నినాదం ):** అప్రమత్తతతో అధికారులు పనిచేసి వరదల నష్టాన్ని నివారించాలని విధుల్లో అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ ఎన్. వసంత హెచ్చరించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ వసంత ఆధ్వర్యంలో భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకొని వివిధ శాఖల అధికారులతో బుధవారం అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వసంత మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు రాబోవు రెండు మూడు రోజుల్లో తెలంగాణలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో కార్పొరేషన్ పరిధిలోని ప్రతి శాఖ అప్రమత్తంగా ఉండాలని వర్షాకాలం ముందస్తు ఏర్పాట్లపై తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్పొరేషన్ పరిధిలోని ప్రతి శాఖ సమన్వయం చేసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు అంటురోగాలు వ్యాపించే అవకాశాలు ఉంటాయని పారిశుద్ధ్యం పై అలసత్వం ప్రదర్శించకుండా పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మ్యాన్ హోల్స్ ను తెరవద్దని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని ముందస్తు సూచనలు చేశారు. లోతట్టు ప్రాంతాల్లో అధికారులు పర్యటించాలని సెలవులు పెట్టొద్దని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ప్రజలు 8074064746 లేదా 9963 996908 నెంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఈ మాధవాచారి, మున్సిపల్ మేనేజర్ నాగేష్ బాబు, ఆర్వో వెంకటేశం, వార్డ్ ఆఫీసర్స్, విద్యుత్‌ఏఈ సాంబశివరావు, అధికారులు పోలీసు అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జవహర్ నగర్ ను డ్రగ్స్ రహిత మున్సిపల్ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతాం

### జెఎంసి కమిషనర్ వసంత



**జవహర్‌నగర్ ఆగస్టు 13 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను డ్రగ్స్ రహిత కార్పొరేషన్ గా తీర్చి దిద్దుతామని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్. వసంత తెలిపారు. మాదక ద్రవ్యాల నిరోధకత లో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధకతపై ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి ప్రతిజ్ఞ యందు మన తెలంగాణను డ్రగ్స్ రహిత సమాజ రాష్ట్రంగా నిలుపుకొనుటకు మన వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రభుత్వ సంకల్పంతో భాగస్వామ్య మౌతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం

## హుండీ లెక్కింపు



**అల్వాల్, ఆగస్టు 14 (నినాదం) :** శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిదేవస్థాన హుండీలు దేవాదాయ శాఖ పరిశీలకులు కే. మోహన్ రెడ్డి పర్యవేక్షణ లో విప్పి లెక్కించగా రూ. 5,00,250/- ల ఆదాయం రావడం జరిగినది, హుండీల లెక్కింపు నందు దేవస్థాన ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా సంజయ్ గోపాల్ సై చర్ ఆలయ కార్యనిర్వాహణాధికారి మఠం వీరేశం స్థానిక భక్తులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నల్ల బిల్లులు కట్టొద్దు..

### బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



**జిన్నారం/ పటాన్ చెరు 13 (నినాదం):** బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో అధికారులు బలవంతంగా నీటి బిల్లులు వసూలు చేస్తే ఊరుకోమని, స్థానికులు బిల్లులు కట్టొద్దని బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తెలిపారు. బొల్లారం తో పాటు పరిశ్రమలతో నీటి కలుషితం కావడం వల్ల మున్సిపాలిటీ పరిధిలోని నివసిస్తున్న ప్రజలకు ఉచితంగా మంచినీరు అందాలనే ఉద్యేశ్యం తో ఇటీవల మన ప్రియతమా నాయకులు ఎమ్మెల్సీ అంజిరెడ్డి ఇటీవల హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై ఎండి అశోక్ కుమార్ ఐ ఏ ఎస్ కలిసి కోరడం జరిగింది. ఈ క్రమంలో ఎండీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ క్రమంలో బొల్లారం మున్సిపాలిటీ లో విధించిన నీటి పన్ను 17కోట్ల ప్రజల నుండి వసూలు చేయకుండా చూడాలని వారికి సూచించడం జరిగింది. కొంతమంది అధికారులు బొల్లారం మున్సిపాలిటీ లో ప్రజలకు ఉచిత మంచినీరు అందించకుండా ప్రజలను నీటి మీటర్లు విధించి డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇక్కడి ప్రభుత్వ చేతగాని తనంగా భావిస్తున్నామన్నారు. బొల్లారం ప్రజలకు ఉచితంగా మంచినీరు అందే విధంగా బీజేపీ కృషి చేస్తామని హామీ చేస్తామన్నారు. ఒకవేళ నీటి మీటర్లు పెడితే బీజేపీ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాల్లో చేపట్టి వెంటనే తొలగించే ప్రక్రియ చేపడతామన్నారు. బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా బీజేపీ వారికి అండగా ఉండి వారి పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ బిజెపి ప్రెసిడెంట్ కేజీఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకుడు టి. రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ అఖిల్, సీనియర్ శ్రీకాంత్ చారి, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు అరుణ్,బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జి.హెచ్.ఎం.సి కమిషనర్‌ను కలిసిన బీజేపీ కార్పొరేటర్లు



**ఆల్వాల్, ఆగస్టు 13 (నినాదం):** బీజేపీ కార్పొరేటర్లు జి.హెచ్.ఎం.సి కమీషనర్ కర్ణన్ ను కలవడం జరిగింది. హైడ్రా తో స్థానిక కార్పొరేటర్లు, సర్కిల్ స్థాయి అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చెయ్యకపోవడం వల్ల ఇప్పుడు పడుతున్న వర్షాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నరా రాణ అన్నారు. హైడ్రా మరియు జి. హెచ్.ఎం.సి లో తీవ్ర సమన్వయ లోపం ఏర్పడిందన్నారు. నగరంలో వరదల పై పదికి పైగా నివేదికలున్నా అన్ని బుట్ట దాఖలాలు అయ్యాయి అన్నారు. వీధి కుక్కల పైన, ఢిల్లీ పై సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన తీర్పును భాగ్యనగరం లో సైతం అనుసరించాలని డిమాండ్ చేసారు. ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రభుత్వం దీనిపై నోరు మెదపకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమం లో మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్




**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 13( నినాదం):** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జయ ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ మాదకద్రవ్యాల రహిత భారతదేశం నిర్మాణం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దృఢమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వామ్యం అవుదామని చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని సూచించారు. యువత జీవితంలో అత్యున్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ చెప్పిన విధంగా దేశ భవిష్యత్తు యువత పై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు గురువుల మాటలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు . అదేవిధంగా పిల్లల నడవడికను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఏడుకొండలు ,శివతేజ, ప్రిన్సిపాల్ ఉపేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మిర్యాలగూడ ఆగస్టు 13( నినాదం):** ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు ఉధృతంగా ప్రహిస్తున్నాయని ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదని ఆయన ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్లకింద, వాగులవద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని, రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్కన వున్న విద్యుత్ స్తంభాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉంటుందన్నారు. అదేవిధంగా లావుడుతాండ రామన్నపేట వాగు మరియు తడకమళ్ళ గ్రామ శివారులోని వరద వృద్ధితంగా ప్రవహిస్తున్నాయని ఎవరు కూడా దాటే ప్రయత్నం చేయొద్దు అన్నారు.

## విద్యార్థులకు బూట్లు, బ్యాగుల పంపిణీ



**మహాముత్తారం ఆగస్టు13, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు దాతల సహకారంతో బుధవారం స్కూల్ బ్యాగులు పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష తెలిపారు. గ్రామీణ నిరుపేద విద్యార్థులకు తోడ్పాటు అందించిన దాతలను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. 38 మంది విద్యార్థులకు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, సమ్మయ్య, మౌనిక, స్వాతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లేపల్లి పట్టణంలో వర్ష ప్రభావాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బాలునాయక్



**చింతపల్లి, ఆగస్టు 13( నినాదం):** ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మల్లేపల్లి పట్టణంలో పలు ప్రాంతాలు నీట మునిగిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పట్టణంలోని ప్రభావిత ప్రాంతాలను పర్యటించి, పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.మొదటగా ఆయన అధికారులు, పంచాయతీ సిబ్బందితో సమావేశమై, వర్షాల కారణంగా ఏర్పడిన సమస్యలపై సమగ్ర నివేదికను కోరారు. పట్టణంలోని తక్కువ భూభాగాలు, ప్రధాన రహదారులు, కాలనీలలో నిల్వ నీటిని తక్షణమే తొలగించేందుకు సూచించారు. అలాగే, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మురుగునీటి కాల్వలను శుభ్రపరచడం, తాత్కాలిక పంపులు అమర్చడం, అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ప్రజలతో మమేకమై, వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్న ఆయన సహాయక చర్యలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని, తక్షణ సాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో టిపీసీసీ సభ్యులు డాక్టర్. వేణుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పట్టణ ఇంజినీరింగ్ అధికారులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు భరోసా కల్పించాలి

**ప్రజలకు అందుబాటులో ఉండాలి**

**పారదర్శకంగా విధులు నిర్వహించాలి**

**భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**



**మల్హర్ ఆగస్టు 13, (నినాదం):** పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులకు భరోసా కల్పించే విధంగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖేరే అన్నారు. బుధవారం ఆయన కొయ్యూరు పోలీసు స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బంది పనితీరును, వివిధ రకాల రికార్డ్స్ పరిశీలించడంతో పాటు, ఫిర్యాదులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, కోర్ట్ లో పెండింగ్‌లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, సమస్యాత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్ వివరాలను తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారితో అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని భరోసా వారిలో కలిగించాలన్నారు. నేరాల కట్టడి కొసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే పోలీసులు వేగంగా స్పందించాలని, రానున్న స్థానిక ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని, అలాగే అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి, పటిష్ట చర్యలు తీసుకోవాలనీ ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, సీఐ నాగార్జున రావు ఎస్సైలు మహేంద్ర కుమార్, రజన్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్‌గాంధీ అరెస్టును ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**కోదాడ,ఆగస్టు 13 (నినాదం):** మహారాష్ట్ర కర్ణాటక మరియు ఇతర రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున వ్యత్యాసాలు అవకతవకలకు సంబంధించి న్యూఢిల్లీలో నిర్వహించిన నిరసన సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్‌గాంధీ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంకగాంధీ ఇతర సీనియర్ నాయకులను అరెస్టు చేయడాన్ని అనంతగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి బుధవారం తీవ్రంగా ఖండించారు. బుధవారం అయిన మాట్లాడుతూ... అధికార బిజెపి , భారత ఎన్నికల సంఘం ఈ సి ఐ మధ్య జరిగిన కుట్రకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ అవిశ్రాంతి పోరాటం ఓటు దొంగతనం అంశంపై జాతీయ దృష్టిని ఆకర్షించింది అన్నారు

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవం




**కోదాడ,ఆగస్టు 13(నినాదం):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కోదాడ పట్టణంలో శ్రీవిద్య జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థుల తో కలిసి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జండాను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు చేపూరి కొండలు ఏఐఎస్ఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి తమ్మనబోయిన నరేష్ మాట్లాడుతూ,భారతదేశంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమని స్వతంత్ర ఉద్యమంలో విద్యార్థులను, యువతను భాగస్వామ్యం చేసి స్వరాజ్యం సాధనకై పోరాటం నిర్వహించిందని ఆ క్రమంలో భారతదేశానికి స్వతంత్రం సిద్ధించడంలో కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు. స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంలో కేంద్రలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ విద్యా రంగం పైన వాళ్లకు చిత్తశుద్ధి లేదని అన్నారు. నూతన విద్యా విధానం అంటూ విద్యను కార్పొరేటీ కరణ, శాస్త్రీయ విలువలు లేకుండా హేతుబద్ధతలేని మూఢనమ్మకాలను పెంచి పోషించే విలువలను తరగతి పాఠ్యపుస్తకాలలో చెప్పించి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వీరుల, పోరాటాలను తొలగిస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రి నియమించకుండా బడ్జెట్లో కేవలం 7.3 శాతం నిధుల కేటాయించిందని పార్టీ మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు కానీ దానికి భిన్నంగా బడ్జెట్లో కేవలం 7.3 శాతం నిధులు కేటాయించి ,రెండు సంవత్సరాలు కావస్తున్న విద్యాశాఖ మంత్రిని నియమించకుండా, సుమారుగా 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ నిధులు ప్రజల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని వారు తెలిపారు.

# విద్యార్థుల నైపుణ్యం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అధికారులు దృష్టి సారించాలి**

**పెద్దపల్లి (ప్రతినిధి,ఆగస్టు13(నినాదం) :** విద్యార్థుల నైపుణ్యత పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని 4వ తరగతి పిల్లల ఇంగ్లీష్ రీడింగ్ నైపుణ్యతను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలో పిల్లలు బాగా చదువుతున్నారని,కాని చదవింది అర్థం చేసుకోవడంలో కొంత వెనుకబడి ఉన్నారని,పిల్లలకు చదివింది అర్థమయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని,విద్యార్థులకు గ్రహణ శక్తి పెరిగేలా చూడాలని అన్నారు. పిల్లలకు చదవడం,రాయడం వంటి ప్రాథమిక విద్యా ప్రమాణాల పెంపు పై దృష్టి సారించాలని అన్నారు. అనంతరం నిమ్మపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ తనిఖీ చేశారు. పైలెట్ గ్రామంలో 140 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా,ఇప్పటివరకు కేవలం 45 ఇండ్లు మాత్రమే గ్రౌండ్ కావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. లబ్దిదారులతో చర్చించి ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని కలెక్టర్ ఎంపీడీఓ కు ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న లబ్దిదారులతో కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు.ఇంటి నిర్మాణానికి సంబంధించి చెల్లింపులు సకాలంలో అందుతున్నాయని లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పీ.డీ హౌసింగ్ రాజేశ్వర్,హెడ్ మాస్టర్ సతీష్,పెద్దపల్లి ఎం.పీ.డి.ఓ వెంకటేశం, పంచాయతీ రాజ్ ఏ.ఈ నరేష్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## కొమురం భీం ప్రాజెక్ట్ 5 గేట్లు ఎత్తివేత

**21.254 క్యూసెక్కుల నీటి విడుదల**



**ఆసిఫాబాద్, ఆగస్టు 13 (నినాదం న్యూస్):**కొమురం భీం ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. నిన్న రాత్రి నుంచి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో కొమురం భీం ప్రాజెక్టుల్లోకి భారీ వరద నీరు వచ్చి చేరింది. దీంతో బుధవారం అధికారులు ప్రాజెక్టులోని 5 గేట్లు ఎత్తి నీటిని కిందికి వదిలారు. ప్రాజెక్టు నీటి మట్టం 243 మీటర్లు కాగా.. ప్రస్తుతం 237.65 మీటర్లకు చేరటంతో అధికారులుప్రాజెక్టు 2.0 మీటర్లు మేర 5 గేటు ఎత్తి 21.254 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో దిగువ ప్రాంతాల్లో గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం

**మంచిర్యాల (ప్రతినిధి, ఆగస్టు 13(నినాదం):** వాతావరణ శాఖ నివేదిక ప్రకారం భారీ నుండి అతి భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజల రక్షణకు అధికార యంత్రాంగం అప్రమత్తత చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని పలు లోతట్టు, వరద ప్రభావితం ప్రాంతాలు, దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, కల్వర్టులు, చెరువులు కుంటల వద్ద వరద పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం నెలకొన్న వర్ష పరిస్థితులలో ప్రజల శ్రేయస్సు దృష్ట్యా అధికార యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా రక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యం, తక్షణ సహాయం కొరకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నంబర్ 08736- 250501 ఏర్పాటు చేసి 24 గంటలు తక్షణ సహాయ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి రక్షణ చర్యలు చేపడుతుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. తాండూర్ మండల కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద పరిస్థితిని పరిశీలించి ప్రజలు అటువైపుగా రాకుండా పోలీస్, రెవెన్యూ, గ్రామపంచాయతీ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించి తక్షణమే భారీ కేడ్లు ఏర్పాటు చేయించారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని రామ్ నగర్ ప్రాంతంలో రోడ్లపై నుండి వరద నీరు ప్రవహించడాన్ని పరిశీలించి వెంటనే నీటిని తొలగించేలా అధికారులను ఆదేశించి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

**మంథని ఆగస్టు 13 (నినాదం):**మంథని నియోజకవర్గంలో కార్మిక నేతగా వారి హక్కుల సాధన కోసం కృషి చేసిన హమాలి సంఘం మంథని డివిజన్ వ్యవస్థాపక మాజీ అధ్యక్షులు స్వర్గీయ బాసాని రాజయ్య విగ్రహ ఏర్పాటుకు మంథని హమాలి సంఘం ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజ చేశారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని హమాలీ సంఘం కార్యాలయం ముందు భాగంలో స్వర్గీయ బాసాని రాజయ్య విగ్రహ ఏర్పాటు కోసం హమాలీ సంఘం సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నేతల అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో వివిధ రంగాలోని కార్మికులు, హమాలీల హక్కుల కోసం బాసాని రాజయ్య పోరాడటం తోపాటు వారిని ఏకం చేసి గ్రామ గ్రామాన హమాలీ సంఘాలను నెలకొల్పి చట్టబద్ధంగా వారికి రిజిస్ట్రేషన్ చేసి అనేక విధాలుగా సహాయ సహకారాలు అందించారన్నారు. రాజయ్య జీవితకాలం కార్మిక వర్గాల పక్షపాతిగా బతికారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం అధ్యక్షుడు మల్లయ్య, ప్రధాన కార్య దర్శి మల్లేష్, బుక్క పుల్లయ్య, పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కొడు దుల వెంకన్న, ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, మాజీ సర్పంచ్ వొడ్నాల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెంట్రి రమ-సురేష్ రెడ్డి , కొండేల మారుతి, మాజీ ఎంపీపీ కొండ శంకర్, సీపీఎం నేత బూడిద గణేష్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆకుల కిరణ్, శ్రీపతి బానయ్య, మంథని సత్యం, బాసాని రమేష్, చింతల గోవింద్ లు పాల్గొన్నారు.



**ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల**

## నిర్మూలనపై అవగాహన సదస్సు



**నినాదం కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మాదకద్రవ్యాల నిరోధక కమిటీ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన కలిగే నష్టాలపై అవగాహన విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేపించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఇ.శారద మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలను, మత్తు పదార్థాలను తీసుకొని ఆరోగ్యాన్ని పాడు చేసుకోవద్దని కుటుంబాలకు బాధలను కలిగించవద్దని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సభ్యులు డాక్టర్ వి.దేవేందర్ రెడ్డి విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అద్యాపకులు రాజేశ్వర్ జనార్ధన్ దత్తాత్రేయ ఇతర అధ్యాపక బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎరువు@కరువు

**నిలువ ఉన్నా నిలుపుతున్న దుకాణదారులు.. రైతుల ఆధ్వర్యంలో ధర్నా**

**మంథని ఆగస్టు 13 (నినాదం) :** సాగుకు ఎంతో ఉప యోగమైన ఎరువు కోసం రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ప్రభు త్వం ఒకవైపు సరిపడా నిల్వలు ఉన్నాయని చెప్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం రైతులకు కరవు ఏర్పడే దుస్థితి నెలకొంది. కొందరు ప్రైవేటు ఫర్టిలైజర్ దుకాణ యజమానులు సిండికేట్ గా ఏర్పడి ఎరువులను బ్లాక్ చేస్తున్నారు. దీంతో యూరియా సరఫరా ఉన్నప్పటికీ అవి రైతుకు మాత్రం అందడం లేదు. మంథనిలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఎరువుల పంపిణీ చేపడుతున్నప్పటికీ పూర్తి స్థాయిలో రైతులకు ఎరువులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. రాజకీయ పలుకుబడి ఉన్న వారికి మాత్రం అడిగినన్ని బస్తాలు అందిస్తున్నారని ఆరోపణలు ఉన్నా యి. చిన్న సన్నకారు రైతు లు మాత్రం తమ పనులు మానుకొని ఎరువుల కోసం చెప్పులు అరి గేలా తిరుగుతున్నారు. మంథని పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న ఫర్టిలైజర్ దుకా ణాలు తమ వద్ద ఎరువులు లేవంటూ రైతులకు కరాకండిగా చెప్పే స్తున్నారు. సదరు వ్యాపారులు వారి గోదాముల్లో నిల్వ ఉంచుకొని అధిక ధరకు విక్రయించేందుకు ప్రయత్నాలుచేస్తున్నారు. ఈసమయంలో రైతులకు ఎరువు అత్యవసరం కావడంతో ధర ఎక్కువైన చెల్లించి కొనుగోలు చేసేందుకు సమయత్వం అవుతు న్నారు. ఎరువు కావాలంటే దానితో పాటు ఇతర ఎరువులు లేదా పురుగుమందులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో చేసేదేం లేక రైతులు వాటిని ధర ఎక్కువైనా తప్పనిసరి పరిస్థితులలో కొనుగోలు చేయాల్సి వస్తుంది. నిబంధనల ప్రకారం రైతు పట్టాదారు పాస్ బక్ నెంబర్ ఆధార్ కార్డు నెంబర్ను నమోదు చేసి ఎరువులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి సమాచారం లేకుండానే భూమిలేని వ్యక్తుల ఆధార్ కార్డు పేరు మీద సైతం ఎరువులను విక్రయించినట్లు నమోదు చేస్తున్నారు. ఎరువుల పంపిణీని పర్యవేక్షించడంలో అధికారులు నిర్లక్ష్యం హించడంతోనే ఈ పరిస్థితి తలెత్తుతుందని రైతులు మండిపడుతున్నారు.



**వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా...**

మంథని పిఎసిఎస్ ఎదుట బుధవారం రైతులు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో రైతులు ఎరువుల కోసం రోజుల తరబడి తిరుగుతున్నారని రైతుల కు సకాలంలో ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం అధికార యంత్రాంగం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రైతాంగానికి సకాలంలో ఎరువులు అందడం లేదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు , ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి ఎరువులను సరఫరా చేసి రైతాంగానికి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతాంగాన్ని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ విషయంపై మంథని ఏడి అంజని వివరణ కోరగా రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఎవరైనా దుకాణదారులు బ్లాక్ చేసినట్టు తెలిస్తే తమకు సమాచారం అందించాలన్నారు. భూమిలేని వ్యక్తులకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## దిందా పోడు రైతులను పరామర్శించిన సిర్పూర్ ఎమ్మెల్యే



**కొమురం భీం ఆసిఫాబాద్ (ప్రతినిధి, ఆగస్టు 13(నినాదం) :** కొము రం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం దిందా పోడు రైతులు గత కొన్ని రోజులుగా హైదరాబాద్ కు పాదయాత్ర చేపట్టారు. హైదరాబాద్ కు పాదయాత్రగా వెళ్తున్న దిందా పోడు రైతులను బుధవారం సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు సిద్దిపేట జిల్లాలోని ప్రజ్ఞాపూర్ వద్ద కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 400 కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేయడానికి సంకల్పించిన దిందా పోడు రైతుల సమస్య పరిష్కారానికై ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తున్నామని తెలిపారు.

# మంథనిలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**మంథని టౌన్ ఆగస్టు 13 (నినాదం):** మువ్వెన్నల జెండా మెరిసింది.. మంథని పట్టణంలో త్రిరంగా మురిసింది.కేంద్ర, రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మంథని పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి,రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడీ,కొండపాక సత్య ప్రకాష్ పాల్గొన్నారు. ,"ఆజాదికా అమృత్ మహోత్సవ్"లో భాగంగా మంథని పురవీధుల గుండా సాగిన ఈ హర్ ఘర్ తిరంగా ర్యాలీ లో భారీ ఎత్తున వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థినీ, విద్యార్థులు జాతీయ జెండాలను చేత బట్టి నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చందుపట్ల సునీల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటి పైన మువ్వన్నెల త్రివర్ణ పతాకం ఎగరాలని ,ప్రతి మనిషి గుండెల్లో దేశభక్తి పొంగిపొర్లాలి అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ దేశాన్ని ప్రపంచ స్థాయిలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా మార్చడానికి ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులనే వాడాలి అంటూ పిలుపునివ్వడం జరిగిందని దానికి మనందరం కట్టుబడి ఉండాలన్నారు. దేశ ప్రయోజనాల కోసం పార్టీలను పక్కన పెట్టి అందరం ఏకధాటిపైకి వచ్చి ఒకే మాటగా ముందుకు సాగాలని పిలుపునిచారు. ఆపరేషన్ సింధూర్ తో మన దేశ సత్తా ఏమిటో ప్రపంచానికి తెలిసి పోయిందన్నారు. దేశ ప్రజల రక్షణ కోసం ప్రాణాలర్పించే భారత సైన్యానికి ప్రతి భారతీయుడు వెన్నుదన్నుగా ఉండాలని అన్నారు. ఈనాటి బాలలే రేపటి పౌరులుగా ఈ దేశానికి బలమైన దేశభక్తి కలిగిన పునాదిరాళ్లుగా మారాలని... బాల్యం నుంచే పిల్లల్లో దేశభక్తి , పోరాటపటిమ ,బలమైన ఆశయాలు నెరవేర్చుకునే ఆత్మస్థైర్యాన్ని పెంపొందించ దానికి తల్లిదండ్రులు ,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ , రాజమౌళి గౌడ్, నాయకులు చిలువేరి సతీష్, సామల అశోక్, ఎడ్ల సాగర్, బొల్లంపల్లి లక్ష్మణ్, వివిధ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## ఓపెన్ డిగ్రీ ప్రవేశాల గడవు పెంపు

**నినాదం కాగజ్ నగర్ :** డా బీ ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025బి26 విద్యా సంవత్సరం. పొడిగింపు ఇంటర్మీడియట్ పాస్ అయిన లేదా తత్సమాన అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ఓపెన్ డిగ్రీ బి ఎ, బి.కామ్. బి ఎస్సీ లో ఆన్లైన్ లో ప్రవేశానికి గాను యూనివర్సిటీ నోటిఫికేషన్ జారీ చేసింది అని గవర్నమెంట్ డిగ్రీ కళాశాల కాగజ్ నగర్ లో అడ్మిషన్ పొందలనుకొని వారు తగిన అర్హత కలిగిన అభ్యర్థులు ఏదైనా ఆన్లైన్ సెంటర్ ద్వారా అడ్మిషన్ పొందడానికి చివరి తేదీ20-8-25 వ తేది వరకు పొడిగించడం జరిగింది అని యూనివర్సిటీ వెబ్ సైట్ లో వివరాలు నమోదు చేసుకొని, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలు 2 సెట్స్ కాలేజ్ లో ఇవ్వవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ కే.శ్రీదేవి , కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ తెలియ చేసారు. అంతే కాకుండా, డిగ్రీ లో డిస్కంటిన్యూ చేసి యూనివర్సిటీ పర్మిషన్ తో అడ్మిషన్ కంటిన్యూ చేస్తున్న 2ఇయర్. 3ఇయర్ 2016 సంవత్సరం నుండి సెమిస్టరు విద్యార్థులు ప్రస్తుతం డిగ్రీ విద్య అభ్యసిస్తున్న2021-22 నుండి 2024-25 సంవత్సరం యొక్క 2ఇయర్ మరియు ఇయర్ విద్యార్థులు కూడా తమ ట్యూషన్ ఫీస్ ను ఆన్లైన్ ద్వారా చెల్లించడానికి చివరి తేదీ 20-8-25 వరకు యూనివర్సిటీ అధికారులు పొడిగించినట్లు తెలియ చేసారు. ఇతర వివరాలకు కింద ఉన్న సెల్ నెంబర్ ,9160144943 9494314314 9866398678 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు అని తెలియజేశారు.

# సలాం.. పోలీస్

**గర్భిణినికి అండగా నిలిచిన పోలీసులు**





**మంచిర్యాల (ప్రతినిధి, ఆగస్టు 13(నినాదం):** లా అండ్ ఆర్డర్ కాపాడే క్రమంలో కఠినంగా వ్యవహరించే పోలీ సులు.. కష్టకాలంలో ప్రజలకు అండగా ఉంటూ శభాష్ అనిపించుకుంటున్నారు. ఓ నిండు గర్భిణీ కల్వర్టుపై నీరు ప్రవహించడంతో ఆసుపత్రికి వెళ్లలేక నిలిచిపోయిన ఆమె ను పోలీసులు చాకచక్యంగా ఒడ్డుకు చేర్చి ప్రజల మన్న లను పొందారు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం నర్సాపూర్ చెక్ పోస్ట్ వద్ద కల్వర్టుపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలు నిలిచిపో యాయి. ఓ గర్భిణీ కి పురిటి నొప్పులు రావడంతో ఆమె కుటుంబ సభ్యులు కల్వర్టు దాటించే ప్రయత్నాలు చేశారు. వరద ఉధృతి ఎక్కువ కావడంతో వారు చేసేది ఏమి లేక వేచి చూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న తాం దూరు ఎస్సై కిరణ్ కుమార్, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని తాడు సాయంతో సురక్షితంగా గర్భిణీని ఒడ్డుకు దాటించారు. వెంటనే 108 సిబ్బంది వైద్యం కోసం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆపత్కాలంలో అండగా నిలిచిన పోలీసులకు గర్భిణీ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసులు చేసిన సేవలకు స్థానికులు ప్రశంసించారు.

# పాత పెన్షన్ హామీ విస్మరిస్తే పోరాటమే



**పెద్దపల్లి (ప్రతినిధి,ఆగస్టు13(నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం ఆపేది లేదంటూ పి.ఆర్.టీ.యూ.టీ.ఎస్, పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు గండు కృష్ణమూర్తి అన్నారు. 35,40 సంవత్సరాలు సేవచేసి పదవి విరమణ పొందిన సీ.పీ.ఎస్ ఉద్యోగి ఆసరా పెన్షన్ కంటే తక్కువ పెన్షన్ పొందబోతున్నాడని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ ను రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేస్తామని మేనిఫెస్టో లో పెట్టి అధికారంలోకి రాగానే తాత్సారం చేస్తూ ఉద్యోగుల అత్మాభిమానం దెబ్బతీస్తే సహించేది లేదని అయన స్పష్టం చేశారు. పీఆర్ టి యు టి.ఎస్ రాష్ట్ర శాఖ రూపొందించిన సి.పి.ఎస్ వ్యతిరేక మహాధర్నా గోడ ప్రతి బుధవారం జిల్లా కేంద్రంలోని పాత మండల రిసోర్స్ సెంటర్ ఆవరణలో జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు. సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహదినం సందర్భంగా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఇందిరపార్క్ వద్ద మహాధర్నాకు పెద్దపల్లి జిల్లా నుండి పెద్దసంఖ్యలో సి.పి.ఎస్ ఉద్యోగులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మెతుకు తిరుపతి, రాములు,శ్రీరాముల రాజయ్య,దొమ్మటి రాజేందర్,వేగోలపు సత్యనారాయణ,నీలం నరేందర్, శ్రీనివాస్,ప్రతాపరెడ్డి,రాజమౌళి, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతకు ప్రధాన ప్రాధాన్యత

**10వ వార్డులో డ్రైనేజీలు శుభ్రం చేయిస్తున్న పెంటరి రాజు**

**మంథని టౌన్ ఆగస్టు 13 (నినాదం):** వర్షాలు అధికంగా కురవడంతో మంథని పట్టణంలోని డ్రైనేజీల శుభ్రపరచడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంటరి రాజు తెలిపారు. రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యద ర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించడంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో బుధవారం మున్సిపల్ కమిషనర్ వెంకన్న సహకారంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం అలాగే దోమల బెడద లేకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లించినట్లు ఆయన పేర్కొన్నారు. వర్షాలు అధికంగా ఉన్న మూలంగా ఎప్పటికప్పుడు డ్రైనేజీలను శుభ్రపరచాలని ఆయన మున్సిపల్ కమిషనర్ ను కోరారు. అలాగే వార్డు పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మున్సిపల్ కమిషనర్ కు వివరించారు. ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ ప్రజలకు సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీపతి బాలయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషోర్ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా ఇన్చార్జి ఆరెల్లి కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెరుగు సతీష్, కవుటం సాయి పాల్గొన్నారు.



# నూతన కోపరేటీవ్ బ్యాంక్ భవన ప్రారంభోత్సవం





**ధర్మారం ఆగస్టు 13 ( నినాదం) :** మండలంలోని పత్తిపాక లో నూతనంగా నిర్మించిన కోపరే టివ్ బ్యాంకు ను ఈరోజు రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ నూతన భవన నిర్మాణానికి గత ప్రభుత్వం మంజూరు చేసిన డిఎంఎఫ్ టీ పదిలక్షల నిధులు అలాగే బ్యాంకు సొంత నిధులనుండి ఇరవై ఒక్క లక్ష నర నిధులను ఖర్చు చేశామని బ్యాంకు చైర్మన్ సీఈఓ, నోముల వెంకటరెడ్డి, తొర్తి బుచ్చయ్య చెప్పారు. ప్రారంభోత్సవం అనంతరం రైతులనుదేశించి మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతం అంతా నీటి కొరతతో గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న సమస్య అని అన్నారు ఈ సమస్యను తీర్చడానికి పత్తిపాక లక్ష్మీ నరసింహ స్వామి ప్రాజెక్టును వెంటనే చేపట్టడానికి యుద్ధ ప్రాతిపదికన పనులు జరుగుతున్నాయని అన్నారు అలాగే పత్తిపాక ఎక్స్ రోడ్ నుండి ల్యాగలమర్రి వరకు అలాగే మేకవెంకయ్య పల్లె వరకు కూడా డబల్ రోడ్డు నిర్మాణం జరుగుతుందని దానికి సంబంధించిన పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి మరియు పాలకవర్గం, నంది మేడారం చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి పెద్దపెల్లి జిల్లా సహకార అధికారి శ్రీ మాల, అధికారి సత్యనారాయణ, ధర్మారం ఏఎంసి చైర్మన్ రూప్లనాయక్, మాజీ చైర్మన్ కొత్త నరసింహులు, ఉమ్మడి జిల్లా కేడీసీసీ మాజీ చైర్మన్ మిన్నేని ప్రభాకర్ రావు, మాజీ ఎంపిటిసి బద్దం అజయ్ పాల్ రెడ్డి, నోముల పుష్పలత, మాజీ సర్పంచ్ సుజాత, ఇన్చార్జి తాసిల్దార్ ఉదయ్ కుమార్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఎంపీ ఓ రమేష్, సీఈవో బుచ్చయ్య, ప్రభంజనం కరుణాకర్ రాజయ్య గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి ఏదుల్లా అంజయ్య, మరియు డైరెక్టర్లు రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెన్నూర్‌లో ఉన్న సమస్యలు మంత్రి వివేక్ దృష్టికి తీసుకెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**చెన్నూర్ ఆగస్టు 13 (నినాదం న్యూస్) :** మంచిర్యాలలో రాష్ట్ర మంత్రి వర్యులు వివేక్ వెంకటస్వామి గారికి కలిసిన చెన్నూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్టణంలో కొన్ని ఉన్న ప్రధాన సమస్యల గురించి చర్చించిన చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు సమస్యలపై వెంటనే స్పందించిన మంత్రి వివేక్ వెంకటస్వామి వెంటనే పట్టణంలో ఉన్న సమస్యల పరిష్కారం కు ఆదేశాలు జారీ చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి వెంటనే స్పందించడంతో హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు.



# ఆత్మవిశ్వాసం నింపేందుకు బుధవారం బోధన

## కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఆగస్టు 13(నినాదం):** ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కఠినమైన అంశాలు, పాఠాలు నేర్పించి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కొత్తపల్లి మండలం ఎలగందుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమానికి కలెక్టర్ హాజరయ్యారు. పదవ తరగతి విద్యార్థులు బుధవారం బోధనలో నేర్చుకుంటున్న అంశాలను పరిశీలించారు. ఆంగ్లపాఠంనేర్చుకుంటుండగా ఇంగ్లీష్‌పదా లను వారితో బోర్డుపై రాయించారు. ఇంగ్లీష్ పదాలను సుల భంగా రాయడానికి మెళకువలు నేర్పించారు. అన్ని పాఠశాలల్లోని అన్ని తరగతుల్లో బుధవారం బోధన పకడ్బందీగా అమలు చేయాలని విద్యాధికారులను ఆదేశించారు. కార్యక్రమం ద్వారా విద్యార్థులు కఠినమైన సబ్జెక్టులను నేర్చుకునే అవకాశం ఉం టుందని తెలిపారు. ముఖ్యంగా ఇంగ్లీష్ సమర్థవంతంగా నేర్చు కోవడానికి చక్కటి వేదిక అని తెలిపారు. ప్రతి బుధవారం ప్రతి తరగతిలో గంటపాటు బుధవారం బోధన జరగాలన్నారు. నేర్చుకున్న అంశాలను రాయించాలని అన్నారు. బుధవారం బోధనరోజు విద్యార్థులు నూరుశాతం హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, విటమిన్ గార్డెన్ పరిశీలించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మండలవిద్యాధికారి ఆనందం,ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

**పల్లె దవాఖాన సందర్శన**

కొత్తపెల్లి మండలం ఎలగందుల పల్లెదవాఖానను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు, ఆరోగ్య మహిళ వైద్య పరీక్షల రిజిస్టర్ ను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. అన్నిరకాలమందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నూరుశాతం మందికి ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా ఉన్నారు.

## యువత దేశాభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలి: ఎంపీ ఈటెల



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 13 (నినాదం):** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లిలో మండల అధ్యక్షులు సతీష్ సాగర్, జాయింట్ కన్వీనర్ శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగ్ జండా ర్యాలీలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పలువురు బిజెపి ముఖ్య నేతలతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఎంపీ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో మన పిల్లలు, విద్యార్థులు, యువత దేశభక్తి, ఏకాగ్రత, లక్ష్యసాధనతో పాల్గొని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యముతో ప్రధాని నరేంద్ర మోడీ హర్ ఘర్ తిరంగ్ జండా అనే కార్యక్రమానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వామ్యులు కావాలని సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దివాకర్, మేడ్చల్ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు విక్రం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ రావుల శేషగిరి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, జెకె శేఖర్ యాదవ్, సరిత, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడవులను సంరక్షించుకుంటూనే అభివృద్ధి పనులు చేపట్టాలి

**నెలరోజుల్లో డొంక రోడ్లు పూర్తిస్థాయిలో మంజూరు**

**నిరుపేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**గిరిజన రైతులు ఆయిల్ పామ్ పంట పండించాలి**

**దొనబండలో బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి తుమ్మల శంకుస్థాపన**





**ఖమ్మం, ఆగస్టు13(నినాదం):** అడవులను సంరక్షించుకుంటూనే ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికి అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళిశాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నా రు. మంత్రి రఘునాధపాలెం మండలం దొనబండ గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఒక సమావేశం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమికి ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా సమస్య పరిష్కరిస్తామని అన్నారు. గ్రామంలో అవసరమైన డొంక రోడ్లను నెల రోజుల్లో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సొంత జాగా ఉండి గుడిసెల్లో, వర్షాలకు కురుస్తున్న ఇండ్లలో ఉంటున్న నిరుపేదలకు, తప్పనిసరిగా ఇంది రమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం నడుచుకోవాలని అన్నారు. కొత్తగా అడవుల ఆక్రమణకు ఎవరు పాల్పడటానికి వీలు లేదన్నారు. గిరిజన రైతులు పోడు భూములలో ఆయిల్‌పామ్ సాగు చేయాలన్నారు. రఘునా ధపాలెం మండలంలో మంచి విద్య అందించే ప్రముఖ విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులు మానవీయ కోణంలో ఆలోచిస్తూ పేదల జీవితాల కోసం పని చేయాలని అన్నారు. 3 నెలల కాలంలో 30 కోట్లతో రోడ్లు నిర్మించామని అన్నారు. అడవుల నరికి వేతకు తాను వ్యతిరేకమని, అడవి ఉంటేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. అడవుల నరికివేత వల్ల గ్రామాలలో కోతుల సమస్య పెరిగి పోయిందని అన్నారు. భూమి మీద అందరం బ్రతకాలని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు అందించిన పొలాలలో ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. బుగ్గ వాగు నుంచి కూడా మండలంలో 30 చెరువులు నింపేలా చర్యలు చేపడతామని అన్నారు. ఆయిల్ పామ్ పంటతో అంతర్ పంటలను వేసుకొని ఆదాయం సంపాదించుకోవచ్చని అన్నారు. పేద ప్రజలకు రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2కోట్ల రూపాయలతో దొనబండ నుంచి గణేశ్వరం వరకు రోడ్డు నిర్మాణం చేయడం వల్ల ఖమ్మం నగరం మరింత దగ్గర అవుతుందని అన్నారు. అటవీ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు సమన్వ యంతో రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు. 3 నెలల కాలంలో రోడ్డు నిర్మాణం పూర్తిచేసి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయ తీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గ్రామంలో ఉన్న భూ సమస్యలను ఐటిడీఏ, రెవెన్యూ, అటవీ అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, ఖమ్మం ఆర్డిఓ నరసింహా రావు, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ మాలకొండ రాధాకిషోర్, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ ఎంటర్ ప్రైజెస్‌లో.. సరసమైన నాణ్యమైన వస్తువులు







**అందుబాటులో అన్ని రకాల వస్తువులు**

**కుమారస్వామి, యజమాని**

బాలాజీ ఎంటర్ ప్రైజెస్ లో కస్టమర్లకు తగ్గట్టుగా నాణ్యమైన సరకులు పొందవచ్చని యజమాని కుమారస్వామి పేర్కొన్నారు. వీటితో పాటు టెంట్ హౌజ్ ద్వారా తక్కువ బడ్జెట్ లో వివాహది వేడుకలు అలంకరణ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.




**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 13( నినాదం):** గృహోపకరణాలు కొనుగోలు చేయడానికి నాణ్యమైన వాటి కోసం ప్రతి ఒక్కరూ ప్రయత్నాలు చేస్తారు. జిల్లా కేంద్రంలో పెద్ద పెద్ద షాపులను సందర్శిస్తారు. అయినప్పటికీ ప్రజలకు అనుకున్న రీతిలో వస్తువులు పొందకపోవచ్చు. నూతనంగా నస్పూర్లో ఏర్పాటు చేసిన బాలాజీ ఎంటర్ ప్రైజెస్ లో ప్రజల అభిరుచికి అనుగుణంగా సమసమైన ధరలకే నాణ్యమైన సరుకులు లభిస్తున్నాయి. ప్రతి మధ్య తరగతి ప్రజలు దీనిని సందర్శిస్తున్నారు. యజమాని కుమార్ ఆలోచనతో చవకగా వస్తువులు లభించడం నేటికీ విజయవంతంగా దూసుకుపోతోంది. కోల్ బెల్టులో నమ్మకమైన సరకులు ప్రజలకు అందిస్తూ అందరి మన్నలను పొందుతున్నారు. సామాన్య ప్రజలు తమకు అవసరమయ్యే సామాగ్రి, ఇతర గృహోపకరణాలు కొలుగోలు చేస్తున్నారు. ఇక్కడ నివాసాలకు, కార్యాలయాలకు సంబంధించిన వస్తువులు అందుబాటులో ఉంటాయి. బీరువా, బెడ్లు, పరుపులు, డ్రెస్సింగ్ టేబుల్, కూలర్స్, ఆఫీస్ చైర్లు, వాటర్ ప్యూరిఫైడ్లు, గ్రీజర్లు, ప్యాన్స్, వంటి సామాగ్రితో పాటు ఎలక్ట్రికల్ సంబంధించిన అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయి. కొన్ని ఇళ్లు చుడ్డానికి చిన్నవిగానే ఉంటాయి కానీ పొదరిళ్లు అందంగా కనిపిస్తాయి. ఉన్న చిన్నపాటి స్థలంలో పొందికగా ఫర్నీచర్ సర్దుకుంటే అది సాధ్యమవుతుంది. బాలాజీ ఎంటర్ ప్రైజెస్ కి వెళ్తే ప్రజల కలల సాకారం అవుతుంది. ఎంటర్ ప్రైజెస్ తో పాటు శ్రీరాంపూర్ లో ఆర్కే 6 ఏరియాలో బాలాజీ టెంట్ హౌస్ , మినరల్ వాటర్ సౌకర్యం కలిగి ఉంది. దీంతో ప్రజలు దూరం వెళ్లకుండా సమీపంలో అన్ని రకాల వస్తువులు లభిస్తున్నాయి.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్లను సూచించిన కేంద్ర మంత్రి**

**కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లకు కేంద్ర మంత్రి ఫోన్**

**ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని కోరిన బండి సంజయ్**



కరీంనగర్, ఆగస్టు 13(నినాదం): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లు పమేలా సత్పతి, సందీప్ కుమార్ ఝా లకు ఫోన్ చేశారు. ప్రస్తుతం న్యూఢిల్లీలో ఉన్న కేంద్ర మంత్రి నార్త్ బ్లాక్ లోని తన కార్యాలయం నుండి ఆయా కలెక్టర్లకు ఫోన్లు చేసి ఆయా జిల్లాల్లో ఇప్పటి వరకు కురిసిన వర్షాలు, జరిగిన నష్టాన్ని అడిగి తెలుసు కున్నారు. రానున్న మూడు రోజులపాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో తీసుకున్న ముందస్తు జాగ్రత్తలపై ఆరా తీశారు. అకస్మిక వరదలు సంభవిస్తే ఎన్డీఆరెఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నష్ట నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేం దుకు వీలుగా మొబైల్ ట్రాన్స్ఫర్స్ అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిం చారు. ఈ సందర్భంగా రెండు జిల్లాల పరిధి, లో ప్రజలకు ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా 24 గంటలు అందుబా టులో సిబ్బంది సేవలను ఉంచాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజలకు సూచించారు.

NINADAM CINEMA

## జల్సా మరోమారు సెప్టెంబర్ 2న విడుదల



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న ఆయన అభిమానుల కోసం 'జల్సా' సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయ బోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని గీతా ఆర్ట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. గతంలో 2022లో కూడా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా 'జల్సా' సినిమాను 4కె వెర్షన్‌లో రీ-రిలీజ్ చేశారు. అయితే అప్పుడే ఈ చిత్రం రూ.3 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి రీ-రిలీజ్ సినిమాల్లో కొత్త రికార్డులను సృష్టించింది. అయితే ఈ సినిమాను మళ్లీ చూడటానికి అభిమానులు ఆసక్తి చూపుతుండడంతో సెప్టెంబర్ 2న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్.

## నానితో శేఖర్ కమ్ముల మూవీ

### టాలీవుడ్‌లో తాజా చర్చ





టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతున్న విషయం తెలిసిందే. ఆయన తెరకెక్కించిన ప్రతి చిత్రం కూడా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లే రాబట్టింది. ఇటీ-వల కుబేర అనే చిత్రంతో పలకరించాడు. ఈ మూవీ కూడా మంచి విజయం సాధించింది. ఇక ఇప్పుడు నానితో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నేచురల్ స్టార్ నాని తన కెరీర్‌ను వైవిధ్యంగా మలుస్తున్నాడు. ప్రేమకథలతో, కుటుంబ డ్రామాలతో ప్రేక్షకుల మనసు దోచిన నాని, ఇటీవల 'హిట్ 3'లాంటి డార్క్ యాక్షన్ థ్రిల్లర్‌తో వైవిధ్యాన్ని చూపించాడు. ప్రస్తుతం శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో 'ది ప్యారడైజ్' చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ తర్వాత శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నాడనే వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే 'కుబేర' మూవీతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చిన శేఖర్ కమ్ముల, నానితో కలిసి ఎలాంటి కథను సినిమాగా తీయబోతున్నారా అనే ఆసక్తి పెరుగుతోంది. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇది తొలి సినిమాకావడం, ఇద్దరికీ భిన్నమైన ఫాలోయింగ్ ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అప్పుడే హైప్ క్రియేట్ అయింది. ఈ మూవీలో హీరోయిన్‌గా సాయిపల్లవి పేరు వినిపిస్తుంది. ఇది నిజమైతే, ఇది నాని - సాయిపల్లవి జోడీకి మూడో సినిమా అవుతుంది. గతంలో వీరిద్దరూ కలిసి నటించిన 'ఎంసీఏ' (2017), 'శ్యామ్ సింగరాయ్' (2021) మంచి విజయం సాధించాయి. ప్రేక్షకుల నుంచి హిట్ పెయిర్‌గా గుర్తింపు కూడా పొందారు. శేఖర్ కమ్ముకు సాయిపల్లవి ఫేవరెట్ హీరోయిన్. ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'ఫిదా' ఆమెకు స్టార్‌డమ్ తీసుకొచ్చింది. ఆ తర్వాత 'లవ్‌స్టోరీ' కూడా మంచి స్పందన తెచ్చుకుంది. తెలంగాణ యాసలో సాయిపల్లవి చెప్పిన డైలాగులు ఇప్పటికీ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇప్పుడు అదే దర్శకుడు, అదే హీరోయిన్, కొత్తగా నానితో జత కట్టడం విశేషం. సాయిపల్లవి ఇటీవలే నాగచైతన్యతో నటించిన 'తండేల్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అం దుకుంది. ఇప్పుడు బాలీవుడ్‌లో రూపొందు తున్న భారీ మైథాలజికల్ మూవీ 'రామాయణ' లో సీత పాత్రలో నటిస్తోంది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, యష్ రావణుడిగా నటించగా, 2026 లేదా 2027 దీపావళికి రిలీజ్ చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకు న్నారు. అయితే నాని - శేఖర్ కమ్ముల ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

### పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై

## ముంబై సంస్థ కేసు

### రాజాసాబ్ విడుదలపై ప్రభావం

టాలీవుడ్ బడా నిర్మాణ సంస్థపై కేసు నమోదయింది. తమను మోసం చేసారని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై ముంబైకి చెందిన ఐవివై ఎంటర్‌టైన్‌మెంట్స్ కేసు పెట్టింది. వివరాలలోకెళితే పీపుల్స్ మీడియా సంస్థ నిర్మాణంలో రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా రాజాసాబ్ అనే సినిమాను నిర్మిస్తోంది. అత్యంత భారీ బడ్జెట్‌పై చాలా కాలంగా ఈ సినిమాను నిర్మిస్తోంది పీపుల్స్ మీడియా. అయితే వందల కోట్ల బడ్జెట్ తో పీపుల్స్ మీడియా నిర్మిస్తున్న ఈ సినిమాకు ముంబై కు చెందిన ఈ సంస్థ ఆర్థిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. సినిమా షూటింగ్ కు అయ్యే ఖర్చు తదితర వాటికి ఆర్థిక వనరులు సమకూర్చేలా ఇరు సంస్థలు ఒప్పందాలు చేసుకున్నాయి. గ్రాండ్‌గా షూటింగ్ స్టార్ట్ చేసిన పీపుల్ మీడియా మేకర్స్ ఈ సినిమా షూటింగ్ ను అనుకున్న టైమ్ లో ఫినిష్ చేయలేక పోయారు. ఇప్పటికే రాజాసాబ్ అనేకసార్లు రిలీజ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో పీపుల్ మీడియా తమ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని, సినిమా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయజేకుండా, తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, మేము ఇచ్చిన డబ్బులు ఎలా ఉపయోగించారనే దానిపై వివరణ కూడా వివరన ఇవ్వలేదని చెబుతూ ఢిల్లీ కోర్టులో కేసు నమోదు చేసింది. అలాగే మేము ఇచ్చిన డబ్బులో ప్రస్తుతం రూ. 218 కోట్లు- తిరిగి ఇవ్వాలని ఈ సంస్థ డిమాండ్ చేస్తోంది. ఇదిలా ఉండగా ఈ సినిమా ఇంకా నాన్-థియేట్రికల్ డీల్‌ను క్లోజ్ కాలేదని, అనుకొని కారణాల వలన రిలీజ్ వాయిదా వేసామని కావాలని తమ పరువుకు భంగం కలిగిస్తున్నారని ఐవివై సంస్థపై కోర్టును ఆశ్రయించింది పీపుల్స్ మీడియా.



# నేడు థియేటర్లలోకి కూలీ రాక

## తలైవా వల్లనే దీనికి క్రేజ్ వచ్చిందన్న లోకేశ్



ఎప్పుడూ తన సినిమా సంగతులను పంచుకునే లోకేశ్ కనగరాజ్ వాటి విడుదలకు ముందు కచ్చితంగా పోస్ట్ పెడుతుంటారు. దీంతో 'కూలీ' విడుదలకు ముందు ఆయన పెట్టే పోస్ట్‌పై కొన్ని రోజులుగా అందరిలో ఆసక్తి నెలకొంది. ఆయన దర్శకత్వంలో రజనీకాంత్ కీలక పాత్రలో నటించిన చిత్రం 'కూలీ'. నాగార్జున, ఆమీర్ ఖాన్, సత్యరాజ్, శ్రుతిహాసన్, సౌబిన్ షాహిర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఆగస్టు 14న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆయనఈసినిమాను ఉద్దేశిస్తూ రజనీకాంత్‌కు థాంక్స్ చెబుతూ పోస్ట్ పెట్టారు. ఆయన వల్లే ఈ సినిమాపై ప్రేక్షకులు ఇంత ప్రేమ చూపుతున్నారని పేర్కొన్నారు. చిత్రీక రణకు సంబంధించిన ఫొటోలను పం చుకున్నారు. నా సినీప్రయాణంలో 'కూలీ'కి ఎప్పుడూ ప్రత్యేక స్థానం ఉంటుంది. ఈ సినిమా ఇంత బాగా రావడానికి, దీనిపై ఇంతమంది ప్రేమ చూపించడానికి కారణం తలైవానే. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ఆయనకు ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటా. 'కూలీ' చిత్రీకరణలో ఎన్నో మధురక్షణాలు ఉన్నాయి. వాటిని ఎప్పటికీ నా మనసులో దాచుకుంటాను' అని తెలిపారు. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి మరో రెండు రోజుల్లో 50ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మందిలో స్ఫూర్తినింపుతున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. అపూర్వ రాగంగల్'తో రజనీకాంత్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు. 1975 ఆగస్టు 15న ఈ సినిమా విడుదలైంది. మరో రెండు రోజుల్లో దీనికి 50 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తలై వాకు కంగ్రాట్స్ చెబుతూ సినీ ప్రము ఖులు పోస్ట్‌లు పెడుతున్నారు. నటు డిగా నేను మొదటి సినిమా మీతోనే చేశా. నాగురువులలో మీరూ ఒకరు. ఎంతో మందిలో స్ఫూర్తి నింపుతున్నందుకు ధన్యవాదాలు. మీరు మరిన్ని సినిమాలతో అలరించాలని కోరు కుంటున్నానుఅని హృతిక్‌రోషన్ అన్నారు. ఒక మనిషి.. ఒక కిరీటం.. 50 సంవత్స రాలు. ఈ గోల్డెన్ జూబ్లీని 'కూలీ'తో సెలబ్రేట్ చేసుకుం దాం సంగీత దర్శకుడు అనిరుధ్ అన్నారు.

# కూలీ, వార్-2లకు పోటీగా ధూమకేతు

## బెంబేలెత్తిస్తున్న బెంగాల్ మూవీ







ఆగస్టు 14న గురువారం కూలీ, వార్2 మూవీలు పెద్ద ఎత్తున రిలీజ్ కాబోతున్నాయి. వీటిపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. మకూ లీలో సీనియర్ యాక్టర్లు వార్2లో యంగ్ అండ్ డైనమిక్ హీరోలు మీసిని మానా మా సినిమానా అన్నట్లుగా పోటీ పడుతున్నారు. ఎవ్వరూ ఎక్కడా తగ్గట్లేదు. ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించేందుకు చేస్తున్న ప్రమోషన్స్ పీక్స్‌కి చేరాయి. ఈ దశలో మరో మూవీ రిలీజ్ అయ్యేందుకు సాహసం చేస్తుందా. కానీ మేంచేస్తాం అం టోంది ఓబెంగాలీ ఫిల్మ్. వార్2, కూలీ చిత్రాలతో పోటీ పడుతూ 'ధూమకేతు' అనే బెంగాలీ ఫిల్మ్ పశ్చిమ బెంగాల్లో ఆగస్టు 14నే రిలీజ్ అవుతోంది. వార్2, కూలీకి ఈ సినిమాకు ఏంటీ పొంతన అని తక్కువగా తీసిపారేయొద్దు. ఉత్తరా దిలో వార్2. సౌత్‌లో కూలీ సినిమా లకు ఫుల్ అటెన్షన్ క్రియేట్ అవు తుంది. కానీ బెంగాల్‌లో మాత్రం ధూమకేతుకు విపరీతమైన క్రేజ్‌ఏర్ప డింది. ఎంతలా అంటే ప్రీ బుకింగ్స్ సేల్స్‌లో ఈ లోకల్ సినిమాను వార్2 కూడా బీట్ చేయలేనంతలా. ధూమకేతు ఇప్పటి వరకు 21 వేల టికెట్లు- అమ్ముడవగా,వార్2కి కేవలం 6 వేల టికెట్లు-మాత్రమేతెగాయన్నది మార్కెట్‌వర్గాల టాక్. ఇక కూలీని పెద్దగా పట్టించుకోవడం లేదు బెం గాల్ ఆడియన్స్. ఈరేంజ్ బిజినెస్ ఇప్పటి వరకు ఏబెంగాలీ సినిమాకి జరగలేదని అంటున్నాయి అక్కడి మార్కెట్ వర్గాలు. అంతేకాదు బెంగాల్ వ్యాప్తంగా తొలి రోజే 400 ప్లస్ షోలు పడనున్నాయట. రన్నింగ్‌లో ఈసంఖ్య మరింత పెరిగేఛాన్స్ ఉందట. ఇంతలా హైప్ క్రియేట్ చేస్తున్న ధూమకేతు.. ఈమధ్యలో తెరకెక్కిన ఫిల్మ్ కూడా కాదు.. ఎప్పుడో పదేళ్ల క్రితం మొదలు పెట్టి.. 8 ఏళ్ల క్రితం పూర్తైన సినిమా. పలుమార్లు రిలీజ్ వాయిదా పడుతూ ఎట్టకేలకు ఇప్ప టికీ మోక్షం దక్కించుకుంది. బెంగాల్ సూపర్ స్టార్ దేవ్, శుభశ్రీ గంగూలీ సిక్‌టైమ్ జోడీ కడుతుండటంతో బెం గాల్ వ్యాప్తంగా విపరీతమైన హైప్ క్రియేట్ అయింది. ఈ ఇద్దరు గతంలో జూనియర్ ఎన్టీఆర్, సమంత, కాజల్ నటించిన బృందావనం బెంగాల్ రీమేక్ వర్షన్ ఖోకా420 వర్షన్‌లో కలిసి నటించారు. ఈసినిమా బెంగాల్‌లో బ్లాక్‌బస్టర్‌సక్సెస్ అందు కుంది. దీంతో ఈజంటకు హిట్ పెయిర్‌గా క్రేజ్ వచ్చింది. ఈహిట్‌పెయిర్ ఇప్పుడు ధూమకేతుతో మరోసారి జంటగా రాబోతున్నారు. ఆగస్టు 14న రిలీజ్ అవుతోన్న ధూమకేతు ఒకవేళ పాజిటివ్ టాక్ తెచ్చుకుంటే బెంగాల్‌లో వార్2 కలెక్షన్లకు గండిపడినట్లే అవుతుంది.

# కూలీని ముందే చూసే అదృష్టం కలిగింది

## అన్ని విభాగాల్లో కూలీ నంబర్ వన్ అని ఉదయనిధి కితాబు



రజనీకాంత్ 'కూలీ' కోసం తలైవా అభిమానులతోపాటు ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు ఎదురు చూస్తున్నారు. గురువారం నుంచి ఈ చిత్రం థియేటర్‌లలో సందడి చేయనుంది. తాజాగా దీనిపై తమిళనాడు ఉప ముఖ్యమంత్రి, నటుడు ఉదయనిధి స్టాలిన్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. ఈ సినిమాను ముందుగా చూసే అవకాశం కల్పించినందుకు చిత్రబృందానికి థాంక్స్ చెప్పారు. ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రజనీకాంత్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విడుదల కానున్న 'కూలీ' కోసం ఆసక్తిగా ఎదురుచూ స్తున్నా. దీన్ని ముందుగా చూసే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉంది. ఈ పవర్‌ఫుల్ మాస్ ఎంటర్-టైనర్‌లో ప్రతి సన్నివేశాన్ని ఎంజాయ్ చేశా. విడుదలైన ప్రతి ప్రాంతంలోనూ ఈ సినిమా కచ్చితంగా ప్రేక్షకుల మనసు దోచుకుంటుంది అంటూ చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలిపారు. దీనిపై స్పందించిన దర్శకుడు లోకేశ్ కనగరాజ్ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. 'సినిమా మీకు నచ్చినందుకు ఎంతో ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రజనీకాంత్ ప్రధానపాత్రలో తెరకెక్కిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ప్రకటించిన నాటి నుంచి ఆసక్తి నెలకొంది. దీంతో ప్రీసేల్ బుకింగ్స్‌లోనే రికార్డు సృష్టిస్తోంది. ఈ సినిమాకు ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా 12 లక్షల టికెట్స్ విక్రయించినట్లు ఆంగ్ల మీడియా పేర్కొంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ చేసిన గంటలోనే లక్ష టికెట్స్ కొనుగోలు చేసినట్లు- నిర్మాణసంస్థ కూడా తెలిపింది. ఓవర్సీస్‌లోనూ అత్యధిక ప్రీసేల్ బుకింగ్స్ జరిగిన తొలి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పిందని పేర్కొంది. దీంతో మొదటి రోజు ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787